ఆంధ్రపత్రిక


సచిత్ర వార పత్రిక



4 అణాలు

30-4-52


ANDHRA PATRIKA ILLUSTRATED WEEKLY



మద్రాసు ఎసెంబ్లీ నూతన భవనం (మౌంట్ రోడ్డు గవర్నమెంట్ భవనం ఆవరణలో)



శాసనసభ్యులందరి తలలూ తేలికగా కనుపించేలా స్పీకరుకు వున్న ఆసనం



క్రొత్త ఎసెంబ్లీ భవనంలో శాసనసభ్యులు కూర్చొనేందుకు సరిక్రొత్తఏర్పాట్లు

సంవత్సర చందా
రు. 12-0-0
విడిప్రతిక 4 అ.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

సంపుటము 44
సంచిక 34
30-4-52

నందన సంవత్సర వైశాఖ శుద్ధ షష్ఠి బుధవారము

విషయానుక్రమణిక

ముఖచిత్రం: రాగిణీవారి 'ధర్మదేవత'లో గిరిజ

ఉపరి సన్న్యాసం—శ్రీ సహదేవ తారాదేవి 4

అగుపించని అంకుశాలు— శ్రీ యస్. ఆర్. నంది 8

డబ్బు డబ్బు డబ్బు—"వల్లభ" 15

భార్య తెలివిగలదైతే!— శ్రీ అక్కినేని గోపాలకృష్ణమూర్తి 16

ఎక్స్ప్లాయిటేషన్—శ్రీ పి. ఎస్. ఆర్. ఆంజనేయశాస్త్రి 18

రెండుమహానగరాలు (సీరియల్ నవల) చార్లెస్ డికెన్స్ 20

బొమ్మరిల్లు:

జోస్యము—శ్రీ కవిరావు 23

గడియారం చెప్పిన కథ— 24

తేలు (శ్రీ మహాలక్ష్మి)—శ్రీ శింగంపల్లి అప్పారావు 25

విజ్ఞాన వీథులు— డాక్టర్ 29

హకల్ బెరీ ఫిన్ (సీరియల్)— మార్క్ ట్వేన్ 30

స్వప్న లోకంలో ఆలిస్ 32

విలియం షేక్స్పియర్ 34


సినిమా : 41

వ్యాఖ్యలు, విమర్శలు:

రిపబ్లిక్ ఉపాధ్యక్ష పదవికి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణగారు పోటీ లేకుండా ఎన్నికైనారు. రాజకీయపార్టీల వ్యత్యాసాలతోనూ పార్టీ అభిమానాలతోనూ నిమిత్తం లేకుండా నే రిపబ్లిక్ ఉన్నతాధికారులు ఎన్నికవాలనే ఆచారాన్ని మనదేశంలో కాంగ్రెస్ ప్రవేశపెట్టగోరుతోంది. రిపబ్లిక్ అధ్యక్షపదవికి కాంగ్రెస్ నిలబెట్టిన డా॥ రాజేంద్రప్రసాద్ గారిపట్ల దేశంలో అన్నిపార్టీలవారికీ గౌరవభావం ఉంది. అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీకి చెందిన పెద్దలలో ఒకరైనందువల్ల వారికి పోటీగా కమ్యూనిస్టుపార్టీ ప్రొఫెసర్ కె. టి. షా గారిని నిలబెట్టుతున్నది. వీరిద్దరూ గాక మరి ముగ్గురు పోటీలో చేరారు. డా॥ రాజేంద్రప్రసాద్ గారి ఎన్నిక రూఢీ అయినప్పటికీ, పోటీకోసం మిగిలిన వారు నిలబడుతున్నారు. ఉపాధ్యక్ష పదవికి కాంగ్రెస్ పార్టీ నిలబెట్టిన డా॥ రాధాకృష్ణగారు కూడా అన్ని పార్టీలవారి మన్ననలు పొందినవారే. అయితే కాంగ్రెసుపార్టీలో ఆదినుంచీ చేరినవారు కాకపోవడంవల్ల ఇతర పార్టీలవారు పోటీ పెట్టలేదు. డా॥ రాధాకృష్ణగారు పోటీ లేకుండా ఎన్నుకోబడ్డం దక్షిణ భారత దేశానికి గర్వకారణం.

కాశ్మీర్ మధ్యవర్తి నివేదిక

కాశ్మీర్ మధ్యవర్తి డా॥ ఫ్రాంక్ గ్రాహం తమ మూడో నివేదికను భద్రతా మండలికి సమర్పించారు. కాశ్మీర్‌లో శాంతిస్థాపనకు డా॥ గ్రాహం శక్తి వంచన లేకుండా కృషిచేస్తున్నారనే విషయాన్ని ఎవరూ శంకించరు. కాని ఈ శాంతిస్థాపనకు వారనుసరిస్తున్న విధానం మాత్రం సవ్యంగా లేదనిమాత్రం చెప్పక తప్పదు.



కాశ్మీరు నుంచి భారత పాకిస్తాన్ సైన్యాలను తరలింపచేయడానికీ, ఆజాద్ కాశ్మీర్ సైన్యాలను రద్దుపరచడానికీ భారతపాకిస్తాన్ ప్రభుత్వాలమధ్య రాయబారం నెరపి ఒప్పందం కుదర్చడంకోసం డా॥ గ్రాహం భద్రతామండలిచేత నియమితులైనారు. డా॥ గ్రాహం తమకర్తవ్యం తృప్తికరంగా నిర్వహించడంకోసం ఉభయ ప్రభుత్వాల మధ్యనూ ఒప్పందం కుదరవలసిన అంశాలను పన్నెండింటిని విభాగం చేశారు. దీనిలో ఎనిమిదింటిపైన ఒప్పందం కుదిరిందనీ మిగిలిన వానిపైన కుదరలేదనీ రెండవసారి నివేదికలో డా॥ గ్రాహం తెలియపరిచారు. మిగిలిన అంశాలపై కూడా ఒప్పందం సాధించడంకోసం డా॥ గ్రాహం మధ్యవర్తిత్వం మరికొంతకాలం పొడిగించబడింది. ఇప్పుడు డా॥ గ్రాహం తిరిగి తమ నివేదిక సమర్పిస్తూ తమ రాయబారం ఇంకా కొనసాగాలనీ, ఈమారు పైబి సైట్ ఎడ్మినిస్ట్రేటర్ కూడా నియమించ

ఖడాలనీ వారి సహాయం లేనిదే తుది అంశాలపై తాము ఒప్పందం సాధించలేమనీ డా॥ గ్రాహం తెలుపుతున్నారు అంటే ఎడ్మిరల్ నిమిట్జ్‌ని వెంటనే కాశ్మీర్‌లో నియమించాలని భద్రతామండలిని కోరుతున్నారన్నమాట. సైన్యాలు తరలించబడి కాశ్మీర్‌లో ప్రశాంతపరిస్థితులు ఏర్పడేవరకూ ప్లెబిసైట్ జరపరాదనీ, ప్లెబిసైట్ జరపడానికి అనువైన వాతావరణం ఏర్పడినప్పుడే ప్లెబిసైట్ ఎడ్మినిస్ట్రేటర్ నియామకం జరగాలనీ భారత ప్రభుత్వం నిశ్చితాభిప్రాయం. ఇంతవరకూ బ్రిటన్ అమెరికాల సహాయంతో పాకిస్తాన్ భారత ప్రభుత్వ సంకల్పాన్ని భగ్నపరచడానికి కృషి చేస్తోంది కాని భారతప్రభుత్వం ఇంతవరకూ తన నిశ్చితాభిప్రాయాన్ని మార్చుకోలేదు. ఇప్పుడు కూడా మార్చుకోవలసిన అగత్యం లేదు. పాకిస్తాన్ వైఖరిలో మార్పు కలగనంతవరకూ, పాకిస్తాన్ ప్రభుత్వం యుద్ధసాధనాన్ని చూపి పదేపదే బెదరించడం మానసంతవరకూ కాశ్మీర్ సంరక్షణబాధ్యతను భారత ప్రభుత్వం విడిచిపెట్టలేదు. కాశ్మీర్ పై దండయాత్ర ప్రమాదం తొలగేపక్షంలో, భారతదేశం పట్ల పాకిస్తాన్ వైరభావాన్ని విరమించుకునే పక్షంలో కాశ్మీర్ సమస్య ప్రశాంత పరిస్థితులలో పరిష్కారం కాగలదు. ఇంతవరకూ భద్రతామండలి కాశ్మీర్ చర్చలలో పాల్గొనని రష్యా కిందటి పర్యాయం పాల్గొన్నందువల్లగాని, కాశ్మీర్ ప్రధాని షేక్ అబ్దుల్లా ఇటీవల మతవైషమ్యాలను గురించి చేసిన ప్రసంగంవల్లగాని భారత ప్రభుత్వవిధానంలో మార్పు రావలసిన అగత్యం లేదు.


బట్టల మిల్లులు :

ఒక వంక దేశంలో ఇంకా ప్రజలకి చాలినంతబట్ట ఉత్పత్తి కాక సామాన్య జనానికి ధరలింకా అందుబాటులోకి రాకపోయినా, మరోవంక ధరల తగ్గుదల మూలంగా కొనుబడిలేక బట్టల మిల్లులు ఉత్పత్తిని తగ్గించి వేస్తున్నాయి కొన్ని చోట్ల మిల్లులు మూసివేస్తున్నారు. కొన్ని మిల్లులు తయారీ తగ్గించేస్తున్నాయి. కార్మికులలో వృత్తి కోలుపోతున్నవారు గగ్గోలు చెందుతున్నారు. మార్కెట్లలో తనమాట కెదురులేకుండా పెత్తనం చలాయించినవారు పాతలాభాలు తగ్గితే ఏంచేస్తారో ప్రభుత్వానికి తెలియక పోదు. స్పెక్యులేషన్ని అరికట్టడానికి వస్తువుల ధరల్ని తగ్గించడానికి వడ్డీ రేటు పెంచి డబ్బు కళ్ళబడ్డానికి నానా కష్టాలు పడేలాచేసిన ప్రభుత్వానికి అనుకున్నంతగా ధరలు తగ్గక పోగా పారిశ్రామి



కథకులు శ్రీ పాలగుమ్మి పద్మరాజుగారిని భీమవరం పౌరులు సన్మానం చేశారు.

కులూ వ్యాపారులూ ఏకమై వస్తూత్పత్తిని తగ్గించేసి కల్లోలం సృష్టిస్తారన్న సంగతి తెలియకపోదు అయినా ఈపరిస్థితికి తట్టుకోడానికి తగిన జాగ్రత్త తీసుకో లేకపోయింది. వ్యాపార పారిశ్రామికులకు లాభసాటిగా ఉంటే ధరలు ప్రజలకందుబాటు లేకపోవడం, ధరలు ప్రజలకందుబాటులోకి వస్తే పరిశ్రమలు పడుకోడం చూస్తే దేశీయ ఆర్థిక సమస్యల్ని పరిష్కరించడానికి మామూలు పద్ధతులు చాలవని తోచక మానదు. దేశంలో ద్రవ్యమూల్యానికీ వస్తువుల మూల్యానికీ పొత్తిగా పొందిక కుదరడంలేదు. ఏ ఒక్క సమస్యని పరిష్కరించబోయినా ఆర్థిక పరిస్థితి కల్లోలమౌతోంది. ఈ పరిస్థితిలో అన్ని వర్గాలవారికీ అనుకూలమైన పరిష్కార మార్గాన్ని కనిపెట్టడం సామాన్యవిషయం కాదు. పాత పద్ధతుల్ని విడిచిపెట్టి ప్రభుత్వం అన్ని వర్గాల అవసరాలనూ దేశీయ సంపద్వృద్ధినీ సమగ్రంగా సమీక్షచేసి పరిష్కారమార్గం కనిపెట్టాలి. పంచవర్ష ప్రణాళికవల్ల దేశ ఆర్థిక సమస్య పరిష్కారమౌతుందని ప్రభుత్వం భావిస్తూఉండవచ్చును కాని నీటిసదుపాయాలు కలిగించి వ్యవసాయిక సంపదను వృద్ధిచేసినంత మాత్రంచేత ఈ సమస్య పరిష్కారం కాదు. అసలీ ఆర్థిక పరిస్థితులే ఆహారాది వస్తు సంపద వృద్ధికి ఆటంక మౌతున్నవని గ్రహించినట్లయితే పంచవర్షప్రణాళిక సఫలం కావాలంటే కూడా ప్రభుత్వం పారిశ్రామిక వస్తూత్పత్తి వ్యాపారాది విషయాలన్నింటినీ ఒక సక్రమపథంలో పెట్టడం ముందుగా అవసరమనిపిస్తుంది నీటి సదుపాయం కలిగించినంత మాత్రాన రైతులు ఆహారాన్ని అధికంగా పండించరు. సమాజంలో కర్షక వర్గానికి శ్రమకుతగిన ప్రతిఫలం, వస్తు



'గజగమనం' - ఛాయాగ్రాహకులు: శ్రీ పి. వీరయ్య.

సంపద లభ్యం కావాలి. కర్షకుల కొనుగోలు శక్తి వృద్ధికావాలంటే నేటి సామాజిక ఆర్థికస్థితి మార్పుచెందడం అవసరం.



1952 ఏప్రిల్ 21 వ తేదీ రాత్రి మృతిచెందిన సర్ స్టాఫర్డ్ క్రిప్స్.

నీటి సదుపాయం:

వేసవి ఇంకా పూర్తిగా విజృంభించక ముందే రాయలసీమలో నేల పెటపెటలాడిపోతోంది. వర్షాకాలం వచ్చేవరకూ ఇన్ని మాసాలు ఎలా గడుస్తుందో తెలియదు. సైనికులు లారీలతో తెచ్చి నీటిని సప్లైయిచేస్తున్నారు. బావులు త్రవ్వడంలోనూ మరమ్మతులు చెయ్యడంలోనూ సహాయపడుతున్నారు. కాని నీటికరువు ఇంతటితో తీరడం అసంభవం. సైనిక సహాయం పొందగలిగే ప్రాంతాలు బహుకొద్ది. కరువనేది రాయలసీమలో నిత్యానుభవం. శాశ్వతంగా ఈ బాధను నివారించడానికి అవసరమైన కార్యక్రమాల్ని ఆరంభించవలసిన అవసరం ఉంది.

ప్రాంతీయావసరాలనుబట్టి ఆర్థికాభివృద్ధి ప్రణాళికలను ఏర్పరచవలసిన అగత్యం పంచవర్ష ప్రణాళికలో గుర్తించబడినట్లు కనపడదు. ఈ ప్రణాళికనిమిత్తం మద్రాసు రాష్ట్రం వేసిన అంచనాలో రాయలసీమ నీటి సదుపాయాలు పారిశ్రామికాభివృద్ధి మొదలైనవాటికి ఎన్నో వంతు నిర్ణయించబడిందో చూస్తే ఆశ్చర్యం కలుగకమానదు. ఇప్పుడైనా మద్రాసు రాష్ట్రానికి సంబంధించినంతవరకు పంచవర్ష ప్రణాళికను సవరించటం అవసరం. చెన్నపట్నానికి నీటి సప్లైకోసం రు 160 కోట్ల కృష్ణా పెన్నా ప్రాజెక్టు కావాలని మద్రాసు కార్పొరేషన్ తీర్మానించడం, ఈ తీర్మానంగురించీ చెన్నపట్నంలో నీటికరువుని గురించీ జరుగుతున్న ప్రచారం గమనించినట్లయితే రాయలసీమ అవసరాలను ప్రభుత్వం కనిపెట్టినట్లు కనపడదు. ఆయా ప్రాంతాల అవసరాలను, ఆయా నదీజలాల వినియోగావకాశాలను సమగ్రంగా సమీక్షచేస్తూ ఒక నివేదికను తయారుచేసి ప్రజలకు ముందుగా సమర్పించడం అవసరం ★

మురళి క్రాసువర్డ్సు పోటీనెం. 10

సీలు అన్సరు

2 122 112 221 222


మురళి క్రాసువర్డ్సు,

పలమనేరు. (చిత్తూరు జిల్లా)

ముగింపు తేది : 22-5-52. పోటీ నెం. 11 ఫలితములు : 4-6-52.

అంతా సరిగానున్న ప్రతి అన్సరుకు	... ..	రు. 1000/-
మొదటి రెండువరుసలు సరిగానున్న ప్రతి అన్సరుకు	...	రు. 50/-
మొదటి ఒకవరుస సరిగానున్న ప్రతి అన్సరుకు	...	రు. 20/-

78



ఇచ్చుట చూపిన చదరములో 12 నుంచి 27 వరకు (15, 12, 24, 27, 26, 25, 13, 14, 21, 23, 18, 17, 16, 19, 22, 20) గల అంకెలను వాడి నిలువుగాగాని అడ్డముగాగాని వికర్ణాలలుగాని ఎటుకూడినా మొత్తం 78 (డెబ్భైఎనిమిది) రావలెను. ఒక సంఖ్య ఒకసారిమాత్రమే వాడవలెను.

ప్రవేశరుసుము : చదరమునకు ఎనిమిది అణాలచొప్పున మనియార్డరు లేక క్రాస్ చేయని ఇండియన్ పోస్టల్ ఆర్డరుద్వారా పంపవలెను.

నిబంధనలు: ఎన్ని చదరములైనా తెల్లకాగితముపైవ్రాసి పంపవచ్చును. మీ పూర్తిపేరు, పూర్తి అడ్రసు తప్పక వ్రాయవలెను. అట్లు లేని చదరములవారికి ఎట్టి జవాబు ఈయబడదు. మనియార్డరు రశీదు చదరములతో తప్పక పంపవలెను. దీని సీలు అన్సరు ది 4-6-52 ఆంధ్రవార పత్రికనందు ప్రకటించబడును. ముందుగా కావలసినవారు స్టాంపులు పంపవలెను. ఈ పోటీకి సంబంధించిన అన్ని విషయములలోను మా నిర్ణయమే న్యాయమైనది. న్యాయబద్ధమైనది.

NOBLE TRUST Co, SAMALKOT (E Godavary Dt)

కాంపిటీషను నెం 9 సీలు అన్సరు : మొదటివరుస 21, 20, 15, 14; రెండవ వరుస 10, 17, 18, 25; మూడవవరుస 23, 22, 13, 12, నాల్గవవరుస 16, 11, 24, 19 గలవు. పుల వివరములు కావలసినవారు స్టాంపులు పంపవలెను. ఇంగ్లీషు పజిలు కూపను కావలసినవారు వెంటనే కార్డు వ్రాయండి.

పోటీ నెం. 10. అంకెల పజిలు చదరములో 11 నుంచి 26 వరకు వాడవలెను. మొత్తం 74 రావలెను. రుసుము, నిబంధనలు పై ప్రకారమే.

ఉపరిసన్యాసం

రామయ్య ప్రాథమికోపాధ్యాయుడు
రాఘవమ్మ అతని భార్య
వెంకడు }
పోలయ్య } కూలీలు.
మిరియాలు }

1 వ రంగం

రామయ్య ఇల్లు

(రామయ్య దీర్ఘవిచారంతో క్రుంగిపోయినట్టుగా కుర్చీమీద కూర్చుని నిట్టూరుస్తూంటాడు. వెనకాల నుంచి రాఘవమ్మ వస్తుంది)

రాఘు: ఏమండీ!

రా : (మాట్లాడడు)

రాఘు : అయ్యో! మిమ్మల్నే.

రా : (విసుగ్గా) ఎందుకేం.

రాఘు : అస్తమానం అలా వేళ్లు లెక్కపెడుతూ కూర్చుంటే ఎలా?

రా : ఏం చెయ్యమంటావే.

రాఘు : నాలుగువేళ్ళూ లోపలికిపోయే మార్గం చూడండీ.

రా : ఏం చూడమంటావు. ఎటు చూసినా మార్గం కనిపించడంలేదు.

రాఘు : ఇంకేదయినా ఉద్యోగం చూడండీ. ఉద్యోగం పురుషలక్షణ మన్నారు.

రా : ఇన్నాళ్ళూ ఆ పురుషలక్షణమే వెలగ బెడుతుంట. ఏం వనకేశాం?

రాఘు : రాళ్ళూరప్పలూ. పోనీ! ఆ ఉద్యోగమన్నా నిలిచింది కాదాయె.

రా : ఔనే, నేను ఒట్టి అప్రయోజకుణ్ణి. బ్రతికేవిధానం తెలియనివెంగళప్పనీ. కానీ—

రాఘు : సాటి వాళ్ళంతా—

రా : తెలివైనవాళ్ళు. వనుకదున్నన్న వాళ్ళు. గొడ్డూ గోదా కొంపా గోడూ ఉన్నవాళ్ళు. డి. ఇ. వోలకి లంచాలుకట్ట గలరు. బోర్డు అధికారులకి సప్లైలు చెయ్య గలరు. భోజనాలు పెట్టగలరు. వాళ్ళు గ్రామాన్ని అగస్త్యుడిలా పుడిసిట్లోపట్టే జుర్రినా తప్పలేదు.

రాఘు : పదిమందితోపాటు మనమూ నడవాలి మరి.

రా : చెప్పేది ప్రాథమికవిద్య. వచ్చేవి నలభైరాళ్ళు ... పోషించ వలసింది పుట్టెడు సంసారం. డబ్బెక్కడి నుంచి

> తెగించి సంప్రదాయ విరుద్ధంగా కాయకష్టంచేసి జీవనోపాధికి యత్నిస్తే?

వస్తుందేలంచాలు మేపడానికీ -ఏదో పిల్లా, బిక్కాదయా ధర్మంగా ఇచ్చేపాలు, పెరుగుల కాశపడితే లంచం పెట్టలేదన్న కోపముంచుకుని ఆ అపాత్రపు ముండాకొడుకు ఆవంకన ఉద్యోగం ఊడగొట్టాడు.

రాఘు : వాళ్ళిచ్చే 40 రాళ్ళకి వెన్నీళ్ళకి చన్నీళ్ళతోడుగా పాలు పెరుగయినా ధర్మంగా రాకపోతే ఇంకేం దారి.

రా : గోదారి. నీకున్నపాటి ఆర్థిక పరిజ్ఞానం గవర్నమెంటుకుంటే బాగుండేది అందుకనే బ్రతుకు తెరువులేనివాడు బడి పంతులన్నారు.

రాఘు : ఇలా అనుకుంటే ఏం లాభం. రేపటిబ్రతుకు చూడండి.

రా : ఇవ్వాళటిలాగే ఉంటుంది.

రాఘు : బాగుంది వరస.

రా : లేకపోతే ఉద్యోగా లేమన్నా రోడ్లమీద రాళ్లనుకున్నావా?

రాఘు : మరి భోజనం?

రా : ఆయనెవరో మహాత్ముడు గడ్డిలో విటమినులున్నా యన్నాడు.

రాఘు : బోడి సలహా. తినిమూశాడా యేం.

రా : తినకుండా సలహా లిస్తాడా పెద్దమనిషి?

రాఘు: ఆ గడ్డో గాదమో గొడ్డులా మీరే తినండి కాని నాకూ పిల్లలకి మట్టుకు బియ్యం తెచ్చి పడెయ్యండి. సాయంత్రానికి బియ్యం లేవు. ఇల్లు అయ్యవారి నట్టిల్లులా నిప్పచ్చరంగా ఉంది.

రా : నేనయ్యవారి నేగా. అప్పలే.

రాఘు : ఈ వాడలో నాకింక గింజ పుట్టదు.

రా : నాకీ ఊళ్ళో కానీ పుట్టదు. అపరాల కొట్టులో అప్పు పుట్టదు.

రాఘు : ఇంకో ఊరు పోదాం.

రా : పరపతి ఉన్న ఊళ్ళో ఇలాగుండగా పరాయి ఊళ్ళో పట్టెమంచం వేస్తారా.

రాఘు : ఇక అడుక్కోవలసిందే.

రా : ఏమిటే నన్ను డుక్కోమంటావా!

రాఘు : లేకపోతే బిడ్డాపాపలని మాడ్చి చంపుతారా. అక్షయపాత్ర పట్టి మేడలు మిద్దెలూ కట్టినవాళ్లెంతమంది లేరు. వాళ్లందరికన్నా ఎక్కువవాళ్లమా ఏం.

రా : నా పూర్వులు దివాణాలేలారు. బుడ్డిచెంబు పుచ్చుకుని "దేహి త్రాహి" అని ఎక్కగుమ్మం దిగేగుమ్మంగా బ్రతుకు వెళ్ళబుచ్చమంటావా భ్రష్టురాలా.

రాఘు : మా పూర్వులు రాజ్యాలేలారు. నే నిప్పుడు రాణీనవుతానాయేం. ఏ ఎండ కాగొడుగుపట్టాలి.

రా : ఆ గొడుగేదో నీవే పట్టు.

రాఘు : (ఏడుస్తూ) అవును. మిమ్మల్ని కట్టుకున్నాక ఆరాత ఎలా తప్పుతుంది. (పెద్దపెట్టున ఏడుస్తూ) పెద్దపిల్ల కట్టుతప్పి రెండేళ్లయింది. రెండవది ఈడువచ్చి ఉంది. ఇక మూడవది-

రా : (ఒళ్లుమండి) ఇక 4 వది, 5 వది, 6 వది, 10 వది, 12 వదీ- తిండి కరువొచ్చి చావకుండా ఉంటే అందరికీ ఈడువస్తుంది. మహాతల్లివి. సిరిమూట కట్టుకురాలేదు కాని పెద్దమ్మవారిలా 12 మందిని కని పారేశావు ఆడసంతానాన్ని.

రాఘు : నేనే కన్నానా ఏం- (ఏడుపు)

రా : లేదులేదు. నేనే కన్నాను. బుద్ధిగడ్డికరచి కళ్లు నెత్తిమీదికివచ్చి కన్నాను. పాపాలకల్లా భైరవుణ్ణి నేనే. చాలా—

రాఘు : అవేం మాటలండీ. భగవంతుడి దయవల్ల—

రా : అంత దయగలవాడు వీళ్లని మేపడానికి మెతుకులు కూడా పారేయక పోయాడా?

(లోపల పిల్లలు ఏడుపు "అమ్మా అన్నమే! ఆకలేస్తోందే")

రాఘు : అయ్యో - అయ్యో - నేనేం జేసేదే తల్లీ. మీ నాన్న బొత్తిగా రాయయి పోయారే - తల్లీ (లోపలికి పోతుంది.)

రా : భగవంతుడా నేను రాయినా! రాయినా! (ప్రవేశం వెంకడు)

వెం : దండాలండీ బాబయ్యా.

శ్రీపతి సహదేవ తారాదేవి

రా: ఏరా పరామర్శ చేదామని వచ్చావా.

వెం: రామ రామ ఎంతమాటన్నారండి బాబూ.

రా: మరి ఏమన మంటావు. (ఉస్సూరు మంటారు)

వెంక: కష్టాలు కలకాలం ఉండవండి బాబూ, నా ఉద్దేగం పోలేదాండీ. నే నిప్పుడే బాగుండాను.

రా: అవును రా! ఉద్యోగం పోయిన వయి. నా ఉద్యోగంకన్నా 20 ఎక్కువ. ఇద్దరికీ 120. ఒరే నీవు నాకళ్ళకి రాజాధి రాజులా గున్నావు.

వెం: ఏదో కూలోణ్ని బాబూ.

రా: చూడగా నీ కూలిజీవితమే బాగుం టేట్టుంది. ఉద్యోగం వెలగబెట్టిన నా పిల్లలు తిండికి లేక అల్లాడుతున్నారు. కాయకష్టంతో నీవు సుఖంగా కాలం గడుపుతున్నావు. నీవే నాకన్నా నయం.

వెం: అలాగనకండి బాబూ మీరు పెద్దోరు.

దించుకు హాయిగా తింటారు. మధ్యకుటుం బీకుడు తెచ్చే ఆదాయానికీ, పుట్టే పిల్ల లకీ, పిల్లల పెళ్ళిళ్ళకీ, పెళ్లాం రోగాలకీ, ఈగల్లా ముసిరే బంధువులికీ అసలు పోగా అప్పు మిగులుతుంది. ఒంట్లో రక్త మాంసాలు బ్రతుకుతెరువుకి బలయిపో తాయి. జీవచ్ఛవంలా చావు కెదురు తెన్నులు చూస్తూంటాడు. చెప్పా నాయనా మనలో ఎవరు నయం.

వెం: మావోళ్ళంతా తాగి తందనాలాడి



"వద్దు వద్దు. పూర్వం మాయింట్లో అంతా నిత్యాగ్ని హోత్రులే కాని నేను పుట్టిం తరువాత అగ్నికర్మ అడుగంటింది."

వాడివి నాలా గేద్వక కొత్తబట్టలతో పూల రంగడిలా ఊరేగుతున్నావు! ఎక్కడన్నా పాతు దొరికిందా ఏం?

వెం: బంట్రోతుద్దేగంలో యిచ్చే ఇరవై అరడొక్కకి సాలేదికాదు. ఆడోళ్ళకూలితో గడుపుకునేవాళ్ళం. ఇప్పుడు నేను కూడా కూలికెల్తి రోజుకు రెండు రూపాయిలు తెస్తుండా. అది రెండు తెస్తుండాది. సుఖంగా కాలచ్చేపం జరుగు తుండాది.

రా: రోజుకు రెండు అంటే నెలకర

రా: నా పెద్దతనం ఏడిసినట్టే ఉంది. నిజానికి కూలీకన్నా మధ్య తరగతి కుటుం బీకుడి బ్రతుకే అధ్వాన్నం శత్రుమధ్యమూ. ఒక్కడి సంపాదన వందమంది తింటం, తెచ్చేది స్వల్పం. అందులో సభ్యతా ప్రపంచంలో గౌరవం నిలబెట్టుకోడానికీ, ఉద్యోగం ఊడకుండా ఉంటానికీ, బిడ్డల నోట్లో బెడ్డకొట్టి గుడ్డలు కుట్టించుకుని, ఊరేగాలి కూలివాడు గోచీ పెట్టినా ఎవ్వ డడగడు. ఇంట్లో ఉన్న నలుగురూ సంపా

సడతారు గాని కూలీ సేసినోడికి కూటికి లోటేటి బాబూ.

రా: నిజమే. ఇటు ఆర్థిక స్తోమతూ

లేక, అటు కూలికి దిగే చొరవా లేక మధ్యతరగతివాడి గతి ఉభయ భ్రష్టత్వం ఉపరిసన్యాసమూ అవుతోంది.

వెం: పెద్ద మనుసులూ ఆరి ఆడోళ్ళూ కూలి కెడతారా బాబూ.

రా: గత్యంతరం లేకపోతే ఎవడి కోసం. బిడ్డ పాపలు కంటికెదురుగా తిండి లేక చస్తుంటే చూడగలనా ? వెంకడూ ! నీతో బాటు కూలికి వస్తాను. తీసుకు వెడతావా ?

వెం: అమ్మగారి మాటంటే నవ్వేడి పోస్తారు బాబూ, మీరు కూలీఏటి.

రా: కాయకష్టం అక్షయ పాత్రకన్నా ఏనాకష్టం కాదులే. ఏమేవ్ ఇలారా?

రాఘు: పిల్లల్ని సముదాయిస్తున్నా, ఎందుకు ? (వస్తుంది)

రా: ఇదుగో ! ఈమధ్యన మీ ఆడవాళ్ళంతా పురుషులతో సమాన ప్రతిపత్తులు కావాలని ఘోషిస్తున్నారుగా ?

రాఘు: ఈపోసుకోలుకబుర్లకా పిలుస్తా?

రా: అదికాదే! సమాన ప్రతిపత్తులు కావలసినవాళ్లు మొగవాళ్ళతో సమానంగా పనిచెయ్యగలరా ?

రాఘు: చెయ్యడం లేదా ఏమిటి ?

రా: అయితే పద. నేను కాయకష్టం చేసి కూలి సంపాదిస్తాను. నీవు కూడా నాతోపాటు పద. ఇద్దరం చెరి రెండురూపాయలు తేవచ్చు.

రాఘు: పెళ్లి కుదిరింది కోకలి తలకి దుట్టమన్నాట్ట.

రా: ఏం పిల్లలకి కూడూగుడ్డా, పెళ్లీ పేడాకులూ అక్కరలే ?

రాఘు: "ఇంత బ్రతుకూ బ్రతికి ఇంటి వెనకాల చచ్చినట్టు", కూలికిదిగిన మీ కూతుళ్ల నెవడు చేసుకుంటాడండీ.

రా: చేసుకోకపోతే పీడాపోయిరి. చావుబ్రతుకుల సమస్య ముందా, పెళ్ళి ముందా ?

రాఘు: పరువు మర్యాదలు ముందు. కూలికి పడితే అయినవాళ్లు మొఖాన ఉమ్మేస్తారు.

రా: ఆ ఉమ్మేసే పెద్దల్లో ఒక్కడైనా పూటభోజనం పెడతాడా ? ఎంగిలిచేత్తో కాకిని కొట్టకుండా ఎంతసేపూ కూడబెట్టుకు మూటకట్టుకుపోతామంటారే కాని, తమకున్నంతలో ఆకలి కలమటించే జీవి నాదుకొనేవా డేడీ లోకంలో ? ఇక నాలాంటి గర్భదరిద్రులు కూలికి దిగకపోతే కూటిలో కెలా పూడుతుంది ?

రాఘు: మీరు చేస్తే చేయండి కాని నేనుమాత్రం చస్తే కూలికి రాను.

రా: ఇప్పుడు పోసుకోలు కబురెవరివి ? ఇందాక ఏదో ఒరగబెట్టేస్తానంటివే?

రాఘు: ఇందాక బిచ్చానికి వెళ్ళమన్నారు. (ఏడుస్తూ) ఇప్పుడు కూలికి పొమ్మంటున్నారు. రేపు బిడ్డల్ని అమ్మమంటారు. ఇంతకన్నా చావే నయం. (పెద్ద పెట్టున ఏడుస్తుంది)

రా: వదిలిందిరా వారుణాస్త్రం ! ఇక దీనికి తిరుగేలేదు. ఊరుకో ఊరుకో. ఏదో హాస్యమాడాను కాని యుగయుగాల నుంచి రక్తంలో కరుడుకట్టిన జాత్యభిమానం ఒప్పుతుందా నిన్ను కూలికి పంపడానికి ? పదవెంకయ్యా. నేను కూలికి వస్తాను.

వెం: దరమరాజులాంటివారికి కాలి కాలం వచ్చిపడ్డది.

రా: ధర్మరాజులకే కానికాలం వచ్చేది పద. (పోతారు)

రాఘు: (ఏడుస్తూ) భగవంతుడా ! నీవు కూడా ధనిక పక్షపాతివేనా ?

రెండవ రంగం

రామయ్య ఇల్లు. వీధితలుపు తాళం వేసి ఉంటుంది. రామయ్య పనిలోంచి వస్తాడు. ఉస్సురని అరుగుమీద కూర్చుని చొక్కా తీసి ప్రక్కన పెడతాడు.

రా: దీని దుంపతెగ. పగలంతా రెక్కలు కొట్టుకుని, నడుం వాలుద్దామని ఇంటికి వస్తే తలుపుకు తాళంవేసి గ్రామసంచారానికి పోయింది. ఉస్స్. అబ్బా.

(ప్రవేశం పోలయ్య, మిరియాలు)

పో. ...మయ్యో రాములుగోరూ.

రా: రండి రండి. ఈ అరుగుమీద కూర్చోండి. చావ పేద్దామంటే మా అవిడ

ఇంటికి తాళంపెట్టి ఎక్కడికో వెళ్లింది.

పో : ఇక్కడ కూకుంటాం లెండి. (కూర్చుంటారు)

రా : ఊరక రారు మహాత్ములన్నారు. ఏం పనిమీద వచ్చారేమిటి?

మిరి : నువ్వు ఇయాల పనిలోకి ఎందు కెళ్లినావు ?

పో : అదేటోయి, బాపనోడుగార్ని నువ్వంటావు?

రా : ఫరవాలేదులే. కూలీకి కూలీకి తేడా ఏమిటి.

పో : అద్గదీ. అట్టా రావాలి మాటంటే.

మిరి : (చుట్ట ముట్టించి పొగ రామయ్య మీదికి వదులుతూ, ఇంకొక చుట్ట తీసి రామయ్య కిస్తూ వెటకారంగా) చుట్ట కావాలయ్యా !

రా : (వెనక్కు తగ్గి) వద్దు వద్దు. పూర్వం మా యింట్లో అంతా నిత్యాగ్ని హోత్రులే కాని నేను పుట్టిం తరువాత అగ్నికర్మ అడుగంటింది.

పో : బాపనయ్యోరు బాస మాటాడు తుండార్రా.

రా : భాషకాదులే నాకు చుట్ట అల వాటులేదని వ్యంగ్యంగా అన్నాను.

మి : కూలోడు వయినాంక సుట్ట అల వాటు చేసుకోవాల.

రా : సిరి అంటదు కాని చీడ ఎంతలో కంటుతుందిలే.

మి : అంటే ఏంటి ?

రా : ఆ! ఏంలేదు. మంచి అలవాట్లు తొందరగానే అబ్బుతా యంటున్నా.

మి : పొగాకు ఎంతమంచిదనుకున్నా ! వంజు, ఉబ్బసం పోగొట్టేత్తాది.

రా : పుష్టయిన తిండిలేకపోతే రోగాలు దాకేం చేస్తాయి.

పో : అద్గదీ. బాపనయ్యోరు మన తట్టేరా.

మి : మనికి పుష్టయిన తిండి ఎవురు పెట్టాల ?

రా : భగవంతుడూ, మనఅదృష్టంమీదా ఆధారపడి ఉంటుంది.

మి : మన అద్దుట్టాలు ఎవరుమీద ఆదా రంగా ఉండాయి ?

రా : మన రాతమీద.

పో : బాపనయ్య తప్పుదారిన బడ్డాడు.

రా : పోనీ తప్పు సర్దు పోలయ్యా.

మి : మిల్లు కామందుమీద.

రా : ఇంతకాలం మిల్లుయజమాని బ్రహ్మ దేవుడిలాగ మన అదృష్టానికీ నుదుటిరాతకీ కర్త అన్న విషయం తట్టకపోవడం నాతెలివి తక్కువే.

పో : ఇప్పుడు తెలిసింది గందా.

రా : స్పష్టంగా

మి : మన మిప్పుడేం సేయాల ?

రా : పూలూ, పత్రిపట్టుకు వెళ్ళి పూజ చేయాలేమో.

పో : ఇదేటిరోయి. బాపనయ్యోరు ఇలా గంటుండారు !

మి : నే సెప్పలేదహే. బాపనయ్య కూలికొచ్చినా ఖామందు పచ్చమేనని.

రా : పోనీ మీరే చెప్పండి ఏం చెయ్యాలో కూలీలకి పెద్దలు.

పో : మనికి రోజా కూలెంతేటి ?

రా : రెండురూపాయలు.

మి : రేపటాలనుంచి నాలుగడగాల.

రా : నాలుగిస్తే యజమానినోట్లో బెడ్డ కొట్టుకుపోతాడు.

మి : పోనీ.

రా : వాడి వ్యవహారం పడుకుంటుంది.

మీ : పడుకోనీ.

రా : పడుకుంటే-ఇక అంతా హుళక్కి-గుండుసున్నా.

మి : అంటే ?

రా : మిల్లుపడుకుంటే కూలిడబ్బు లెవ డిస్తాడు ? వాడినోట్లో బెడ్డకొట్టి మన నోట్లో గడ్డికుక్కుకుంటాం.

మి : ఇంకో మిల్లుకాడికి పోతాం.

రా : అక్కడా ఇంతే. జారేగుణంకల రాతికి నిలకడుండదు.

మి : నే సెప్పలేదహే. ఈడు కామందు వచ్చమని.

పో : ఒకటేమాట. మేం నమ్మకడు తుండాం.

రా : దేనికి ?

పో : నాలుగురూపాయల కూలికి.

రా : ఈ సంగతి యజమానికి తెలుసా?

మి : తెలవకేం. మన సంఘం పెద్ద కమ్యూనిట్టుగారు ఇందాక ఎల్లి అడిగినారు.

రా : ఏమన్నాడు ?

మి : సచ్చినా ఇయ్య నన్నాడు.

రా : ఇస్తే చస్తాడు.

మి : ఆడుసస్తే మనకేం ?

రా : ఇందాకే చెప్పాగా. ఇంతకీ కమ్యూని స్టాయన ఏమన్నాడు. ?

మి : మనమంతా కట్టుకట్టి.

రా : గంగలో దిగమన్నాడా ?

(48-వ పేజీ చూడండి)

అగుపించని అంకురాలు

శ్రీ యస్. ఆర్. నంద

> నేటి సమాజ జీవనంలో ఎంతటి అనుకూలమైన సంసారమైనా అగుపించని అంకుశాల పోట్లకు తాళుకోలేక పోతోంది. దేవుడువంటివాడనిపించుకున్న వాడైనాసరే పిశాచంగా మారిపోడంలో ఆశ్చర్యం లేదు.

ఆఫీసు నించి తిరిగివస్తూ పూలకొట్టుని చూసి రోడ్డుమధ్య హఠాత్తుగా ఆగిపోయాడు కృష్ణారావ్. అలవాటు ప్రకారం జోబీలు తడుము కొన్నాడు; కాని అందులో ఏమీ తగలక జాలిగా ఓసారి పువ్వులకేసి చూసి నడక సాగించాడు.

"ఏం బాబయ్యా ఇయ్యాల పువ్వులు తీసుకోకండా ఎల్లిపోతున్నారు?" అన్నాడు పూలమనిషి-రోజూ అణావో బేడావో పూలు కొనుక్కోకండా ఆ దారిన వెళ్ళని కృష్ణారావుకేసి ఆశ్చర్యంగా చూస్తూ.

కృష్ణారావు ఆగి చిరునవ్వు నవ్వాడు. సమాధానం ఏదో ఒకటి చెప్పి తప్పించుకపోవాలనే తడబిడ కొద్దీ అన్నాడు. "ఈ వాళ వద్దోయ్...అవసరం లేదు"

"ఏం బాబు, యింట్లో వోళ్లకి బాగుండ లేదా?"

కృష్ణ గతుక్కు మన్నాడు. నిజానికి యింట్లో అందరూ బాగానే వున్నారు. శాంత గూడా మామూలుగానే వుంది. తనూ బాగానే వున్నాడు. ఎటొచ్చీ జోబీలో మాత్రం ఆర్థికస్థితి ఎండిపోయింది. ఇలాగ తన దగ్గర డబ్బులు లేవని నిజంచెప్తే అతను అరువు తీసుకోమంటాడు. కానీ అరువులన్నా, బాకీలన్నా కృష్ణకి మహా భయం. అందువల్ల ప్రస్తుతానికి అబద్ధమాడైనా అక్కడనించి తప్పించుకపోవాలని "హాఁ...ఇంట్లో వాళ్ళకి కాస్త..." మిగతా మాటలు వినిపించకండా సాణుక్కుంటూ నడక సాగించాడు.

పూలమనిషి సానుభూతి కనపర్చాడు. ఆ వాక్యాలు వినకండానే కృష్ణదూరమై పోయాడు.

ఇల్లు సమీపించే కొద్దీ కృష్ణ మనస్సు ఎందుకో కలవరపడసాగింది. ఎప్పటిలానే ఈ వాళ గూడ శాంత గుమ్మం దగ్గరే ఎదురౌతుంది—చిరు నవ్వుతో. కాని తన ప్రత్యామ్నా ఈ వాళ చిరునవ్వు తప్ప మరేం యివ్వలేడు. ఆశతో తనవేపు చూస్తుంది. కాని ఏముంటుంది? కాళీ చేతులే!

ప్రొద్దుట ఆఫీసుకి వెళ్ళేటప్పుడు, జోబీలో రెండణాలున్నాయ్. అప్పుడు వాటిగురించి అంతగా పట్టించుకోలేదు. గాని మధ్యాహ్నం అయేసరికి కడుపుకాలి మామూలుగా హోటల్‌కి వచ్చి కాఫీ తాగేశాడు. రెండణాలు మాయమై పోయాయి. సాయంకాలం పువ్వుల్ని చూసే వరకూ వాటి మీద ధ్యాసే లేదు. పోనీ మరో అణా ఎక్కువగా జోబీలో వేసుకొని వద్దామంటే—ఎక్కణ్ణించి వస్తుంది? తన జీతం డభై-ఇటు అధికారులతో, అటు ప్రభుత్వంతో యుద్ధం చేయగా చేయగా కరువు భత్యం ఆ మాత్రం హెచ్చించారు. కాని తమకోసం ఎలాంటి శాసనాలు తయారు చెయ్యలేదు. చేతికందిన ఏడు నోట్లలో రెండునోట్లు ఇంటద్దెకి చెల్లించుకోవాలి. మిగిలిన దాంతో నెల ముప్ఫైదినాలు పొందికగా గడుపుకోవాలి. తన యింట్లో మొత్తం జనాభా తన తలిదండ్రులు, మొన్న పుట్టిన పాపాయితోబాటు ఐదుగురు. వీళ్ళ ప్రాణాలు కాస్తా బలవంతంగా గుటుక్కుమనకండా తను క్షణక్షణం బడ్జెట్లుతయారు చేస్తూనే వుంటుంటాడు.

పెళ్లయి మూడేళ్లయింది. ఇటు వివాహ కాంత, అటు ఉద్యోగ కాంత రెండూ ఒక్కసారే వరించాయి. ముత్తైదువలు కోడలు చల్లదనమన్నారు. కాని తనకి మాత్రం ఈరెండిటికీ గల సంబంధమేవిఁటో తెలియదు. అప్పట్లో అసలు ఉద్యోగమంటె ఏవిఁటో గూడ తెలీదు.

తలిదండ్రులు తనని పెంచి పెద్దచేశారు. తండ్రి పనిచేసిన కాలంలో కాస్తగా వెనకేసిన నాలుగు రాళ్లూ కొడుకు చదువుకి, ఆ చదువేదో పూర్తై యింట్లో నిరుద్యోగిగా వున్న మూడేళ్లలో కుటుంబ ఖర్చులకి పూర్తి చేసేశాడు. ఆ కూడబెట్టిన కొద్ది డబ్బుతోనూ కొడుక్కి తన చిహ్నంగా ఏదైనా చిన్న కొంప కట్టించాలను కొన్నాడు; కాని పరిస్థితులు ప్రతికూలిస్తే తను మాత్రం ఏం చెయ్యగలడు? ఇక అలా ఉపేక్షించి వూరుకొంటే లాభం లేదని కొడుకు వివాహం గురించి ఆలోచించాడు. చివరికి కాస్త పేరు ప్రతిష్టలున్న గౌరవ కుటుంబంనించే కొంతవరకూ చదువుకొన్న కోడల్ని ఎంచుకొన్నాడు. భార్య మెడలో కాసులు పేరు అమ్మి కొడుక్కి పెళ్లి చేశాడు. తర్వాత రెండు నెలల్లో కృష్ణకి ఉద్యోగం దొరికింది.

సంవత్సరంన్నర గడిచే సరికి తనుతండ్రి అయ్యాడు. మొదట్లో తన తండ్రి ఎదురుగా ఈ విషయాన్ని తలచుకొని సిగ్గుపడేవాడు. తన కొడుకుని ఎత్తుకొని తల్లిని సమీపించడానికి గుండె చాలేది కాదు. అప్పుడే తను జీవితంలోకి ఎలా ప్రవేశించాడు!

పితృత్వం సంపాయించినప్పటికీ కృష్ణ తన తల్లిదండ్రుల దగ్గర పిల్లవాడిలాగే సంచరించేవాడు. తెచ్చే జీతం అంతా తల్లికి యిచ్చేసేవాడు. తనకి అవసరం కలిగినప్పుడల్లా ఆమెని అడిగేవాడు. ఆవిడ మొట్ట మొదట్లో అలానే యిస్తూవుండేది. కాని చివరికి ఒక రోజున మందలించింది:

"అంతంత దూబరాకర్చులు చేసేస్తుంటె, తెచ్చే ఏభై రూపాయలు నెల ముప్ఫై రోజులూ ఎలా సరిపోతవనుకొంటావ్? నీ కర్చులకే నెలనెలకి పది రూపాయలు ఐపోతుంటె, మరి యింట్లో పరిస్తితులు గూడా చూస్తుండాలా?"

అప్పటినించి తల్లిని డబ్బడగడం చాల వరకు తగ్గించాడు. ఒకొక్కప్పుడు జడిసేవాడు గూడ, కానీ ఎంతైనా జల్సాచేసే చెయ్యి: డబ్బు ఆడక చించుకొన్నట్టు వుండేది. ఆ సమయంలో తను అధికార పూర్వకంగా శాశించగలిగే వ్యక్తి ఒకరే వున్నారు ఆ యింట్లో.

"అమ్మాయ్, నాకు ఒక రూపాయి కావాలి ఏమంటావ్?" డాబుగా అడిగేవాడు.

"ఎందుకు?" అనేది శాంత.

"అదుగో! భర్త ఏదైనా అన్నపుడు భార్య 'ఎందుకు' 'ఎక్కడికి' 'ఏం' అంటూ కారణాలు అడగకూడదు. 'పతియే

సతులకు పరమదైవం' గాబట్టి భర్త అడిగిన తక్షణమే సర్వం త్యాగం చెయ్యాలి"

కాంత చిరునవ్వు నవ్వుతో డబ్బిచ్చేది. ఇచ్చిన తర్వాత కారణం అడిగేది. డబ్బు చేతిలో పడిన తర్వాత ఓ క్షణం అక్కడ వుంటేగా-ఒక్క గంటలో బైటకు ఊడాయించేవాడు,...తిరిగి రాత్రి ఏ పదింటికో వచ్చేవాడు. దాన్ని బట్టి కాంత వూహించుకొనేది. మహాశయుడు ఏదో సినిమాకి కొట్టేశాడని.

"ఐతే మీ రొక్కరేనా సినిమాలు చూడవలసింది, నా కవసరం లేదా ?" అనేది కోపం నటిస్తూ.

"ఓస్ ! అదెంత. రేపు మరో రెండు రూపాయలు తీశావంటె సినిమా అన్నమాటేమిటి ప్రపంచమంతా తిప్పేస్తాను"

"బాగుంది. నా దగ్గర డబ్బేలా వుంటుంది – మీ రిస్తే సేగదా నా దగ్గరుంటుంది"

"అహ్హా ! ఏం బేలవ్ పాపం ! మరి మీ నాన్నగారు నెల నెలా పంపించే పది రూపాయలు...?" అన్నాడు /కొంటెగా ఒకనాడు.

అంతవరకు కాంత తన డబ్బు సంగతి అతనికి తెలియదనుకొంది. ఎలా కనిపెట్టేశాడో ! ఇక దాస్తే లాభం లేకపోయింది ...అదిమొదలు, అప్పటినించి కృష్ణ కాంతని ఒక్క క్షణం విడిచిపెట్టేవాడు కాదు.

పరిస్థితులు మెల్లమెల్లగా మారటం మొదలు పెట్టాయి. బజారులో బియ్యం మాయమయ్యాయి. రేషనుకార్డుల మీద రెండవున్సులు తగ్గించారు. పన్నులు హెచ్చించారు. ఇల్లుగల ఆసామీలు తదనుగుణంగానే అద్దెలు ఎక్కువ చేశారు. పదినించి పదిహేను, పదిహేనునుంచి ఇరవై ఐంది ఇంటద్దె. జీవన ప్రమాణం హెచ్చింది. కాని జీతాల్లో మార్పులు లేవు.

ఈ పరిస్థితుల్లో కృష్ణకి కొత్త కనువిప్పు కలిగింది. అంతవరకూ మార్కెట్టు అంటె ఏవిటో తెలియనివాడు సంచీ డబ్బులు పట్టుకొని బజారుకి బయలుదేరడం ప్రారంభించాడు. పంచదారకోసం పడిగాపులు కాశాడు. బియ్యంకోసం క్యూలో నిలబడి కాలాన్ని నిర్దాక్షిణ్యంగా చంపుకొని వయసుని పెద్దది చేసుకొన్నాడు. పాపాయికోసం పాలడబ్బాలు ప్రియమయ్యాయి. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లాడికి జబ్బుచేసింది. మొదట బద్ధకించారు. కాని చివరికది ఐదారు ఇంజక్షన్లు చేసేవరకు వచ్చింది. కాంత విడిగా మడిగట్టుక కూచోలేకపోయింది. తండ్రి పంపించే డబ్బులో కొత్తగా మిగుల్చుకొన్నదాన్ని, ఆనెల వచ్చిన పదిగూడ పిల్లాడి మందులకి ఖర్చు చేసింది.

నిజమైన పరీక్ష కృష్ణకి అప్పటినించి ప్రారంభమైంది. జీవితమంటె ఏవిటో మెల్లమెల్లగా అర్థం కాజొచ్చింది. సినిమాలు తగ్గించుకొన్నాడు. హోటలుమాట మరచిపోయాడు. వాసననూనెలు పోయాయి. కాబూలీ జోళ్ళ స్థానే రబ్బరుటైర్ల చెప్పులు తయారయ్యాయి. ఇస్త్రీ మడతలు తగ్గాయి. రోజూ సాయంకాలం ఆఫీసు నించి తిరిగొస్తూ మధ్యదార్లో కొనుక్కునే పావలా గులాబీ పువ్వులు ఒక్క అణాకి వచ్చాయి-ఈవాళ అదీ లేదు.

ప్రజలకి పేదరికానికి యింత గాఢస్నేహం ఎందుకో అన్న సమస్యను సాధించడానికి పూనుకొన్నాడు. ఫలితంగా ప్రభుత్వోద్యోగుల్లో కలవరం బయలుదేరింది. స్వయంగా తమ కష్టాలని విన్నవించుకొన్నారు. నోటీసులు పంపారు. సత్యాగ్రహం చేస్తామన్నారు. సమ్మె మొదలు పెట్టడానికి తయారయ్యారు. వినమనుకుందో ప్రభుత్వం, మెల్ల మెల్లగా జీతాలు హెచ్చించింది.

కాని లాభం? జీవితావసర వస్తువుల ధరలు ఐదురెట్లు పెరిగాయి. కొన్ని బజార్లలో మాయమయ్యాయి. కర్షకులు కుక్షీకోసం అలో లక్ష్మణా అంటూ ఏడ్చారు. మన రామరాజ్యం చూడండయ్యా అని విమర్శించారు. మన రాజ్యం గాబట్టే మనం ఆకలికి కొట్టుక చావడంలో బాధ లేదు అన్నాయి పత్రికలు. ఈ పరిస్థితుల్లో దిన దినానికి అథః పాతాళానికి కృంగిపోతున్న సామాన్య కుటుంబీకులతో బాటే కృష్ణ గూడ కృంగిపో మొదలు పెట్టాడు.

తను బియ్యే పాసయ్యాడు. అమెరికా, బ్రిటన్ చరిత్రలు క్షుణ్ణంగా తెలుసు. రష్యాలో కార్మిక నియంతృత్వమో, సర్వ సమానత్వమో తెలుసు. చైనా, ఇండియాల సంబంధాలు గూడ తెలుసు. దక్షిణాఫ్రికా భారతీయుల కడగండ్లు తెలుసు, అరబ్ రాజ్యాల గంద్రగోళం తెలుసు. ప్రపంచంలో 'ఇజం'ల పేరిట సామాన్య ప్రజల స్వేచ్ఛని కాంతిని భగ్నపరచే కిరాతకు



"ఈ కొలువు చెయ్యకపోతే ఏమన్నా నష్టమా కాంతా" అన్నాడు కృష్ణ.

తెవరో తెలుసు, ఆంధ్రరాష్ట్ర సమస్య తెలుసు, తెలుగు లిపి సంస్కారం తెలుసు- ఒక్క మాటలో: ప్రాంతీయ, రాష్ట్రీయ, జాతీయ, అంతర్జాతీయ సమస్యలన్నీ తనకు తెలుసు. కాని తనకా చదువులు ఒక్క ముఖ్యమైన సమస్యనే నేర్పించలేదు. ఆలోచించుకొంటుంటాడు ఎప్పుడూ: ఐతే నా పదిహేనేళ్ల చదువూ, యిన్ని వేల రూపాయల ఖర్చూ దండగేనా అని. తన తల్లిదండ్రులు తననియిందుకే చదివించారా? ప్రతిఫలం లేకుండా యిన్ని వేల రూపాయల ఖర్చూ, యిన్ని లక్షల విద్యార్థుల బ్రతుకులూ బూడిదపోసిన పన్నీరు కావలసిందేనా? తన పొట్టని నింపలేని ఈ జ్ఞానాలు ఎందుకు? ప్రపంచ సమస్యలన్నీ అర్థమై, ఆకలితో గిలగిలా కొట్టుకొంటూ చచ్చేకంటే, ఏ జ్ఞానం లేకుండా, బురద పంధుల్లా బ్రతుకుతూ యితరుల మాన ప్రాణాలని దోచుకొనే బ్లాక్ మార్కెట్టే గొప్పదేమో?

అప్పుడప్పుడు కృష్ణ యిలానే అనుకొంటూండేవాడు: ఆ ఉద్యోగం వొదిలి తనూ ఓ చిన్న వ్యాపారం పెడితే? మెల్ల మెల్లగా తనూ ధనవంతుడై, సమాజంలో పేరు ప్రతిష్ఠలు సంపాయించుకోగలడుగా? వెంటనే నిస్పృహ: ఛా! యిలాంటి గాలిమేడలవల్ల ప్రయోజనం ఏవిఁటని.

గతాన్నంతనీ జ్ఞప్తికి తెచ్చుకుని, భూతానికి భవిష్యత్తుకి సంబంధం ఎలావుంటుందో అని ఆలోచించుకొంటూ వచ్చేస్తున్నాడు. ఇంతలో భుజం మీద ఎవరిదో చెయ్యి బరువుగా పడేసరికి పక్కకి తల తిప్పిచూశాడు. క్షణం పాటు ఆ వ్యక్తిని గుర్తుపట్టలేక గుడ్లప్పగించి వూరుకొన్నాడు.

"అదేవిట్రా, కృష్ణా, అలా వింతగా చూస్తావ్, నేనే రమణని రా"

కృష్ణ ఆ పవాలు పట్టినట్టున్నాడు, చిరునవ్వు నవ్వాడు. "గుర్తుపట్టలేకపోయాను. సుమా, చాలా మారిపోయావ్... ఐతే యిప్పుడు గూడా యింకా బిజినెస్సే చేస్తున్నావా?"

"ఆఁ అలాంటిదే మరొకటి చేస్తున్నాను గాని, నువ్వేం పూర్తిగా చిక్కిపోయావ్? కళ్లు గుంటలు పడ్డాయ్-ఏం యిప్పుడు మళ్లా పిల్లలా?"

"ఆఁ, ఒక్కడున్నాడు ప్రస్తుతానికి. పెద్దవాడు పోవడం నీకు తెలుసుగా...సరె ఆ మాటకేం గాని, నువ్వింక ఎంతకాలమిలా మాకు పార్టీ చెయ్యకుండా తప్పించుక తిరుగుతావ్?"

"ఇక తప్పించుక తిరిగినా లాభం లేదురా బాబు-వచ్చే ఏడాది నిశ్చయమైపోయింది"

"ఏం-మళ్లా మరో ఏడాదికి వాయిదా వేశావేం?"

"వధువు బి ఏ. చదువుతోంది. అది పూర్తయితే గాని నేను చేసుకోనన్నాను. వాళ్ళు ఆర్థికంగా చాల బీదవాళ్ళు గాబట్టి యిక ఆ చదువుల మాట కట్టిపెట్టి ఎలాగో లాగున ఆపిల్లని వొదిలించుకోవాలని చూస్తున్నారు. కాని నా ప్రోత్సాహంతో మరి వాళ్ళు ఏమనుకొన్నారో కూతుర్ని యింకా చదివించాలనే నిశ్చయించుకొన్నారట...సరేరా, రేపు మళ్లా కలుసుకొందాం. వస్తా" రమణరావు వెళ్ళిపోబోయాడు.

"ఇంతవరకు వచ్చి మా యిల్లు చూడకుండా వెళ్ళిపోతావా? రారా...కాస్త ఆ వాతావరణాలని పరీక్షిస్తే నీలాంటి ధనవంతులకి సామాన్య తరగతి ప్రజల జీవితాలు తెలుస్తాయి"

రమణరావు చిరునవ్వు నవ్వాడు. "ఇప్పుడంటె నాలుగు డబ్బులు కూడాయిగాని, మొట్టమొదట నేనూ నీలాంటి సామాన్యుణ్ణని మరచిపోయావేవిఁట్రా?"

కృష్ణ గూడ నవ్వి స్నేహితుని భుజం తట్టాడు.

"నాలుగు డబ్బులు చేతిలో నాట్యమాడుతుంటె, మనిషిగూడా దానికి తగ్గట్టే తాళం వేస్తుంటాడురా రమణ. వెనక అనుభవించిన ప్రతీ అంశాన్ని యిట్టే మరచిపోతాడు"

"నువ్వు చెప్పిన సుభాషితం నిజమే. కాని మానవ నైజమంత ఒకే విధంగా వుండదు తెలుసా?"

కృష్ణ నవ్వి స్నేహితుని చెయ్యపట్టుకొని నడక సాగించాడు.

దార్లో తన చరిత్రంతా రమణరావు చెప్పాడు.

తండ్రిపోయిన తర్వాత ఇంటి బాధ్యతంతా తన మీద పడింది. ఇంతవరకూ చేస్తున్న వ్యాపారాన్ని క్రితం ఏడాది ఆపేసి, వున్న డబ్బంతటితో విశాఖజిల్లాలో ఓ చిన్న పంచదార ఫ్యాక్టరీ కట్టించాడు. అందులో మొత్తం వందమంది పని చేస్తారు. కూలీల వేతనాల్లో చాల శ్రద్ధ తీసుకొన్నాడు. గరిష్ఠ కనిష్ఠ వేతనాలకి ఆట్టే తేడా లేదు. ప్రత్యేకం వాళ్ళకోసం ఓ డాక్టరు. అన్నిటికంటె ముఖ్యమైంది: ఫ్యాక్టరీ ఉత్పత్తి మీద వచ్చిన లాభాల్లో కూలీలకు గూడా వాటా వుంది. దీనివల్ల తనకీ వాళ్ళకీ మధ్య అంత గొప్ప దూరం

ఏమీ లేకపోయింది. కూలీ జనానికి తన మీద భక్తి గూడ ఏర్పడింది.

ఈ చరిత్రంతా విన్న తర్వాత మరి కృష్ణ మాట్లాడ్డానికి ఎలాంటి ప్రయత్నమూ చేయలేదు. ఇంతలో యిల్లు వచ్చింది.

వాకిట్లో శబ్దం విని పరుపు మీద పడుకొని పేపరు చదువుకొంటున్న శాంత గభుక్కున లేచి లోపలికి రాబోయింది. ఇంతలో వాళ్ళిద్దరు లోపలికి వచ్చేశారు. ఆ అపరిచితుణ్ణి చూసి శాంత ఛప్పున తిరిగి లోపలికి వెళ్ళిపోయింది. రమణరావు వచ్చి కుర్చీలో కూచొన్నాడు. కృష్ణ షర్టు విప్పుతూ ప్రారంభించాడు:

"ఇదుగో అంతా కలిసి యిదే యిల్లు. ఈ గది లోపల చిన్న గది, వంట వసారా— ఇంతే. దీనికే అద్దె యిరవై."

రమణరావు నవ్వుకొంటూ గదినంతనీ ఒకసారి కలియ చూశాడు.

"పోనీ అద్దె పోతే పోయిందిగాని..." అంటూ అటు గుమ్మం కేసి ఒక కొంటె చూపు విసిరి చిరునవ్వు నవ్వుతో "ఆ దూరాన అగుపిస్తున్న కృష్ణ, కొండలు మీకు నిత్యజవ్వనాన్ని యిస్తాయికదూ" అన్నాడు.

"ఆఁ ఆఁ, ప్రకృతిని ప్రేమిస్తూ కూచొన్నట్టయితే పొద్దుపోయినట్టే." అంటూ కృష్ణ లోపలికి వెళ్ళాడు.

అవతలగదిలో వున్న శాంత, భర్త లోపలికి రాగానే: "ఎవరాయన?" అంది.

"చిన్ననాటి స్నేహితుడు, రమణరావని. నాతో బాటే ఇంటర్ నించి బియ్యేవరకు చదివాడు. ప్రస్తుతం విశాఖపట్నానికి మకాం మార్చేశాడు—మొదట్లో యిక్కడే. వున్నప్పటికీ ఇక్కడ వాళ్ళ పెద్దక్క వుంది. ఆవిణ్ణి చూడ్డానికి వచ్చాడట...సరే గాని వాడికి 'టీ' చెయ్యాలి — ఏమంటావ్?"

"నేనేమంటాను–మీరు పాలు తెస్తేసరి"

"సరి సరి, హోటల్కి వెళ్ళి అది తీసుకొచ్చే బదులు, ఆ కాఫిని అక్కడే నోట్లో పోసేసుకొంటె నయం"

"చాల మంచిమాటే చెప్పారు. అదే నేవిఁటి మర్యాద?"

"మరేం చెయ్యాలి?"

"పోనీ వుండండి, నేనే ఎవరినైనా అడిగి తెస్తాను." శాంత వెనక్కి తిరిగింది.

"పోనీలే శాంతా, నీకా శ్రమెందుకు– వాడికి అసలు సంగతి చెప్పేస్తే వొదిలిపోతుంది"

"ఏమని?"

"అరే భాయ్, మేం డబ్బులేక టీ అలవాట్లు తప్పించుకొన్నామని."

"అయ్యయ్యొ! ఏవిఁటండి మీరు మరీ యిదిగా మాటాడుతారు!"

"ఫర్వాలేదు, వాడికలాంటివి లేవులే"

శాంత ఆటంక పరుస్తున్నా లెక్క చేయకండా కృష్ణ స్నేహితునితో ఈ మాటలు నవ్వుకొంటూ చెప్పేశాడు. పైగా శాంత ఈ విధంగా అంటున్నట్టుగూడ అనేశాడు. చాటుగా వున్నప్పటికీ శాంత సిగ్గుతో చచ్చిపోయింది. రమణరావు చిరునవ్వుతో అవతలగదిలో వున్న శాంత నుద్దేశించి.

"వీడి మాటలు నాకేం కొత్తవి కాదు లేమ్మా. చిన్నతనం నించి వీడి మనస్తత్వం కుండ పగలగొట్టినట్టు ముఖంమీద అనుకొన్న మాటని అనెయ్యడమే" అన్నాడు గట్టిగా.

ఈ మాటలకి శాంత చిరునవ్వు నవ్వుకొన్నప్పటికీ మనస్సులో "చాలా గొప్పపనే! ఇదే నేవిఁటి మర్యాదంటె? ఎంత స్నేహితుడైతే మట్టుకి అంత కట్టె విరచినట్టు మాటాడుతాడా?" అనుకొంది కోపంగా.

స్నేహితులిద్దరూ మళ్లా బయటకు వెళ్ళిపోయారు.

ఆ రాత్రి శాంత కెందుకో భోజనం సహించలేదు. జ్వరం తగలుతుందేమో ననుకొంది. ఎనిమిదయేసరికి వళ్లు కాస్తజోగింది. అత్తగారితో చెప్పి పాపాయిని పక్కలో వేసుకుని అందరికంటె ముందుగా నిద్రపోయింది.

తెల్లవారిన తర్వాత శాంత జ్వరం పూర్తిగా దిగిపోయింది. కాని పక్కలో వున్న పాపాయి మాత్రం తీవ్రమైన జ్వరంతో వణికి పోతున్నాడు. శాంతకి కంగారు పుట్టింది. వాణ్ణి ఛప్పున ఎత్తుకొని భయంతో గాఢంగా కౌగిలించుకొంది. ముఖం లోకి చూసింది. బాగా పాలిపోయింది. భయంతో గబగబ లోపలికి అత్త దగ్గరకు తీసుకవెళ్ళింది.

"ఏవిఁటి, ఏవిఁటి శాంతా?" అంది అత్త కంగారు పడుతూ.

"చూడండత్తయ్యా, బాబు ఎలా వున్నాడో నా కెందుకో భయమేస్తోంది. ఆయనతో చెప్పి త్వరగా డాక్టర్ని తీసుక రమ్మనమనండి"

గొడవవిని కృష్ణ వచ్చాడు. ఈ దృశ్యాన్ని చూడగానే అంతా అర్థమైంది. ఇంతక ముందు ఒక దెబ్బతిని వున్నాడు. తన ఉపేక్షవల్లే పెద్దవాడు పోయాడు. ఇప్పుడు అలాగే ఉపేక్షిస్తే, ఇది మరింత ముదిరిపోతుంది. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకోవడంలో లాభంలేదు. గబగబా డాక్టరు దగ్గరకి పరుగెత్తాడు.

తిరిగి డాక్టరుతో వచ్చే సరికి పిల్లాడికి అంత జ్వరం వున్నట్టు కనిపించలేదు. డాక్టరు పిల్లాణ్ణి పరీక్షించి, కొద్దిగా జ్వరం అని ఏదో రెండు మాత్రలిచ్చాడు. సాయంకాలానికి తగ్గకపోతే ఇక జక్షనిస్తానన్నాడు.

ఇంజక్షను మాట వినేసరికి శాంత గుండెల్లో రాయిపడింది. ప్రతి చిన్న జ్వరానికి పిల్లలకి గూడా ఇంజక్షనెందుకు? అన్నిటికీ ఒకటే మంత్రమా? దేని కేది యిస్తారో తెలీదు. నీళ్లనే మందులని యిచ్చినా నమ్మవలసిందే. శాంత ఈ బూటకాల మందులు వద్దని హఠం చేసింది. కృష్ణ చాల వరకు చెప్పి చూశాడు. నమ్మకం మీదే లోకం

వస్తుంది కాంతా-అన్నాడు. కాని కాంత మాత్రం ఈ ఇంజక్షన్లకి ఒప్పుకోంది కాదు.

సాయంకాలం పిల్లాడు చలాకీగా వున్నాడు. డాక్టరు ఎందుకైనా మంచిదని ఇంజక్షను యిస్తానన్నాడు. కాని యీసారి తల్లి గూడా వద్దని పట్టుపట్టింది. అదేమందు యిచ్చి డాక్టరు వెళ్ళిపోయాడు.

తెల్లవారేసరికి జ్వరం పూర్తిగా తగ్గిపోతుందనుకొన్నారు. కాని పిల్లాడి శరీరం మీద అక్కడక్కడ చిన్న చిన్న పొక్కులు కనిపించాయి. మధ్యాహ్నానికి మరింత ఎక్కువయ్యాయి. డాక్టరు వచ్చి అది మశూచి అని ధృవపరచి వెళ్ళిపోయాడు.

ఈ జబ్బుకి మందులు మాకులు వేస్తే పిల్లాడు తమకిక దక్కడనే మూఢనమ్మకం సుందరమ్మకుంది. కృష్ణ ఎంతో నచ్చచెప్పాడు. కాని వినిపించుకోలేదు. కాంత ఎటూ చెప్పలేక పోయింది. ఆ కొడుకుని చూసుకొంటూ తిండి గూడా మానేసింది.

రెండు రోజులు గడచేసరికి పిల్లాడి శరీరం మీద సూదిమోపేంత స్థలమన్నా లేకండా అంతా యినపగొడుగు. పిల్లాడు బాధపడలేక కిరకిర్లాడి పోయేవాడు. వాడి అవస్థ చూడలేక కాంత కుమిలిపోయేది. రాత్రీ, పగలూ యిదే సేవ. వాడొకవేళ బ్రతికి బయటపడ్డా యింతక ముందున్నంత ఆకర్షణ వాడిలో వుండదు. ముద్దొచ్చే బుగ్గలు, శరీరచ్ఛాయ, ఆకృతి అంతా మారిపోతుంది-తలచుకొనేసరికి కాంత గుండెల్లో శూలాలు పొడిచేవి.

నాలుగోనాడు రాత్రి యింట్లో మరింత గాభరా చేసింది. మంచం మీద పిల్లాణ్ణి చూస్తూ కూర్చున్నారంతా. కాంత ఎంత నిలదొక్కుకొన్నా వచ్చి పడిపోతున్న ఏడుపుని ఆపుకోలేక పోతోంది. కృష్ణకి పిల్లాడు బ్రతుకుతాడనే ఆశలేదు. సుందరమ్మ విసురుతూ కూచొంది.

రాత్రి ఒంటిగంటకి అందరికీ చిన్న నిద్రపట్టింది. ముసలాయన బయట పడక కుర్చీలో వాలిపోయాడు. కృష్ణ గోడకి అంటిపెట్టుకుని కళ్లు మూసుకొన్నాడు. మెలుకవగా వున్నదల్లా కాంత ఒక్కర్తే. ఇల కోళ్ల చప్పుడు తప్ప అంతా నిశ్శబ్దం. పిల్లాడు ఉలుక్కుపడి ఒక్కసారే 'మా' అని అరిచాడు. అదిరిపోయి అందరూ చుట్టూ మూగేసరికల్లా పిల్లాడు నిలువునా యింతెత్తున లేచి విరుచుక పడిపోయాడు. అంతే! తన కళ్లతో ఈ దృశ్యాన్ని చూసిన కాంత భయంతో పిచ్చిగా అరచి పిల్లాడి మీద పడిపోయింది. క్షణంలో గదిలో యిల కోళ్ల ఈలలు ఆగి విషాద శబ్దాలు రంయ్ మన్నాయి.

* * *

పాపాయి పోయిన దగ్గరనుంచి కాంతలో చాల మార్పులు కలిగాయి. భోంచెయ్యదు; మాటాడదు, మౌనంగా కూచున్న దగ్గరే వుండిపోతుంది. ఎంతోమంది నచ్చచెప్ప జూశారు. లాభంలేక పోయింది. 'జరిగిపోయినవన్నీ జ్ఞాపకం తెచ్చుకొని కుమిలిపోతుంటె, పోయిన ప్రాణం తిరిగి వొస్తుందా' అన్నారు. ఇవి మరింత కలవర పెట్టడానికే వుపయోగపడ్డాయి గాని వూరడించడానికి ఏ మాత్రం వుపకరించలేదు.

కృష్ణకి కాంత పరిస్థితి చాల ఆందోళనని కలిగించింది. వెంటనే కాకినాడకి మామగారిని అర్జంటుగా రమ్మంటూ ఉత్తరం రాశాడు. మర్నాటికల్లా కాంతారావుగారు చిన్న కొడుకుని వెంటబెట్టుకొని వచ్చారు.

చిన్న తమ్ముడంటె కాంతకెంతో ప్రేమ. తనకి పెళ్లయినపుడు వాడికి ఏడేళ్లు. ఆ వయస్సులో వాడికి పెళ్లంటె ఏమిటో అర్థంగాక ఒకరోజున అక్కయ్యని అడిగేడు: 'పెళ్లంటె ఏమిటే' అని. ఆమాటలు విని తనకి సిగ్గు, సిగ్గుతో బాటు కోపం గూడ వచ్చింది. పళ్లు బిగించి కోపాన్ని నటిస్తూ 'ఛా! వెంకి భడవా, అలాంటి మాటలు అడగొచ్చా?" అంది. వాడుముఖం ముడుచుకొన్నాడు సిగ్గుతో. కాంతకి వాడి అమాయకత్వం జాలిని కలిగించింది. దగ్గరికి తీసుకొని ముద్దుపెట్టుకొంటూ ఆ మాట మరిపించడానికి చిన్న పాట పాడింది. తాత్కాలికంగా వాడు ఆ మాటని మరచిపోయాడే గాని, పెళ్లంటె అక్కయ్య శాశ్వతంగా ఆ యిల్లు విడిచి అత్తవారింటికి వెళ్ళిపోతుందని, ఆమె బండెక్కిన వరకు తెలుసుకోలేకపోయాడు. ఇక తెలుసుకొన్నాడు, ఆమెని విడిచిపెట్టాడు కాదు. శత పోరు పెట్టాడు; తనూ అక్కతోబాటు వెళ్ళిపోతానని. కాంతకి కళ్లనీళ్లు తిరిగాయి. తల్లితండ్రి వాణ్ణి బుజ్జగించి మెల్లగా ఊరడించారు. కాని ప్రతీపండక్కి వస్తూ, తిరిగి వెళ్ళిపోయేటప్పుడు కాంత మెడని చుట్టేసి 'మళ్లా ఎప్పుడొస్తావక్కా?' అని ఏడ్చేవాడు. తిరిగి రావడానికి ఏడాదులు గడవాలా ఏమైనా? తెలుగు పంచాంగంలో నెలకో పండగైతే? ఇదే కాంత సమాధానం. వాడు ఎలానో దుఃఖాన్ని దిగమింగుకొని వెళ్ళిపోయే అక్కయ్యకు వీడ్కోలు యిచ్చేవాడు. కాని ఈ మధ్య సంక్రాంతికి వచ్చిన కాంత ఉగాదికి రాలేదు. ఎదురు చూసిన రాము నిరాశతో కూలిపోయాడు. ఇంతలోనే ఈ సంఘటన. నాలుగు నెలల తర్వాత తిరిగి తన పుట్టింటివాళ్ళని చూసింది. అందులో పిల్లాడుపోయి పుట్టెడు దుఃఖంలో వుంది. తమ్ముణ్ణి చూడగానే మరి ఆ శక్తి ఎక్కణ్ణించి వచ్చిందో అమాంతంగా లేచి వాణ్ణి పట్టుకొని ఏడ్చేసింది.

పరిస్థితులన్నీ తెలుసుకొని కాంతారావుగారు కొన్ని రోజులపాటు కూతుర్ని తనతో బాటు తీసుకవెడతానన్నారు. కృష్ణ సమ్మతించాడు. అత్తమామలు సరే అన్నారు. మర్నాడే తిరుగు ప్రయాణం నిశ్చయమైంది.

పుట్టింట్లో గూడ కాంత మొదట రెండు రోజులూ దిగాలుగా వుండేది. స్నేహితు

రాండ్రు సహపాఠీలు వచ్చి పలకరించినా ఏదో మగతగా జవాబులిచ్చేది. చంటి పిల్లల్ని మాత్రం దగ్గరగా తీసుకొని ఆడించేది.

ఆ కిటుకుని కనిపెట్టిన తల్లి కూతుర్ని నవ్వించడం కోసం పక్కింటి ప్లీడరుగారి చిన్నపిల్లాణ్ణి తీసుకొచ్చి శాంత దగ్గర మెల్లగా అలవాటు చేసింది. సాయంకాలం అయ్యేసరికి ఎలాగూ రాము బడినించి తిరిగి వచ్చేసేవాడు. వీళ్ళందర్నీ డాబా మీదకి తీసుకపోయి కబుర్లు చెప్పేది.

పది రోజు లయ్యేసరికి శాంత తిరిగి మామూలుగా తిరగడం మొదలు పెట్టింది. ఆరోగ్యం గూడ బాగయింది. మెల్లగా సాయంకాల మయ్యేసరికి ముస్తాబై స్నేహితురాండ్ర దగ్గరకి వెళ్ళేది.

మరోవారం దినాలైన తర్వాత తల్లి స్వయంగా బయలుదేరి కూతుర్ని బెజవాడ దిగబెట్టి అక్కడ నాలుగైదు రోజులు వుండి తిరిగి వచ్చేసింది. శాంతలో పూర్తి మార్పు కలిగింది. ఫర్వాలేదని అందరు సంతోషించారు.

కృష్ణకి ఎప్పటినించో మనస్సులో ఒక కోర్కె వుంది. ఎలాగైనా ఏ విధంగానైనా డబ్బు మిగిలించి శాంతకి చిన్న గొలుసు చేయించి ఆమెకి తెలీకండా అకస్మాత్తుగా ఆమె మెళ్ళోవేసి దిగ్భ్రమ పరచాలని. ఉపాయాలు ఆలోచించాడు. తన యింటి బడ్జెట్టులో ఏ ఖర్చును తగ్గించాలో పరీక్షించాడు. చివరికి డబ్బంతా తన చేతిలో వుంచుకొని కావలసిన ఖర్చంతా తనే చెయ్యాలని నిశ్చయించుకొన్నాడు. జీతం అందగానే యింటద్దె చెల్లించి మిగతాది జాగ్రత్తగా ఖర్చు చేశాడు. పాపం ఖర్చు మాత్రం చాలా జాగ్రత్తగానే చేశాడు—కాని జీతమందిన రెండువారాల్లోనే జేబీలు ఖాళీ ఐపోయాయి. ఎలా ఐపోయిందో కిటుకు తెలీలేదు. లాభంలేక ఏం ఎరగనట్టు యింటి బాధ్యతంతా తిరిగి ఆడ వాళ్ళకే అప్ప జెప్పేశాడు-చివరికి శాంత వెక్కిరింపుల్ని గూడ నచ్చినట్టు సహిస్తూ.

శనివారంనాడు శాంత తులసి పూజ చేయడానికని తెల్లవారే లేచి కృష్ణలో స్నానం చేసి యింటి కొచ్చింది. పూజకి కావలసిన సామగ్రి కొనడానికి భర్తని డబ్బడిగింది. కృష్ణ జేబులో డబ్బులేదు. తల్లిని అడగమన్నాడు. శాంతకి యింట్లో పరిస్థితులు అంతగా తెలీవు. ఆ నెల ఆఖరి రోజది; మర్నాటికిగాని కృష్ణకి జీతాలు అందవు. ఈ విషయం తెలియక శాంత చిన్నగా వెళ్ళి అత్తగారిని పూజ గురించి డబ్బడిగింది. సుందరమ్మ మాటాడకండా ఒక రూపాయి యిచ్చింది. కాని శాంతకి తెలీదు. ఆ రూపాయే ఆ నాటి భత్యమని. పూజ చేసిన పర్యవసానంగా ఆ రాత్రి ఆ యింట్లో ఆ రెండు ముసలి జీవాలు పస్తులతో పడుకున్నాయి.

అత్త మామలవి చాల లోతు గుండెలు. ఈ పస్తులు గురించి కృష్ణకిగాని శాంతకిగాని తెలియనివ్వలేదు. ఐనా ఈ విషయాన్ని కృష్ణ ఎలానో పసి కట్టేశాడు. ఏం చేస్తాడు? మరచిపోడానికి ప్రయత్నించాడు.

మరొకరోజు శాంతకి బొమ్మల కొలువు పెట్టాలని బుద్ధి పుట్టింది. మహా ఐతే పది

రూపాయలుకంటె ఎక్కువ ఖర్చు కాదని అంచనా వేసుకొంది. తండ్రి పంపించిన పదితోనూ అన్నీ సరిపుచ్చుకోవాలని కొలువుకి సిద్ధపడింది. ఈ హంగామా అంతా చూసి కృష్ణ శాంత పక్కకి వచ్చి ఆమె వేపు చూడకండా బొమ్మల గుంపులోకి దృష్టిని పోనిస్తూ అన్నాడు మెల్లగా.

"ఈ కొలువు చెయ్యకపోతే ఏమన్నా నష్టమా శాంతా?"

శాంతకి ప్రశ్న అర్థం కాలేదు. తన మామూలు సహజ ధోరణిలో చిరునవ్వు నవ్వుతూ "ఏం?" అంది.

కృష్ణ తడబడ్డాడు. తల అడ్డంగా తిప్పుతూ దృష్టిని తప్పించుకోడానికి ప్రయత్నం చేశాడు. కాని శాంత ముఖంలోకి చూడకండా వుండలేక పోయాడు. చూసిన తర్వాత మాటలు రాలేదు. "ఏం... ఏం... లేదు... స... రే.. స.. రే" అన్నాడు చివరికి—ఆ ఖర్చు పెట్టేది ఆమె తండ్రి పంపిన సొమ్మని తిరిగి బలవంతంగా జ్ఞప్తికి తెచ్చుకొంటూ.

తన దగ్గర అతను ఏదో దాస్తున్నాడని శాంత అనుమానించింది. ఎదురుగా వచ్చి నిలబడి ఒకసారి మనిషిని పరీక్షగా చూసింది. ఆ వాలకం ఎందుకో ఆమెని భయపెట్టింది. దిగజారి పోతున్న స్వరంతో అడిగింది మెల్లగా.

"అలా అంటున్నారేం? ఎందుకలా అంటున్నారు?"

స్వరంలో స్ఫురించిన దీనత్వం కృష్ణని మూగగా వుండనివ్వలేదు.

"శాంతా!... నిన్ను ఆటంక పరచను, కాని డబ్బులేనపుడు యిలాంటివన్నీ మనకెందుకు? పూజలూ పునస్కారాలూ అంటూ రాళ్లకి రప్పలకీ ధూపదీప నైవేద్యాలు సమర్పిస్తే మన స్థితి మరింత కిందకి దిగజారి పోతుందిగాని, దేవుళ్లు దయతలచి మనకి మంత్రించి పరమాన్నాలని యివ్వరు, మన స్థితిని మార్చరు..."

అప్పటికీ శాంతకి, కృష్ణ మనస్సులో మోగుతున్న ఈ ధనస్సేవిటో పూర్తిగా అర్థం కాలేదు. కాసేపు వూరుకొన్న తర్వాత తిరిగి కృష్ణ అన్నాడు:

"ఒక మాట చెబుతాను మనస్సు కష్టపెట్టుకోకు శాంతా ... మొన్న నువ్వు పూజకి తీసుకొన్న రూపాయి జ్ఞాపకముంది కదూ? ఆ వాళ మా అమ్మ దగ్గర ఆ ఒక్క రూపాయి తప్పించి మరేం లేదు. ఇంట్లో వున్న కాసిని బియ్యం మనకి వండి వాళ్ళిద్దరు పస్తు పడుకున్నారు"

శాంత నిర్ఘాంతపోయి కృష్ణకేసి చూస్తూ వుండిపోయింది. కృష్ణ మరిక అక్కడ నిలవలేదు, బయటికి వెళ్ళిపోయాడు.

అది మొదలు—శాంత ప్రతీ చిన్న విషయంలోను భయపడుతూనేవుంది. స్నానం కోసం వేడినీళ్లు పెట్టుకొంటె కట్టెలు తరిగిపోతవని భీతి; ముందుగా భోంచెయ్యడానికి వెనకనున్న వాళ్ళకి మిగులుతుందో లేదో అని భయం. నూనె రాచుకోడానికి బెంగ. నోరు విడిచి భర్తని ఏదైనా పత్రిక కొని తీసుకరమ్మని చెప్పడానికి దిగులు—చివరికి చాకలికి బట్టలు వెయ్యడం దగ్గర నించి, సినిమాలకి వెళ్ళాలనే వూహా తట్టే వరకు-ప్రతీ విషయంలో ఆమె దృష్టి బెదురుతూనే వుండేది. ఈ భయం చివరికి అలవాటుగా మారిపోయింది.

పర్యవసానంగా ఆరోగ్యం క్షీణించ మొదలు పెట్టింది. చూస్తుండగానే తీతిక పుల్ల ఐపోయింది. నోటికి అన్నం సయించదు, ముచ్చటగా ముస్తాబవదు. ఈ వాలకాన్ని చూసి మొట్టమొదట సుందరమ్మ ఏదో వూహాగానం చేసింది: తను త్వరలోనే మనమణ్ణి ఎత్తుకోగలనని సంబరపడింది. కాని త్వరలోనే తన వూహకి అది వ్యతిరేకమని తెలిసిపోయింధి. తర్వాత కొడుకుని ఎన్నోసార్లు హెచ్చరించింది. చివరికి ఒక రోజు విసుగెత్తి కొడుకు భోంచేస్తున్నపుడు:

"ఆ ఉన్న కాస్త ఆరోగ్యం పూర్తిగా యిదైపోకముందే ఏ ఓవల్టినో, ఏ టానిక్కో యిస్తే ఎంత బావుంటుంది?... నీకు చెప్ప చెప్ప నా నోరు పడిపోయింది. పోనీ శాంతన్నా యిలాగని గట్టిగా చెబితే తెచ్చేవాడివేమో. కాని అది మంటిబుక్కడం—ఊఁ అంటే ఊఁ. ఆఁ అంటె ఆఁయే! నువ్వు ఆఫీసుకి వెళ్ళేటప్పుడు ఒక సారి గుర్తుకి తెమ్మని యిన్నిసార్లు చెప్పానా? ఊహుఁ! 'ఆఁ ఆమాత్రం జ్ఞాపకంవుండదా,' అంటుంది. నువ్వు చూస్తే రోజు రోజుకీ పరగడుపు" అంది.

తల్లి మాటల్ని శాంతంగా విని కృష్ణ మెల్లగా అన్నాడు: "చేతిలో డబ్బుండొద్దమ్మా? అనగానే పెళ్లా?" అన్నాడు.

"సరే అది కాస్తా ముదిరిన తర్వాత ఎలా చేసుకొంటావో చేసుకో" అంటూ సుందరమ్మ లేచి లోపలికి వెళ్ళిపోయింది.

కృష్ణ ఛప్పున తలెత్తి చూశాడు. తల్లి కోపంగా వెళ్ళిపోయింది గాని, శాంత మాత్రం తలుపు పక్కనే అంటిపెట్టుకొని వుంది. దృష్టి ఆమె చుట్టూ పరిభ్రమించింది. రోజూ చూస్తున్న శాంతే. కాని ఈవాళ కృష్ణ దృష్టికామె కొత్త వ్యక్తిలా కనిపించింది. ఈ వ్యక్తికి మూడేళ్ల క్రితం శాంతకి అసలు పోలికే లేదు. ఆ స్థితిలో ఆమెని చూసి మరిక కృష్ణకి అన్నం సహించలేదు. లేచి చేతులు కడుక్కొని వెళ్ళిపోయాడు.

భర్త ప్రవర్తన శాంతకి చాల ఆశ్చర్యాన్ని కలిగించింది. అతని వెనకనే వెళ్ళింది.

"ఏం భోం చెయ్యకండా లేచిపోయారు?"

"కడుపు నిండి పోయింది"

కాసేపటివరకు తన వెనకనించి ఎలాంటి సమాధానం రాకపోవడంతో అనుమానం వేసి కృష్ణ వెనక్కి తిరిగాడు. శాంత అక్కడే నిలబడి వుంది. కళ్లల్లో నీళ్లు సుళ్లు తిరుగుతున్నాయి.

"ఏడుస్తున్నావా శాంతా?"

శాంత కంగారుగా కళ్లు తుడుచుకొని అతని చేతికందకండా వెనక్కి తిరిగి పోయింది.

ఆ రాత్రంతా కృష్ణకి నిద్ర పట్టలేదు. కళ్లు మూసుకొనేప్పుడల్లా శాంతే ప్రత్యక్షమయ్యేది. ఆమె అలా కృశించిపోతూ వుండడానికి తనే కారణమేమో! తను గూడ కాదు-తనకి తెలియని ఏదో దురదృష్టం, తను గూడా పెద్ద పెద్ద ఆఫీసర్లలాగే ఎనిమిది గంటలూ పని చేస్తున్నా తన కాలానికి డబ్బై, వాళ్ళ కాలానికి లెక్కకట్టలేని విలువ! ఏ న్యాయసూత్రాలో, ఏ శిలాశాసనాలో నిర్దయగా తనకి, తనకుటుంబానికి, తన సంసారానికి ఒక దుర్భర దారిద్ర్యాన్ని అంటగట్టి, కాలంతో బాటు, మరో నికృష్ట నీచస్థితికి బరబరా అధఃపాతాళానికి లాక్కుపోతున్నాయి.

ఇలాంటి పరిస్థితుల్లో శాంతకి నిజంగా జబ్బు చేసి మంచం పట్టినట్టయితే తను చేయగలిగింది ఆమె పీకనులిమి చంపెయ్యడమే. అంతకంటె గొప్ప 'ఉద్ధరణ' తనకేం చేతనవుతుంది?...

తెల్లవారింది. ఏమైనాసరే శాంతకోసం కొన్ని బలమైన టానిక్కులు తీసుకరావాలని నిశ్చయించుకొన్నాడు. రమణరావుని అడిగి ఇరవై తీసుకొంటె-అవి తీర్చేమాట తర్వాత (అసలు వాడిచ్చేది ఎప్పుడూ అప్పుగా యివ్వడు.)—శాంతిని తిరిగి మనిషిగా చెయ్యొచ్చు.

ఇదే తలంపుతో ఆఫీసుకి వెళ్ళేముందు రమణరావు అక్కగారింటికి వెళ్ళాడు కృష్ణ. కాని అతను రెండు రోజులక్రితమే వెళ్ళిపోయాడని తెలుసుకొని శిలై పోయాడు. దరిద్రుడు కాలు కదిపితే వడగళ్ల వాన ఎదురౌతుంది. ఇక తనకి అప్పిచ్చేవాళ్ళెవరు?... ఇవ్వగలరని ఆశించిన కొద్దిమంది తలలుఅడ్డంగాతిప్పారుబాధపడుతూ. చివరికి తన దృష్టి పథంలో పడినవారు ఒక్క మేనేజరే.

(ఇంకావుంది)

డబ్బు – డబ్బు – డబ్బు

రచన:

“వల్లభ్”

బరువు భారంతో క్రుంగిపోతూ రైలుబండి ‘భుయ్’మని ఒక నిట్టూర్పు విడిచి బయలుదేరింది. పెట్టుబడిదారీ సమాజంలో కష్టనష్టాలకు గురయి హీన స్థితిలో వున్న మానవుడు పురోగమనం సాగించినట్టే బండి ప్రయాణం సాగిస్తోంది. అలసి సొలసి వున్నప్పటికీ ముందుకు సాగుతోందంటే తన శక్తి మీద దానికెంత విశ్వాసం వుందంటారు? ప్రగాఢ విశ్వాసం! గమ్యస్థానానికి చేరుకోగలనని, అందాక తనకు వాస్తవంగా శాంతి విశ్రాంతి లేదని తెలుసు. అందుకే క్రుంగిపోతూ కూడ ప్రయాణం సాగిస్తోంది; మందగమనంతో.

బండి బయలుదేరిన తరువాత రాము మనస్సు కుదుట పడిందని మనము అనుకోవడమే గాని అందులో సత్యం ఏమీ లేదు. రాము మనస్సు పరుగిడుతోంది. వడిగా, వడివడిగా పరుగిడుతోంది. అత్తవారింటి దగ్గరనుండి తన భార్యకు జబ్బుగా వుందని, అతి త్వరగా రావాలసిందని మొన్న టెలిగ్రామ్ వస్తే తాను నేడు వెళ్తున్నాడు. కారణం, అతని దగ్గర డబ్బులేదు. ఎంతోగాదు. చార్జీలకు కావాల్సిన ఐదు రూపాయలు కూడ లేవు. నిన్నల్లా—ఉదయం ఏడుగంటలకు లేచిన రాము సాయంత్రం 6 గంటల వరకు డబ్బుకోసం అన్వేషణ చేస్తూనే వున్నాడు. కనపడిన ప్రతివాడిని అడిగాడు. కాని ఫలితం దక్కలేదు. చివరకు పాపం సుబ్బారావు మాట దక్కించాడు.

అసలు సుబ్బారావు దగ్గర డబ్బు వుండదని లేదని కూడ రాముకు తెలుసు. తెలిసి కూడ అడిగాడు. సుబ్బారావు అతని దుస్థితిని చూచి ఎంతో బాధపడ్డాడు. పోనీ బాధపడి సానుభూతిగా ఒక నిట్టూర్పు విడిచి అందరిలా వూరుకున్నాడా? లేదు. ఏదోవిధంగా అటుతిరిగి యిటుతిరిగి అడగని వాళ్లందరిని అడిగి చివరకు ఐదురూపాయలు తెచ్చి యిచ్చాడు. తనకు నేడు సుబ్బారావులాంటి మిత్రుడు లేకపోతే ఏమయ్యేవాడు? యిప్పటికైనా బయలుదేరగలిగాడు...అదే పదివేలు!—అనుకుంటూ తనలో తానే సుబ్బారావుకు ధన్యవాదాలర్పించాడు.

రాము స్థితి చూచి ఎంత మంది సానుభూతిని ప్రకటించలేదు.—‘అరె! నా దగ్గర చిల్లుగవ్వైనా లేకుండా పోయిందేమోయి, నీవు అడిగేటప్పటికి’ అని ఒకడు–‘అసలు నా దగ్గర డబ్బులుంటే నీవు అడగాలటోయి.’ అని ఒకడు — ‘పాపం! భార్యకు జబ్బుచేస్తే వెళ్లలేక పోతున్నావేమోయి’ అని మరొకడు ఈ విధంగా తను అడిగిన ప్రతివాడు అంతో యింతో తనకు తోచినంత ఆర్థిక సహాయం చేయలేకపోయినా హార్దిక సహాయం మాత్రం చేశారు.

వాళ్లంతా రాముకి కావాల్సిన మిత్రులు. అతని చేతిలోని ఆర్టును చూచి ఎప్పుడూ పొగుడుతూనే వుంటారు. వారందరికి అతనంటే ఎంతో అభిమానం. ఎంతో గౌరవం. నేడు తనకు అవుసరమైన డబ్బు యివ్వలేదని వాళ్లను కాదని ఎట్లా అనగలడు? అసలు వాళ్లదగ్గర వుంటేగా, తనకు యివ్వటానికి? ప్రతివాడికి ఏపూట కాపూట ఒక గొప్ప పండుగలాగానే వుంది. ఆదాయం తక్కువ, ఖర్చు ఎక్కువ. తమను సర్దుకోవడమే కష్టమైపోతుంటే యితరులకు సహాయం చేయటం ఎలా సాధ్యమవుతుంది?

సంపాదన దృష్టితో చూస్తే రాము వాళ్లందరికంటే ఒక మెట్టుపైన వున్నాడని చెప్పాలి. అతడు మంచి ఆర్టిస్టు. అతను గీసిన బొమ్మలకు పత్రికల వాళ్లు తన్నుకుంటూ వుంటారు. వాటికి ఎంత రావటానికి అవకాశం వుంటే అంతరాబట్ట గలిగేవాడు.

కాని యీ మధ్య నాలుగు మాసాలనుండి ఒక చిల్లిగవ్వైనా సంపాదన లేకపోయింది. అతనిజీవితం ఒడుదుడుకుల్లోపడింది. పూట జరగటం మహాఘనమై పోతే! అందువల్లనే తన ఖర్చు తగ్గించుకోటానికి ఎంతో ప్రయత్నించాడు. కొంతవరకు సఫలుడయ్యాడు కూడాను. కాని బాధ బాధగానే వుండిపోయింది.

ఇంతలో అతని భార్య సరస్వతి ప్రసవించే రోజులు దగ్గరకు రావటంవల్ల కన్నవారింటికి వెళ్లింది. ఇది కొంత వరకు బాగానే వుందనుకున్నాడు. బరువు ఎంత తగ్గినా తగ్గటమే. ఎంత కాలానికి తగ్గినా తగ్గటమే! సృష్టి ప్రతికూలంలో కూడ అనుకూలం వుందనుకున్నాడు. అమెరికన్లు కొరియా యుద్ధంలో సాగించిన తిరోగమనంలో కూడ పురోగతి చూపించారని వచ్చిన వార్త అతనికి సబబుగా నేతోచింది. అందులో కూడ పురోగతివుందని అతను అనుకున్నాడు.

కాని భార్యకు జబ్బుగా వుంది త్వరగా బయల్దేరి రావాల్సిందని టెలిగ్రామ్ వచ్చినప్పుడు అతని గుండె ఒక్క క్షణం పాటు ఆగిపోయినట్టయింది. ఆ రాత్రంతా ఏమిటేమిటో కలలుకన్నాడు. ఎప్పుడు తెల్లవారుతుందా ఎప్పుడు వెళదామా అని ఆతురత తప్ప అతనికి డబ్బు సంగతి గుర్తుకు రాలేదు.

(46–వ పేజీ చూడండి)

భార్య తెలివిగలదైతే!

శ్రీ అక్కినేని గోపాలకృష్ణమూర్తి

బజారునుంచి వస్తుంటే సినిమాహాలు వద్ద రమణరావు కనుపించాడు. మొదటి మామూలు మాటలవ్వగానే సిగరెట్ పెట్టితీసి సిగరెట్టొకటివ్వబోయాను. అతను వద్దన్నాడు. నాకొక పెద్ద ఎలక్ట్రిక్ షాక్ కొట్టినట్లయింది. రమణరావంటే మాలోకెల్ల పెద్ద స్మోకర్. మాలో సగం పైగా అతని వద్దనుంచి నేర్చుకున్న వాళ్ళే. అందులో నేనూ ఒకణ్ణి. నా అనుమానం తీర్చుకునేందుకు మళ్ళీ అన్నాను "సిగరెట్"

"అక్కరలేదు" అన్నాడు.

"ఏం?" అన్నాను.

"మానేశాను"

ఇంకా దీన్ని పొడిగించటం యిష్టంలేక వూరుకున్నాను. రమణరావు యీ వూరు ట్రాన్స్‌ఫర్ అయ్యాడు, భార్యతో సహా రామానగరంలో వుంటున్నాడు. ఇదీ మా మిగిలిన సంభాషణ సారాంశము. మా సంభాషణాగమనంలో రమణరావు చాలా మారాడని కనిపెట్టాను.

తరువాత ఒకరోజున నేను భార్యాసమేతుడనై వాళ్ళింటికెళ్ళాను. కాఫీ తీసుకోగానే అలవాటు ప్రకారం సిగరెట్ వెలిగించాను. (రమణరావు చేత అక్కరలేదనిపించుకుని)

"ప్రక్కన కూర్చుని కూడా మొగుణ్ణి సిగరెట్లు కాల్చనిస్తున్నావా?" అంది రమణరావు భార్య నా భార్యతో.

"నే నేం చేస్తాను. మనం వద్దంటే మానేస్తారా" అని మామూలుగా జవాబిచ్చింది కాంతం.

తరువాత రమణరావు భార్య కాంతాన్ని లోనకు తీసుకెళ్ళింది. రమణరావు నేనూ మా వూరి వ్యవహారాలు, యితర విషయాలు చాలా చాలా మాట్లాడుకున్నాము. పిలవగా, పిలవగా ఒక గంటన్నరకు కాంతం వాళ్ళు బయటకు వచ్చారు. వాళ్ళ మొఖాలు చూస్తే యింతసేపూ ఏదో సీరియస్సైన వ్యవహారమే మాట్లాడినట్లున్నారు. మీరూ అప్పుడప్పుడొస్తుండండని చెప్పి కాంతం నేనూ మా యింటికొచ్చేశాము.

రెండవరోజున సోఫాలో కూర్చుని మామూలుగా నే సిగరెట్ ముట్టించటానికి అగ్గిపుల్ల వెలిగించాను. ప్రక్కనే కూర్చున్న కాంతం దాన్ని "ఊఫ్" అని వూది ఆర్పేసి "ఇప్పుడు మిమ్మల్ని సిగరెట్టు కాల్చనివ్వను" అంది దృఢ నిశ్చయురాలైనట్లు. నేను మళ్లీ అగ్గిపుల్ల గీశాను. మళ్లీ ఆర్పేసింది. ఎలాగయితే నేం యీసారి ఒక ప్రక్కకు తిరిగి సిగరెట్ ముట్టించాను. ఈ సిగరెట్టును నోటిదగ్గరకు రానీయకుండా నోటికి చెయ్యి అడ్డము పెట్టటము మొదలయిన ప్రయత్నాలు చేసింది. కాని యీ సారి కాంతం విజయవంతురాలు కాలేదు. నేనేదో విధంగా పొగ పీలుస్తూనే వున్నాను. ఇక విసుగుపుట్టి సిగరెట్ లాక్కుని బయట పారేసింది. నే నింకో సిగరెట్ తీయబోయాను. కాని వీలు చిక్కలేదు. నేను మంచంమీది కెళ్లాను.

కాంతంకూడా నావంటే! కాంతకు యిష్టం లేకుండా త్రాగటం కష్టమైన విషయమే! కాని మానివేయటం మరింత కష్టమైన పని (అందులో భోజనం చేసిన తరువాత.) "ఈ ఒక్క సిగరెట్ కాల్చుకోనియ్యి కాంతం" అన్నాను బ్రతిమాలుతున్న స్వరంతో. "నా చేత్తో యిస్తాను తెండి" అని సిగరెట్ తీసుకుని నా నోటికందించి అగ్గిపుల్ల గీసి ముట్టించింది. "ఇక మీకెప్పుడైనా సిగరెట్ కావలిస్తే నా చేత్తో నే యిస్తాను" అంది కాంతం. నా కప్పటిదొక భాగ్యం.

ఇక నాకు సిగరెట్ కావాలిస్తే కాంతాన్ని పిలిచి సిగరెట్టిచ్చి, మళ్ళీ

యిప్పించుకుని కాల్పించుకోవాలి. ఒకవేళ నేనే ఎప్పుడైనా సిగరెట్ ముటించుకుని కాలుస్తున్నప్పుడు కాంతం చూస్తే ఎలాగో లాగు లాక్కుని బయట పారేసేది. రాను రాను సిగరెట్లని కాంతం హేండోవర్ చేసుకుంది. నాకు సిగరెట్ కావలిస్తే కాంతాన్నడగాలి. అయినా పెద్ద బాధని పించలేదు. ఎందుకంటే అడగ్గానే యిస్తుం డేది. పైగా తనే సిగరెట్టు వెలిగించటంలో కొంత కొత్తదనం, ఆనందం వుంటోంది. ఆఫీసులో నేనే ముట్టించుకు కాల్చి నప్పుడు అంత తృప్తిగా వుండేదికాదు. రానురాను కొన్ని అబ్జక్షన్సు రైజ్ చేస్తోం ది. "యిప్పుడే గదండి కాల్చింది, గంట కొకటికంటే ఎక్కువ యివ్వను. సరే! ఒక గంటవరకు అడగకండి ఇదిగో మీకు ముప్పావు సిగరెట్టే యిస్తాను" అని సిగ రెట్టు విరిచి మిగిలిన మూడవ భాగం పారే స్తుండేది. రానురాను దీని పరిమాణం తగ్గుతూ వచ్చింది. కావల్సినప్పుడల్లా ఒక ముక్కివ్వటం రెండు పీల్పులు పీల్చి అవ తల పారేయటం. ఆఫీసులో నిండు సిగ రెట్ త్రాగాలంటే అప్పుడప్పుడు విసుగు కూడా పుట్టేది (అందులో సొంతంగా ముట్టించుకోవటం.)

మూడు నెలలకు సిగరెట్లు కాలవటం చాలావరకు తగ్గిపోయింది. ప్రొద్దున భోంచే యగానే ఒక అర సిగరెట్టు; మధ్యాహ్నం ఆఫీసులో ఒక నిండు సిగరెట్టు, రాత్రి భోం చేయగానే ఒక అర సిగరెట్టు. అంతే!

ఒకరోజు ప్రొద్దున భోంచేశాక కాంతం సిగరెట్టుతెచ్చి నోట్లో పెట్టి అంటించింది సిగరెట్ అంతా నలిగిపోయి వుంది. లోపల పుగాకు తీసి, మళ్లీ కూరినట్లుంది. రుచి, వాసనా కూడా ఏం బాగాలేదు. "ఇదొద్దు యింకోటియ్యి కాంతం" అన్నాను. "ఇక లేవండి. తెప్పించలేదు. మధ్యాహ్నం తెప్పించాలి" అంది. ఆ సిగ రెట్ పూర్తి చేసేసరికి కళ్లు తిరగటం వాంతులు రావటం అన్నీ జరిగినై. తరు వాత నాలుగు రోజులు జ్వరం. ఒట్టి తల కాయనొప్పి వస్తేనే భయపడే కాంతం ఏమీ భయపడినట్లు కనుపించలేదు. తరు వాత వారం రోజులకు భోంచేసి వచ్చి పడుకుంటే ఏదో మర్చిపోయినట్లు ఫీల య్యాను. కాంతంవచ్చి ప్రక్కన కూర్చుని తల నిమురుతూ "యిక సిగరెట్లు మానే యండీ" అంది. ఆ సిగరెట్లమాట వినిపించ గానే వారం రోజుల క్రితం జరిగినదంతా జ్ఞాపకం వచ్చింది. "ఛీ, ఛీ సిగరెట్లంటే ఎంత అసహ్యం. అసలీ త్రాగేవాళ్ళంతా ఎందుకు త్రాగుతారు?" అనుకున్నాను.

రోజూ భోంచేయగానే కాంతం వచ్చి తియ్యటికబుర్లు చెప్తుండేది.

నాకు జ్వరం వచ్చిందని తెలిసి రమణ రావు భార్యతోసహా వచ్చాడు. వస్తూనే రమణరావు భార్య అన్నది "ఏమమ్మా! మీ ఆయన సిగరెట్లు పూర్తిగా మానేసి నట్లేనా?" అని. తరువాత వాళ్లిద్దరు లోన కొచ్చారు. మేమిద్దరం చాలా విషయాలు మాట్లాడుకున్నాము. రమణరావుకు చూపిద్దామని మొన్న తెచ్చిన క్లాత్ కోసం ప్రక్క రూమ్‌లోకి వెళ్ళాను. రమణరావు భార్య గొంతు స్పష్టంగా వినిపించింది. "సిగరెట్లలాగానే యింకొంచెము తెలివిగా డబ్బు కూడా హేండోవర్ చేసుకుంటే చాలా ఖర్చులు తగ్గించవచ్చు!" ★



మామూలుగానే సిగరెట్ ముట్టించడానికి అగ్గిపుల్ల గీశాను. వెంటనే కాంతం ఉఫ్ అని ఊదేసింది.

ఎక్స్‌ప్లాయిటేషన్

శ్రీ పి. ఎస్. ఆర్. ఆంజనేయశాస్త్రి

రథంలాంటి వెంకట్రాముడు నీరసించి కళ్లల్లోకి ప్రాణాలు తెచ్చుకున్నాడు. వాణ్ణి చూసేప్పటికి గుండె గతుక్కుమంది. కూచొని తల వంచుకొని పెదిమలు తడుపుకుంటూ జేబులు తడుముకుంటున్నాడు. ఒక సిగరెట్టు అగ్గిపెట్టి చేతి కందించాక వెలిగించుకొని కొంత స్థిమిత పడ్డాడు.

'ఏమిరా, ఎందుకు వదిలేశావ్ ఉద్యోగం ?'

'డబ్బులేక–' వంచుకున్న ముఖం ఎత్తకుండానే చెప్పాడు.

పోయాను.

'ఏమొచ్చిందిరా, అంత పరిస్థితి !' అన్నాను.

'నీకు తెలియదుట్రా, అప్పుల పాలయ్యానని–' అని లోగొంతుకతో తాపీగా అన్నాడు వెంకట్రాముడు.

కొన్నిపొగ మొదలెట్టాడు:

'అప్పులపాలు కావడం నా హక్కను కుంటున్నా నిప్పుడు...' నేను బొమలు ముడిచి వాడివంక చూశా. 'ఆఫీసులో ఒకడి దగ్గర చేబదుళ్లు పుచ్చుకోడం మొదలెట్టాను. అది ముదిరి పెద్ద అప్పులదాకా

మొన్న క్యాంపుమీద అక్కడికెళ్తే అంతా వెంకట్రాముణ్ణి ఎగేసి పోసూడన్నారు. ఒకళ్ళదగ్గర పదీ, మరొకరిదగ్గర యిర్వై, ఇంకోళ్ళదగ్గర యాభై–యిలా అప్పులు చేశాడు. పెద్ద మొత్తాలు అలా ఉంచి, బేడా పావలాలుకూడా చేబదుళ్లు పుచ్చుకొన్నాడుట.

'ఛీ, బాధ్యతలు తెలిసిన వెంకట్రాముడుకూడా...' నాకు దగ్గిరిస్నేహితుడైనప్పటికీ వాళ్ళముందు వెంకట్రాముణ్ని ఆ మాత్రమైనా అనకుండా ఉండలేక

దేకింది. నా అవసరంబట్టే తీసుకోక తప్పిందికాదు. అది తెలుసుకున్న ఆ స్నేహితుడు నెలాఖరుకు మళ్లీ జీతంలో రూపాయికింతఅనివడ్డీ పట్టుకొనేవాడు. నెలా రెణ్ణెల్లు నా దగ్గర వడ్డీ పుచ్చుకో వచ్చాడా అనే నమ్మకంతో చేబదుళ్లు పెంచాను. చివరకు వడ్డీతోనే యిచ్చుకున్నాను. నాకు అతనికీ నెమ్మదిమీద స్నేహబంధం పోయి వ్యాపార సంబంధం యేర్పడింది... ఏ పదోతారీఖునో వచ్చింది కొంచెం అయిపోయి అడిగితే ఫస్టుకు జీతం వచ్చినప్పుడు వడ్డీతోసహా యిచ్చింది కక్కించేశాడు. వచ్చిన జీతంలో యిదిపోతే బతికేదేముంది? మళ్లీ వచ్చినట్టు వాడిదగ్గిరే మరో నాలుగు రోజులకు అప్పు తీసుకోవలసి వచ్చేది. ఈ యిచ్చి పుచ్చుకోడాలు మిగలముగ్గడంతో అతన్ని కాదని యింకోళ్లదగ్గరికి పోయే తాహతు లేకపోయింది నాకు...'

మళ్ళీ పెదిమలు తడుపుకుంటున్నాడు. 'పొదుఖర్చు యిదొకటి, మానెయ్యరాదూ?' అన్నాను యింకో సిగరెట్టు వాడినోటి కందిస్తూ.

'గుండె తెండిపోయినా సరే, నాకు తుయ వచ్చినాసరే మానెయ్యను. నేను అప్పుల కెంత దాసుణ్ణో యీ సిగరెట్టుకూడా అంత దాసుణ్ణేను'

వాడు డెస్పరేట్ మూడ్‌లో నా దగ్గరికొచ్చాడనిపించింది. 'అసలెందు కప్పుచేశావురా ?'–అప్పుడు చూశాడు వాడు నా వంకకు.

'ఇలా అడుగుతావను కుంటే నీదగ్గరికొచ్చేవాణ్ని కాదు. నేను బతుకుతున్న ప్రపంచంలో నువ్వు బతకగలవా ? మా బావమరిది పెళ్లిలో చదివింపులకోసం అప్పు చేశాను. చదివించకపోతే అందరి బావల ముందు నా పెళ్లాం చిన్నపోవాల్సి వస్తుందని, అందరు అల్లుళ్ళముందు నేను లోకువ కావాల్సి వస్తుందని– పెళ్లినుంచి తిరిగొచ్చిందో లేదో నా పెళ్లాం జబ్బుపడింది. నా స్తోమతమీద అనుమానం కలిగి యిక యివ్వనన్నాడు ఆఫీసు అప్పులస్నేహితుడు. నా పెళ్లాన్ని డాక్టరుకు చూపించాలంటావా వద్దంటావా? నామీద గౌరవమున్న ఎదురింటి ఆయనదగ్గర పదిరూపాయలు తీసుకొని డాక్టర్ ఎగ్జామినేషన్ చేయించాను. ఇంజక్షన్లు తెచ్చుకోమన్నాడు. పొద్దున్నే పుచ్చుకొని మళ్ళీ సాయంత్రమే అతణ్ని ఏమని అడిగేది ? ఆ సాయింత్రం ఇంకో ఎరుగున్న వ్యక్తిని ఆప్యాయంగా పలకరించాను. నా డబ్బుతోనే సినిమాకు తీసుకువెళ్లి మర్నాడు యిరవై రూపాయలు ముక్కించాను...'

చెబుతుంటే వాడికి విచారంతో బాబు నవ్వుకూడా వస్తోంది.

'ఈ అప్పులు చేసిన మూడోరోజుకి పాపాయికి ఒళ్లు తెలియని జ్వరం వచ్చింది. వారంరోజులు మొండికేశాను. డాక్టరొక రోజు నా పెళ్లాన్ని చూడడాని కొచ్చి పాపాయిజ్వరం టైఫాయిడ్‌లోకి దిగిందన్నాడు. మళ్ళీ ఎవరినెత్తినన్నా చెయ్యిపెట్టాలంటావా అక్కర్లేదంటావా ?'

'నెల నెలా వచ్చే జీతమేంచేశావ్ ?'

'ప్రెస్ రిపోర్టరులా ప్రశ్నలు వెయ్యకురా. గుండెలున్నవాడివర్థం చేసుకోలేవూ? రోగాల్ని మింగుతుంటే ఆకలిపోతుందిట్రా ? సంసారం చేస్తున్నవాడివి

నీకు యింటిఖర్చులు తెలియవని అనుకో లేను. పైగా ఆరునెల్ల అద్దెబాకీ ఉన్నాను గనుక లేచిపొమ్మని యింటివాడు నోటీసు కూడా యిచ్చాడు. ఇదిగో అది జేబులోనే ఉంది. ఇప్పుడు నేనెక్కడుంటానో వాడంతు కనుక్కోలేడనుకో' అని నవ్వ బోతున్నట్లు పెదిమలు వెడల్పు చేశాడు గాని వెంకట్రాముడికి నవ్వురాలా.

'జ్వరం పాపాయికి బత్తాయిలు... జబ్బు పెళ్లానికి యింజక్షనులు...మందుల కోసం తిరిగి ఆఫీసు కట్టల్లో మెదడు దూర్చి విసుగుపడి యింటికొచ్చి వండుకు తినిలేక కొన్ని పూటలు హోటల్లో తిన్నాను. ఎంత ఖర్చయ్యేదీ నీకు తెలియకపోదు. బహుశా హోటలుకు పెట్టిన డబ్బు అనవస రంగా పెట్టానని మందలిస్తావేమో—'

నాకుమాత్రం ఏమనడానికీ నోరురాలా.

'ఎంత ఎంగిలి విస్తర్లు నాకే ప్రాణి కయినా స్నేహితులంటూ తప్పరురా. జేబు ఖాళీగా ఉంచుకొని ఎన్నిసార్లు స్నేహి తుల వెంబడి తిరగను? ఏ నాగరకత కోసమో ఏ అవసరం కోసమో ఎన్నిసార్లు వాళ్ల డబ్బుతో టిఫిన్లు చెయ్యమంటావ్? ఇదివరకు అడ గనివార్ని అడిగి రూపాయి అర్థ తీసుకొని కొన్నిసార్లు కొందరు స్నేహితుల్ని—నేనూ వాళ్ల స్నేహితుణ్నేనని ఋజువు చేసుకో డానికి—హోటళ్లకు తీసుకెళ్లాను. ఒకసారి ఏమీ తోచక మనసు చికాగ్గా ఉంటే ఓ కథలాగా నీకు ఉత్తరం రాశాను జ్ఞాపక ముందా—ఆరోజున—రాసిన ఉత్తరం పోస్టు చెయ్యడానికి జేబు ఖాళీగా ఉంది. లెటర్ బాక్సుదాకా వచ్చి పేవుమెంట్ మీద కన బడిన ఓ తెలిసిన పెద్ద మనిషిని బేడా అడిగి తీసుకొని కవరుకొని నీకు పోస్టుచేశా. ఆ ఉత్తరం రాయకపోతే యే దేముడేడ్చా డంటావు నువ్వు, అంతేగా...'

'.........

'నా ఆర్థిక పురాణం వంథొమ్మిదో పురాణంరా. నేను జోక్సు, కట్ చేస్తున్నా ననుకోకు. లోపలి వేదన జ్ఞాపకంరాకుండా ఎవరితో మాట్లాడినా లైట్‌గా మాట్లాడడం నేర్చుకున్నాను. ఆఫీసుకు వెళ్ళడానికి బస్సు ఊరికే ఎవ్వరూ ఎక్కనివ్వరు. మా రెండోవాడు ఆడుకోడానికని విడుస్తుంటే ఏం కొనిపెట్ట గలను గనుక—అందుకని దండగుచ్చి గలగల లాడించుకుంటాడని అప్పుడు అప్పుడు ఖర్చు మిగుల్చుకొని చిల్లి కానీలు చేసి వాడికిస్తూ వచ్చేవాణ్ని. నా పెళ్లాన్నడిగి అది కూడా తీసుకొని బస్సెక్కి ఓ రోజు ఆఫీసుకెళ్లాను. తిరిగి వచ్చేందుకు లేకపోతే మా పెద్దమ్మాయి మరిది యింటిదాకా నడిచివెళ్లి అతనితో అరగంట, గప్పాలుకొట్టి పర్సు పోయిందని అబద్ధమాడి అయిదురూపాయలు సంపాయిం చాను.'

సిగరెట్టుకోసం యీమాటు వాడే చెయ్యి చాచాడు. కొత్త ఆసరా దొరికిన వ్యక్తి దగ్గరనుండి ఎంత రాబట్టాలో అంతా రాబట్టగలిగే ప్రవృత్తి వెంకట్రాముడి కబ్బి నట్లు చాచినచెయ్యి వినబడకుండా చెప్పింది.

'ఇన్ని అప్పులూ చేసి యిప్పుడు ఉద్యోగంకూడా ఎందు కొదులుకున్నా వురా?'

'ఒరే, విసుక్కోకు. నేను నాకే విసుగ్గా ఉన్నప్పుడు నీ విసుగు నామీద పనిచె య్యదు. సంవత్సరంలో ఋతువు లెట్లాగో రోగాలుకూడా అంతే. వండుకుతింటూ, డాక్టరు దగ్గరికి పరుగెడుతూ, పాపాయిల్ని సముదాయిస్తూ ఆఫీసుకు టైముకెట్లా వెళ్తాను? ఎన్ని బ్లాక్ మార్కులు పడ్డాయో ఎన్ని వార్నింగ్ చీటీలు పర్సనల్ ఫైలులో నెక్కాయో యిప్పుడెందుకు? నా సెలవు దరఖాస్తు నెవరు తీసుకెళ్లి యిస్తారు? ఇక నేను వెళ్లి యిచ్చిరావాలి. బస్సులకు పెట్టే డబ్బుతో బత్తాయిలు తెచ్చి పెళ్లానికి రసం తీసి యివ్వొచ్చు. మరి సెలవు లేకుండా యింటిదగ్గర కూచుంటే మెడికల్ సర్టిఫి కెట్ కావద్దుట్రా? దొంగ సర్టిఫికెట్‌కు ప్రాక్టీసు లేని డాక్టర్లు ఎంత ఛార్జి చేసేదీ నీకు తెలుసు. పెళ్లానికి మందిచ్చిన డాక్ట రుకు దమ్మిడీ యివ్వలే దిప్పటికి. ఇంకా నాచేత ఎందుకు చెప్పిస్తావురా—'

చెవు లప్పగించి వింటున్నాను.

'పెళ్లాన్ని పోషించాల్సిన బాధ్యత కొద్ది రోజుల్లో తీరిపోతుంది—'

'అదేమిటి వెంకట్రాముడూ?' అప్ప టికి వెంకట్రాముడు కళ్ళల్లోకి నీళ్లు తిరి గాయి.

'నా పెళ్లానికి టి. బి. పెరిగింది. డబ్బు కట్టలేని వాడికి గోల్డ్ యింజక్షన్లు గ్యాస్ యింజక్షను ఎవరిస్తారు? శానిటోరియంలో ఎవరు చేర్చుకుంటారు? . కొన్నాళ్ళకది చచ్చిపోక పోతుంది?' నా కాళ్ళమీద తలకాయపెట్టి వెంకట్రాముడు ముఖం మూసుకున్నాడు.

వినపడీ వినపడకుండా వర్ర్యాలేద న్నాను.

'నా పిల్లల్ని నువ్వు పెంచరా... నేను మళ్ళీ ఎప్పుడో వచ్చి నా పిల్లల్ని తీసు కెళ్తాను, తప్పదు. ఎరుగున్న వాళ్ళందర్ని ఎక్స్‌ప్లాయిట్ చెయ్యడం నా హక్కు. ఎరగని వాళ్ళనుకూడా ఎక్స్‌ప్లాయిట్ చెయ్యడం నా ఆర్టు. ఈ డ్రయివ్‌లో ఎవ్వర్నీ వదలను. నిన్నుకూడా ఎక్స్‌ప్లా యిట్ చేస్తాను. నేను తీసుకెళ్ళేదాకా నా పిల్లల్ని పెంచు-' అని భోరుమన్నాడు వెంకట్రాముడు.

'కొత్త ఉద్యోగంలో చేరుతున్నాను- ఎక్స్‌ప్లాయిటేషన్'.........

మర్నాడు సాయింత్రం యింటికి వచ్చే ప్పటికి 'బాబాయి' అంటూ ఒక్కమొ హాల్తో వెంకట్రాముడి యిద్దరు పిల్లలూ నా కాళ్లు చుట్టేశారు. ★

సీరియల్ నవల

రెండు మహానగరాలు

చార్లెస్ డికెన్స్

8

ఇక్ష్వాకులనాటి పాతకొంప; 1780 నాటికి కూడా టెల్‌సన్సు బ్యాంక్ ఇంకా ఆ పాతకొంపలోనే వుంది. చీకటి కొట్లూ, చవిటిగోడలు; తగని యిరుకు. మనుషు లుంపటానికి యోగ్యమైన ప్రదేశం కాదు. అయితే మాత్రమేం?—అతి పురాతనమైన ప్రాచీనభవనం. అంచేత బ్యాంకు యజమానులు ఆ కట్టడాన్ని పూజనీయమైన పవిత్రస్థలంగా పరిగణించుతూ వుండేవారు; అలాంటి పాతకొంప గావటమే, దాని గొప్పతనం; అలా చీకటిగానూ ముంజాకంపుకొడుతూనూ వుంటమే దాని ప్రాచీనోజ్జ్వల చరిత్రకు పరమ తార్కాణం; అలా యిరకాటంగా వుంటమే సాంప్రదాయసిద్ధి. ఇలాంటి యోగ్యతలుగల భవంతిలో తమ వ్యాపారసంస్థ వున్నందుకు, యజమానులు తమలో తాము గర్వపడుతూ వుంటటమే గాకుండా, తమతో పోటీచేస్తున్న యితర సంస్థలకు అలాంటి యోగ్యతలుగల భవంతి లేనందుకు వాటి గౌరవమర్యాదలను కించపరుస్తూ ప్రచారాలు చేస్తూవుండేవారు: 'టెల్‌సన్సు బ్యాంకుకు వెలుగూ, గాలీ, రంగులూగింగులూయివన్నీ అక్కర్లేదు. అలాంటివన్నీ ఆ నోక్సు కంపెనీ, స్నూక్సు బ్రదర్సు లాంటి వాటికి కావాలిగాని, టెల్‌సన్సు కెందుకు?'

ఈ బ్యాంకు యజమానుల్లో యే ఒకరి అబ్బాయైనా, కర్మం జాలక, టెల్‌సన్సు బ్యాంకు పునర్నిర్మాణం చేస్తే బాగుంటుందని సూచించినట్టయితే, ఆ తండ్రి వెంటనే కొడుకుమీద మండిపడి, తన అనంతరం కొడుక్కి తన ఆస్తి సంక్రమించగూడదని 'విల్లు' రాసి పారేసి వారసత్వం కోసేసేవాడు. ఈ విషయంలో బ్యాంకు యజమానులు దేశంయొక్క అడుగుజాడల్లో నడుచుకుంటున్నారు. కాలదోషంబట్టి కుళ్ళి వాసనగొడుతూ అత్యంత అభ్యంతరకరంగా వున్న శాసనాలలోనూ సాంఘికాచారాలలోనూ మార్పులు రావాలని సూచించుతున్న బిడ్డలను దేశం నోచెంప అవతలికి తిరిమి నాశనంచేసి పారేస్తుంటే, టెల్‌సన్సు బ్యాంకు యజమానులు మాత్రం అందుకు భిన్నంగా ఎలా నడుచుకుంటారు? అందుచేత టెల్‌సన్సు బ్యాంకు అసౌఖ్యానికి పరాకాష్ఠగా వుంది.

కుతికెలో కీచురాళ్లశబ్దం పుట్టి, కిరకిరలాడుతూ, వార్ధక్యావస్థలో, ఎప్పటికప్పుడు కీళ్లు సడలి వదబడిపోవటానికి సిద్ధంగా వున్న, అర్ధతలుపు తోసుకుని లోపలికి అడుగు పెట్టగానే టెల్‌సన్సు బ్యాంకు ముందు హాలు కనిపిస్తుంది. అంధకార బంధురమైన ఒక పెద్ద అహోబలబిలం. ఆ హాల్లో రెండు 'కౌంటర్లు' వున్నయ్. ఆ కౌంటర్ల వెనక వృద్ధాతివృద్ధులైన ఉద్యోగ పితామహులు పని చేస్తూవుంటారు.

చెక్కులు చేత్తో బుచ్చుకుని చేవ్రాళ్లు తనిఖీ చేస్తుంటే, ఆ వృద్ధుల చేతుల్లో అవి ప్రభంజనంలో వున్నట్టు రెపరెపలాడి వణికిపోతూవుంటై. అసలే చీకటికొట్లు; ఉన్న కిటికీలు రెండూ కావురెక్కి బూజులు వ్రేలాడుతూవుంటై. వాటిల్లోనుంచి వెలుతురేమీ లోపలికి రావడానికి ఆస్కారం లేదు సరిగదా, ప్రక్కనున్న 'ఫ్లీట్‌స్ట్రీట్' దుమ్ము యావత్తూ వాటిల్లోనుంచి షవర్ బాత్ లా లోపలికి కొడుతూవుంటుంది. దీనికి తోడు 'టెంపుల్ బార్' గోపురపు క్రీనీడ ఆ కిటికీలమీద పడి ఏ విధమైన వెలుగు రేఖలూ లోపలికి చొచ్చుకురాకుండా అటకాయించి పారేస్తుంది. కర్మంచాలక, ఇంకా యేదేనా ప్రత్యేకం పని వుండి, బ్యాంకు లోపలిభాగానికి వెళ్ళవలసిన దురదృష్టం తటస్థించితే, అటు వెనక్కి దొడ్డిదమ్మంవైపుకు తిరిగి వెళ్లాలి. అక్కడ మనకు మళ్లీనే దురదృష్టం పట్టిన మందభాగ్యుల వెనక, వ్యర్థంగా గడిచిపోతున్న మన జీవితక్షణాలకు దురపిల్లుతూ క్యూలో నిలోచ్చవాలి. తీరా, లోపలికి వడితే, ఆ సంజచీకటిలో ఎక్కడికో ముందా తెలియక కాళ్లు విరగ్గొట్టుకోవాలి; మన డబ్బు, చెదలు బట్టిన పాత డ్రాయర్లలోకి వెడుతూవుంటుంది. మనం ప్రక్కను నిల్చునుండగా డ్రాయరు, ఇలా, చివాల్న ముందుకు లాగితే, దాని తాలూకు మాగర రంపపు పొట్టులా ఎగిరొచ్చి మన ముక్కుల్లోనూ, గొంతులోనూ దూరి ఉక్కిరిబిక్కిరౌతుంది.

ఆ డ్రాయర్లలోనుంచి కరెన్సీనోట్లు తీసి మన చేతికిస్తే అవి ముంజాకంపు కొడుతూవుంటై. ఆ కాయితప్పుముక్కలు ఆత్మహత్యచేసుకొని తిరిగి తమ పూర్వ రూపాన్ని పొందటానికి ప్రయత్నించుతున్నాయా అనిపిస్తుంది. మీరు బ్యాంకులోవుంచమని వప్పజెప్పిన వెండిపళ్లాన్ని అల్లాంటి మురికిగుంటలోకే, దొంగ్లోకో ఒక దొంగ్లోకి గిరవాటువేస్తారు. ఆ పరిసరాల సంపర్కంతో రెండో నాటికి మెరుగుకాస్తా పోయి మాసు బొచ్చె క్రింద తయారై కూర్చుంటుంది. వంట గదులూ అంట్ల గదులూ మార్చి అవసరానికి యేర్పాటుచేసిన రికార్డుకొట్లలో ప్రజలతాలూకు, దస్తావేజులూ, పత్రాలూ, గుట్టలుబడి కొట్టుకులాడుతూ, తమలోవున్న జవసత్వలను టెల్‌సన్సుబ్యాంకి మురికి గాలిలోకి విడుస్తూ వుంటై.

ఇక కుటుంబాల తాలూకు పైరివేటు కాయితాల చిన్నిచిన్ని పెట్టెలన్నీ మిద్దె మీదిగదిలో పడుంటై. అక్కడికి వెళ్లి యే చిన్ని నాటి ప్రియురాలో వ్రాసిన ప్రేమలేఖను తిరిగి తీసుకుని చదువుకుంటూ నిల్చున్నామంటే, ప్రక్కనున్న టెంపుల్ బార్ గోపురం మీది రాక్షసులు, కిటికీలోనుంచి ఆ కాయితంవంక నిర్దాక్షిణ్యమైన ఉరిమురిమి రాతిచూపులు చూస్తారు.

ఆరోజుల్లో, ఏవ్యాపారానికి గాని, వృత్తికి గాని, కార్యసాధనా సూత్రం ఒక్కటే—ప్రత్యర్థిని ఖూనీ చెయ్యటం. ఆవిష

అనువాదం: తెన్నేటి సూరి

యంలో టెల్‌సన్సు బ్యాంకు తక్కువ తిన్నదేమీ లేదు. సర్వమైన ఆధివ్యాధులకు ప్రకృతి కల్పించిన పరమౌషధం మృత్యువు; ఆ మహౌషధాన్ని శాసనాధికారంమటుకు వాడటంలో తప్పేవిటి? అందుకే, ఫోర్జరీ చేసినవాడికి మరణశిక్ష విధించేవాళ్లు; అపస్వరం పలికినవాణ్ణి హననం చేసేవాళ్లు; పరాయివాడి ఉత్తరాన్ని విప్పి చదివితే ప్రాణాలు తీసేవాళ్లు; కానీ దొంగిలించితే గండ్రగొడ్డలితో తల నరికి అవతల పారేసేవాళ్లు; టెల్‌సన్సు బ్యాంకు గేట్లో గుర్రాన్ని ఆపినవాణ్ణి ఖూనీచేసి పారేసేవాళ్లు; పూటా షిల్లింగులు ముద్రించిన రాజద్రోహిని ఉరికంబాన వ్రేలాడదీసేవాళ్లు. శిక్షాస్మృతికి ఏ రవ్వంత అందుబాట్లో వున్నా లాగి పరలోకానికి పంపించేవాళ్లు. అలా చేస్తే నేరాలు తగ్గుతాయని కాదు—నిజానికి అందుకు భిన్నమైన ఫలితాలే వస్తయ్. కాని ఒక ప్రయోజనం వుంది: నేరస్తుణ్ణి గనక అంతం చేసి పారేస్తే, వాడు ఆ నేరం చేయటానికి గల కారణా లేవిట్లో విచారించవలసిన బెడద ప్రపంచానికి తీరిపోతుంది. అలాగే, తక్కిన పోటీసంస్థలతోపాటు టెల్‌సన్సు కూడా అనేక ప్రాణాలు తీసింది. వాళ్ళందరి తలకాయలూ గోతుల్లో పూడ్చిపెట్టకుండా, ప్రక్కనున్న టెంపుల్ బార్ గోపురంమీద పేర్చితే టెల్సన్సు బ్యాంకు లోపలికి వచ్చే ఆ కాస్త వెలుగూ కూడా సాంతం మూసుకుపోయేది వాటి నీడపడి.

ఆ బ్యాంకులో పనిచేసేవాళ్లు చాలామంది వృద్ధులే, అధవా యే యువకునికైనా ఒకడికి ఉద్యోగమిస్తే, వాడుకూడా సాంతం ముసలివాడయిపోయే దాకా యే మూలగదిలోనో ఓ మూలగదిలో దాచివుంచేవాళ్ళు. ఆ వ్యక్తిలో టెల్సన్సు బ్యాంకు వాసన పుట్టుకొచ్చేదాకా ఊరగాయ మాగబెట్టినట్టు యే మురికిగదిలోనో మాగబెట్టేవాళ్లు. అనంతరంగాని ముంగు హాలోకి తీసుకొచ్చి ప్రజలకు చూపించేవాళ్లు గాక

ఇది ఇలా వుండగా బ్యాంకు గేట్లో, మూటలు మొయ్యటం దగ్గిరనుంచి, వార్తలు జేరవేయటం దాకా అనేకరకాల బాధ్యతలు నిర్వహించుతూ, ఒక వ్యక్తి కూర్చునుండేవాడు. టెల్‌సన్సు బాంకుకు సజీవమైన సైన్‌బోర్డు, ఎప్పుడో యేదో అదనపు పని తగిలి ఎక్కడికో పంపితే తప్ప, ఎప్పుడు చూచినా ఆ గేటు ముందే కూర్చునుండేవాడు. అతను ఎక్కడికేనా వెళ్ళిన తరుణాల్లో కూడా, అదే నకలు పోలికలున్న అతని కొడుకు—జీబుతలతో, పన్నెండేళ్ల కుర్రాడు అతని స్థానంలో కూర్చునుండేవాడు. టెల్‌సన్సు బ్యాంకు, గొప్పకోసం ఆ వ్యక్తిని పోషించుతోందని నోవనుబోయేవాళ్లు అనుకునేవాళ్లు: టెల్‌సన్సు బ్యాంకు ఎప్పుడూ ఎవడో ఒక మనిషిని ఆ స్థానంలో పోషించుతూనే వుంది. ఇప్పుడు ఇతన్ని పోషించుతోంది. ఇతని పేరు క్రంచర్ జర్రీ.

1780 సంవత్సరం మార్చి నెలలో, మంచిగాలీ గట్రా వీస్తున్న కులాసాఅయిన ప్రాతఃకాల సమయం. క్రంచర్ యింకా పక్కమీదపడి దొర్లుతూనే వున్నాడు. చుట్టూ గదిమాత్రం చక్కగా శుభ్రపరిచి వుంది. చిల్లరసామాను గుట్టలుగా పేర్చివున్న జాజికాయ చెక్కలబల్లమీద ముందుభాగంలో తెల్లని గుడ్డపరిచి కప్పులూ సాసర్లూ సిద్ధంచేసి వున్నయ్.

క్రంచర్ మంచంమీద నవాబ్ సాహెబ్‌లా పడుకున్నాడు. పైనున్న మంచం పందిరి రంగురంగుల గుడ్డలతో అతుకులేసి వుంది. మొదట గాఢంగా గుర్రుగొట్టి నిద్రపోతున్నాడు. అనంతరం యిటూ అటూ మెసలటం ప్రారంభించాడు. తరవాత పక్కలోబడి ఉద్ధుతంగా తరంగాలు మట్టుకోడం దాకా వచ్చాడు. పక్కమీదినుంచి లేస్తుంటే, నెత్తిమీద గసికెలు దిగేసినట్టున్న బిరుసు వెంట్రుకలు కప్పుకున్న దుప్పటిని రిబన్లు రిబన్లుగా పగల జీరటానికి ప్రయత్నించుతున్నట్టు కనుపించుతోంది. అలా మోచేతులమీద లేస్తూనే ఎలుగ్గొడ్డులా అరిచాడు:

'తస్సాదియ్యా! అనుకుంటానే వుండా!'—

గదిలో మూలగా, మోకరిలి ప్రార్థనలో మునిగివున్న యిల్లాలు ఆ అరుపులు తననేనని తెలుసుకుని, కలవరంగా లేచి కాళ్లు తొక్కుకుంటోంది. నిబ్బరమైన కష్టజీవిలా కనుపించుతోంది. 'ఏంటే—మళ్లా మొదలెట్టావన్నమాట' అంటూ గద్దించాడు, చెప్పుకోసం చుట్టూ వెతుకుతూ.

ఇలా ప్రాతస్సమయసమాశ్వాస మాచరించినవాడై చెప్పు గిరవాటేశాడు. ఆ చెప్పునిండా మూడు తట్టల బురదుంది.

'ఏవిటే చేస్తున్నావ్ బాడ్‌ఖావ్' అన్నాడు మళ్ళా.

'ఏవీ చెయ్యటంలేదు—ప్రార్థన చేసుకుంటున్నాను'

'నేను నాశనమైపోవాలనేనా?'—

'అయ్యో! అదేం మాట—మీరు కలకాలం చల్లగా వుండాలని ప్రార్థన చేస్తున్నాను.'

'నువ్వా—నా కోసమా—అట్టాంటిదానివైతే చెప్పుదెబ్బలెందుకు తింటావ్! వొరేయ్! అబ్బాయ్ మీ అమ్మగారు సూశావంటరా, పరమ పతివ్రతరా—నా కోసం దేవుడికి మొరబెడతా వుందంట—నా కోసం గాదు—నేను చచ్చినా బిడ్డ నోటికాడ కూడు మట్టిలో గలిసిపోవాలని యేడుత్తావుండది'—

తన నోటికాడ కూడు మట్టిలో కలిసిపోవాలని ప్రార్థనలు చేయటం చాలా కిరాతమైన పని అన్నట్టు, కుర్రాడు తల్లివంక కొరకొరా చూశాడు.

మళ్ళీ అందుకున్నాడు క్రంచర్: 'అసలు నీ ప్రార్థనలేంది—నీ లెక్కేంది—అసలు గుడ్డిగవ్వ జెయ్యని నీ ప్రార్థనలెక్కేంటీ అని'—

'అవునండి—మనస్సులో పుట్టే ప్రార్థనకు విలువేవిటి'—

'అంతేగందా—అసువంటి యెదవ ప్రార్థనలు మానెయ్. దేవుణ్ణి యేడుకున్నావంటే మొగాడు సల్లగా వుండాలనీ, కొడుకు సల్లగా వుండాలనీ యేడుకోవాలిగాని—ఇదేం పాపకర్మమొచ్చిందిరా దేవుడా!—నువ్వు నా కెప్పుడూ నట్టజాతకం బట్టాలని యేడుకుంటావుంటావు గనకనే, గతవారం సేతిలోకి రావాల్సిన సొమ్ము సెడి సెనగచేసై ఊరుకుంది. 'గుడ్డలు తొడుక్కుంటూ ఈ వరసని అరిచేస్తున్నాడు: నీ మూలంగా గాదంటే శనేశ్వరమా సేతిలో కొచ్చిన సొమ్ము సిటికెలో జారిపోయింది'—కొడుకువంక తిరిగి: 'ఒరే అబ్బీ! గుడ్డలేసుకో—నేను గదిలో కెళ్లి బూట్సులు తుడుసుకుంటా వుంటానుగానీ, మీ అమ్మని కనిపెడతావుండు—యేడుకోటం గీకుకోటం అంటా మళ్లా మొదలెడత దేవో—మోకాలు కింద మోపిందంటే నన్ను కేకెయ్ తస్సాదియ్యా!'—మళ్లా భార్యవంక తిరిగాడు: 'ఇదుగో! తస్సాదియ్యా!—ఇసువంటి యెగ్రెంకటాయ్ యేసాలన్నీ మనముందు తీసెయ్యి. అసలే నేను జావిఁకెలపోగై సత్తావుండాను. రేయింబగళ్ళు కంటి మీన కునుకు లేకుండా సత్తావుండా; సేతిలో దమ్మిడీ యేగానీ లేక యేడుత్తావుండాను. నీయేడుకోళ్ల మూలంగానే యిదంతా ఇట్టా యేడుత్తావుండది. మళ్ళా ఆ యెదవపనిగేనా మొదలెట్టావు గనకనా సావనూకుతాను—ఏం? తెలిసిందా—బెల్లంగొట్టిన రాయల్లే మాట్టాడవేంది!'—

ఈవిధమైన భాషలో రకరకాల ప్రయోగాలనూ ఘుర్ఘురించుకూ క్రంచర్ బూట్లు తుడవటానికి ఉపక్రమించాడు—తన

కొలువుకు బయలుదేరటానికి నాంది ప్రస్తావనగా. తండ్రి ఆదేశానుసారం కుమారుడు తల్లిమీద పహరాకాస్తున్నాడు. గుడ్డా గుడుసూ తొడుక్కుంటూ మధ్యమధ్య—'ఇదిగో—మోకాటి తండా యేశావంటే!—ఓరయ్యోయ్!'—అంటూ కేకలు వేస్తూ తల్లిని వాడలగొడుతున్నాడు.

భోజనం దగ్గిర వొచ్చి కూర్చున్నాడన్న మాటేగానీ, క్రంచర్ కు యింకా తిక్క తిరగలేదు. భోజనముందు ఆ యిల్లాలు మళ్ళా ఒకసారి భగవంతుడికి నమస్కారం చెయ్యబోయింది.

'ఇదుగో! తస్సాదియ్యా!'—అంటూ మండిపడ్డాడు.

'నేనేం జేశాను—భగవంతుణ్ణి ఆశీర్వదించ మంటున్నాను'

'అనొద్దు'—అంటూ నోట్లో పెట్టుకోబోతున్న రొట్టె ముక్క వంక తీవ్రంగా చూస్తున్నాడు. భార్య తనకు వ్యతిరేకంగా భగవత్ప్రార్థన చెయ్యటంవల్ల ఆ రొట్టెముక్క అదృశ్యమైపోతుందేమో నన్న భయంతో చూస్తున్నట్టు.

'నాకు యిల్లూ వాకిలీ లేకుండా నాశనం గావాలనీ, తిండానికి తిండి లేకుండాపోవాలనీ, నువ్వు మరేం దేవుణ్ణి యేడుకో వాల్సిన పనేమీ లేదు. నోరుమూసుకు కూకో.'

ఆ దురాగ్రహంతో, రాత్రి తెల్లవార్లూ మేలుకున్నవాడిలా క్రంచర్ కళ్లు చింతనిప్పల్లా ఎర్రబడిపోయినై. అతను తిండి తినటం గాదు. కోపం మేస్తున్నాడు. భోజనం చేసినంతసేపూ బోనులో జంతువులా భోరుకొలుగుతూనే వున్నాడు. అతను శాంతించి, మామూలు మనిషిగా మారేటప్పటికి దాదాపు తొమ్మిది కావొచ్చింది; నిమాజామా వేసుకుని ఉద్యోగానికి బయలుదేరాడు.

క్రంచర్ జర్రీ తాను మర్యాదస్తుణ్ణనీ ఉద్యోగిననీ డప్పీలు చరుస్తాడే గాని అలాంటి దేపీ లేదు. అతని ఉద్యోగమంతా టెల్ సన్సు బ్యాంకు గేటులో పడుండే కుంటిబల్లమీదే. అది బల్ల కూడా గాదు. వెన్నానుకునే చట్రం విరిగిపోయిన పాత కుర్చీ. ఆ బల్లమీద కూర్చుని త్రోవను పోయే యే బండిలోనుంచో యింత చెత్త దూసుకొచ్చి కాళ్లక్రింద వేసుకుంటాడు, పాదాలకు తేమ అంటకుండా. అక్కడ అతను ప్రొద్దస్తమానం కూర్చునే వుంటాడు. ఆ ప్రాంతంలో తిరిగే అందరికీ అతను గుర్తే.

ఆ వేళ, అదేప్రకారం గేటుముందు కూర్చునున్నాడు. కొడుకు తండ్రి పక్కనే యిటూ అటూ పచార్లు చేస్తూ, దోవను పోయే చేలోకువైన చిన్న పిల్లల్ని దబాయించుతున్నాడు. తండ్రీ కొడుకు లిద్దరూ ఒకళ్ళప్రక్క నొకళ్లు త్రోవను బోయే వాళ్ళ వంక చూస్తూ నిలబడితే అచ్చుకోతుల్లా వున్నారు. మధ్య మధ్య తండ్రి ఏమీ తోచక బల్లమీద కూర్చుని గడ్డిపరకలు కొరుకుతున్నాడు.

ఇంతలోనే తలుపులోనుంచి ఒక నౌకరు తల బయట పెట్టి: 'ఏయ్! పిలుస్తావుండారు' అన్నాడు.

'ఒరేయ్! అయ్యోయ్! పిలుత్తా వుండారంట!' అన్నాడు, కుర్రాడు.

తండ్రిని లోపలికి పంపించి కుర్రాడు తండ్రి కూర్చునే బల్లమీద కూర్చుని, తండ్రి మోస్తరుగానే గడ్డిపరగలు కొరకటం మొదలుపెట్టాడు.

'అయ్యచేతులు ఎప్పుడూ మసిబూసుకునే వుంటై. ఆ యినప తుప్పంతా యేడదో' అనుకుంటున్నాడు కుమారుడు. ★



జోస్యము

★ శ్రీ కవిరావు

రాయలవారి ఆస్థానములో
రామలింగ మొకడున్నాడు.
కొంటె చేష్టలను చేస్తాడు
కొలువంతా నవ్విస్తాడు.

కొన్ని వత్సరాలిటు పోవగ నొక
చిన్ని తమాషా జరిగింది.
'జోస్యం చెప్తా' నంటూ అటకొక
జోతిష్కుడు వేంచేశాడు.

తోచిన విషయాలేవో రాజుకు
తూచా తప్పక చెపుతుంటే
'అవునవు' నంటూ రాజావారది
ఆలకింపగా సాగారు.

వెండి పళ్లెరముతో కానుకలా
పండితునకు రాజిస్తుంటే
'ఆగం' డంటూ రామలింగ మి
ట్లన్నాడా జ్యోతిష్కునితో

"అనుమానం బొకటున్నది పెద్దల
నడిగి తీర్చుకోవచ్చునుగా ?"
"తప్పేమున్నది నాయన! దానిని
చెప్పుము తీరుస్తా" ననగ

రెండు చేతులతో రామలింగ మొక
కండెపురాతిని పైకెత్తి
"స్వామీ! యిది మీ నెత్తిన పడవే
స్తానా? లేదా? సెలవిండు.


తప్పదు జోస్యము చెప్పితివా ?
తంతా జాగ్రత్త" న్నాడు.
రామలింగ డిట్లనగానే
స్వామికి గంగిర్లెత్తినవి.

కండెపురాతిని చూస్తుంటే
గుండెలు నీరయి పోయినవి.
బిత్తరపడి రాజావారు నో
రెత్తలేక చూస్తున్నారు.

జోస్యులు "దండం బాబూ! యిక నా
జోలికి రాకండం" టూనే
పచ్చడంబు చలచల్లగ గప్పుక
వచ్చిన దారిని బట్టాడు..

పొట్టకూటి కేడ్చిన జోస్యమ్మిది
పట్టి అబద్ధమ్మనుకొంటు
రామలింగని తెలివి తేటలకు
రాయలు సంతోషించాడు.

★



గడియారం చెప్పిన కథ

(గతసంచిక తరువాయి)

గడియారం చమత్కార మైన కథలు చెప్పగలదనే అభిప్రాయం సుందరానికి యిప్పటికి ఏర్పడింది.

"సుందరం! మీనాన్న నిన్న కొట్టింది ఎప్పుడు?"

"సాయం కాలం"

"నువ్వు అన్నం తిన్న దెప్పుడు?"

"మధ్యాహ్న మనగా తిన్న అన్నమే!"


"స్నానం ఎప్పుడు చేశావు?"

"ప్రొద్దునేగా"

"ఇదిగోనోయ్: సుందరం! ఏపని ఎప్పుడు చేసిందీ చెప్పటానికి ప్రొద్దున, మధ్యాహ్నం, సాయం కాలం, అర్ధరాత్రి, తెల్లవారు ఝామూ అంటూ కొన్ని గుర్తులు వున్నాయన్న మాట కదూ! ఈ గుర్తులు పెట్టుకోవటానికి మనకు ఆధారం ఎవరన్న మాట?"

"సూర్యుడు, చంద్రుడు."

"కాబట్టి ఒక విధంగా చూస్తే సూర్యుడు, చంద్రుడు ఆకాశంలో వుండే గడియారలన్న మాట. ఈ గడియారాలు భూమి పుట్టక పూర్వం నుంచీ పని చేస్తున్నాయి. భూమి మీద పుట్టిన మనుష్యుల కంటే, యీ మనుష్యులు తయారు చేసే యంత్రాల కంటే ఆకాశం




లోని ఆ గడియారాలే సరిఅయిన టైం చూపిస్తాయి. ఇప్పటికీ పల్లెటూ దిక్కులలో పొలానికి పోయిన రైతు మీనాన్న మాదిరిగా చేతికి గడియారం పెట్టుకోడుగా! అతనికి అన్నంవేళ ఎప్పుడో ఎలా తెలుస్తుంది? వాళ్లు సామాన్యంగా తొలి ఝాము కోడి కూయగానే నిద్దుర లేచి, తూర్పు దిక్కున తెల్ల రేఖలు ఆడుతుండగా చద్దిమూట వేసుకొని పొలానికిపోయి దున్నటం మొదలు పెట్టుతాడు. ఒకచోట చేతికర్ర నేలలోకి గుచ్చి వుంచుతాడు. ఆకలి అవుతున్న కొద్దీ ఆ కర్రనీడ ఎటు పడుతున్నదీ పరీక్షిస్తాడు. పొద్దుటింతల ఏక బారుగా సాగిన కర్రనీడ క్రమంగా తగ్గుకుంటూ వచ్చి సూర్యుడు నడినెత్తి మీదికి వచ్చాక అతి కురచయి పోతుంది. అప్పటికి తను కూడా తినే వేళ అయిందని రైతు గుర్తు తెచ్చుకొని ఎడ్లను ఓ చెట్టుకు కట్టివేసి తాను యింత బువ్వతింటాడు. ఇదంతా ఎందుకు చెప్పుతున్నా నంటే-నీడ లనుపట్టి ప్రొద్దు ఎంత పోయిందీ కనుక్కో వచ్చునని నీకు తెలియ చేయటానికే!"

(47-వ పేజీ చూడండి)



మా బామ్మ వుంది చూసే రూ!... ఆవిడకు వచ్చి నన్ని కథలు ఎవ్వరికీ రావు. మా తమ్ముడు "బామ్మా, చిన్న కథ చెప్పవూ" అని రోజూ రాత్రుల్లు మా బామ్మను వేధిస్తాడు కథ చెప్పమంటే మొదట విసుక్కుంటుందే కాని, తీరా కథ మొదలు పెట్టిందంటే మాత్రం ఆకథ వాయు మీగ మనోవేగాలతో పోవాల్సిందే. ఆకథకు అడ్డూ, ఆటంకం ఏమీ వుండదు. ఓనాడు యీ కథ చెప్పింది"

"పూర్వం ఒకవూళ్లో రామయ్య శెట్టి అనే ఆయన వుండేవాడు. అతను చాలా యుక్తిపరుడు తండ్రి సంపాదించి పోయిన ఒక యిల్లూ, యింటి ముందు తను పెట్టుకున్న చిన్న సరకుల దుకాణమూ! యివే అతని ఆస్తిపాస్తులు తను పెట్టిన సరకుల కొట్టుమీద విశేషంగా లాభం రాకపోయినా, భుక్తికి మట్టుకు గడిచి పోయేది ఏదో పెరట్లో వాదులుగూడ పెడ్తే కూర ఖర్చుగూడ తగ్గించుకో వచ్చునని ఓనాడు రామయ్య భార్య చిన్న సలహా యిచ్చింది. ఈ సలహా బావుందని రామయ్య పార పుచ్చు కొని పెరట్లోకి పోయి, ఒక మూల మట్టి పెల్లగిస్తూ వున్నాడు. అతని పారకు ఏదో తగిలి, 'ఖంగు'మని మ్రోగింది. రామయ్య ఆశ్చర్యంతో శబ్దం వచ్చినచోట పారతో మట్టి యిటు అటుపెల్లగించి చూశాడు ఏదో తళ తళ మెరుస్తూ కనిపించింది ఇంకా లోతుగా గొయ్యితవ్వి దానిని పైకి తీశాడు. అదొక బిందె పైన మూసిన కట్టివుంది ఆ బిందెను చూడగానే రామయ్య కళ్లుఆశతో



"నాణేలను కొట్లో యిలా వేలాడ గట్టటం నేను ఎక్కడా చూడలేదు!"

జిగేల్ మన్నాయ్! పూర్వపు రోజుల్లో వాళ్లు, ధనం బిందెల్లో పోసి, భూమిలో పాతిపెట్టే వాళ్ళని ఎప్పుడో తను చిన్నవాడుగా వున్నప్పుడు, తన తండ్రి చెప్పగా విన్నాడు. ఇదికూడా ఆ బాపతు ఏదో ఐవుంటుందని అతని వుద్దేశం! అందులో ఏముందో చూడకపోయినా డబ్బే వుంటుందని నమ్మకం. రామయ్యవొళ్లు పులకరించింది. పార అవతల పారవేసి బిందెను యింటిలోనికి తెచ్చాడు. భార్యను పిలచి వీధితలుపు వేసి రమన్నాడు. ఆవిడ కేమీ అర్థంగాక తికమక పడింది. కాని భర్త చేతిలోని బిందె చూసి, ఏదో విశేష ముంటుందని, వెళ్లి బయట తలుపులు వేసి చక్కా వచ్చింది. రామయ్య మంచి రోజు చూసుకొని బిందె కట్లును విప్ప వచ్చునని నిశ్చయించు కున్నాడు. మర్నాడు మంచిరోజు గాబట్టి రామయ్య సచేల స్నానం చేసి, బిందెను నట్టింటబెట్టి, దైవ ప్రార్థన చేస్తూ మెల్లగా, బిందెపైన వాసెన కట్టివున్న గుడ్డను తీసివేసి లోపల జాగ్రతగా పరీక్షించి చూశాడు.

"రామయ్య నిలువునా నీరైపోయి గొంతుకు తడి ఆరిపోయి, కొయ్యబారి పోయాడు. భర్త అవస్థచూసి భార్యకు గాభరా ఎత్తింది. పాపం! రామయ్య ఆశలన్నీ నిరాశలయ్యాయి! అతడు యిలా అవుతుందని కలలో గూడా అనుకోలేదు! అందులో డబ్బూలేదు, గిబ్బూలేదు...దాని నిండా, చచ్చిపోయిన తేళ్లు మట్టుకు పడి వున్నాయి.

"రామయ్య తెలివి గలవాడని కదూ చెప్పాను! దీనిలో తేళ్లువుంటే మానె! ఏదో రహస్యం వుంటుందని పించింది అతనికి. తేళ్లు బిందెల్లో పోసి పాతిపెట్టే ఆచారం గాని, అలవాటు గాని ఎవరికైనా వుంటుందా!...డబ్బైతే పాతి పెట్టడం విన్నాడు గాని, తేళ్లూ పాములూ బిందెల్లో పోసి పాతిపెట్టడం తనెక్కడా కన్నదీ లేదు, విన్నదీ లేదు! అందుచేత రామయ్య ఒక యుక్తి పన్నాడు.

మర్నాడు రామయ్య, నాలుగు తేళ్ళను బిందెలోంచి తీసి, తన కొట్టుకు నాలుగు మూలలా, నాలుగు త్రాళ్లతో వ్రేలాడ గట్టాడు. వెచ్చాలకు వచ్చే ప్రతివాడూ, ఆ తేళ్ళను చూసి ఆశ్చర్యపోయాడు.. రామయ్య అలా ఎందుకు కట్టాడో వాళ్ళకు అర్థంగాని విషయం! ఒకతను కారణం తెలుసుకోవాలని "ఏమండీ రామయ్యగారూ! మీ కేమైనా మతి పోయిందా ఏమిటి! తేళ్లు తెచ్చి కొట్టుముందు కట్టుకున్నారు!" అని అడిగేశాడు.

దానికి రామయ్య "అబ్బే! యీ మధ్య బేరాలు సాగటల్లేదు కదండీ! తేలు లక్ష్మి సమానమని ఎవరో చెబితే ఆ తేలు నైనా పూజిస్తే లాభిస్తుందేమో నని నా ఆశ! మరింకేం గాదు." అని సమాధానం చెప్పేశాడు.


"అలా రోజులు గడిచిపోతూ వున్నాయి. నిత్యం తేళ్లు అలా వ్రేలాడుతూనే వున్నాయి.

"ఒకనాడు మిట్ట మధ్యాహ్నము సుబ్బయ్యనే ఒకతను రామయ్య కొట్టుకు వచ్చాడు. రామయ్య అప్పుడే భోంచేసి వచ్చి కొట్టుమీద కూర్చున్నాడు. సుబ్బయ్యను "ఏమండీ ఏం కావాలి" అని అడిగాడు సుబ్బయ్య తనకు కావలసిన సరకులేవో చెప్పబోతూ పైన కట్టివున్న తేళ్లవంక ఆశ్చర్యంగా చూసి "ఏమండీ! మీరు చాలా అసాధ్యుడిలా వున్నారే! మీకు

ఎంతడబ్బు ఎక్కువగా వుంటే అవరికైనా మావంటి బీదవారికి దానం చేయాలి. లేకపోతే సంతర్పణాలూ, సమారాధనలు చేయిస్తే పుణ్యమన్నా లభిస్తుంది కాని, యిలా కొట్టుముందు కట్టుకుంటే లాభమేమిటండీ! అయినా డబ్బు తోరణాలలా వ్రేలాడ గట్టుకోవడం నేనెన్నడూ చూడలేదు” అన్నాడు రామయ్య వంక చూస్తూ. రామయ్య లోలోపల అనుభవించిన ఆనందానికి అంతులేకపోయింది. అప్పటికేదో సమాధానం చెప్పాలని “ఎబ్బే! డబ్బు ఎక్కువై కాదండీ!... అది సరే కాని, మీతో కాస్త పనుంది. మీరు యీవాళ మా యింటిలో భోంచేయాలి. ఏమంటారు! నా మాట త్రోసి పుచ్చకండేం!” అన్నాడు రామయ్య.

“సుబ్బయ్య చాలా బీదవాడు గనుక, ఒకపూట భోజనమైనా వుచితంగా వస్తే వచ్చినట్టే కదా అని సరేనని ఒప్పుకున్నాడు. రామయ్య దుకాణానికి తాళం బిగించి, అతనిని మర్యాదగా యింటిలోకి తీసుకొని వెళ్ళి కడుపునిండా భోజనం పెట్టించాడు. తర్వాత సావధానంగా కూర్చున్న తరువాత “ఏమండీ మీరు! చూస్తుంటే చాలా బీదవారిలా కనుపిస్తున్నారు! మీ సంగతి నాకు కాస్త దయయుంచి చెప్పాలి; తప్పదు.” అన్నాడు రామయ్య అతని సంగతి తెలుసుకోవాలనే కుతూహలంతో!

“మీరన్నట్టు నేను చాలా బీదవాడినే నండి. కాని మా పూర్వులు లక్షలు, లక్షలు గడించిన వారే నట. మా తాత అప్పట్లో రాజుగారి సైన్యంలో పెద్ద వుద్యోగం చేసేవాడు. పెద్దవాడవటం మూలాన వుద్యోగం చాలించుకొని, యీ వూరిలోనే, అతని స్వంతయింటిలో భార్యాబిడ్డలతో కాపురముండేవాడు. కొంత కాలానికి మా తాత మానాన్నకు వివాహముచేసి చనిపోయాడు. మానాన్న దుర్వ్యసనాలకు లోనై, వున్న డబ్బుఅంతా ఖర్చుపెడుతూ, నేను పుట్టేటప్పటికి, యింటిలో చిల్లిగవ్వ మిగలకుండా చేశాడు. నేను పుట్టిన తరువాత మానాన్నకు బుద్ధి వచ్చిందనుకుంటాను! ఈ వూరిలో ఉంటే మనకుఅచ్చు బడిరాదని,మా తాతలనాటియిల్లు ఒక వర్తకుడికి అమ్మివేసి, యింకొక వూరికి కాపురం మార్చాడు. అప్పటికి నాకు, మూడేళ్ళ వయసు! వూరు క్రొత్తదవటం మూలాన పనీపాటా దొర



ఒంటిగీత బొమ్మ— ఆదుర్తిబాల

కక, వున్న వెచ్చం - వెచ్చజేస్తూ కాలం గడిపాము. మా అమ్మ కొంత కాలానికి, జబ్బుచేసి చనిపోయింది. నేను పెద్దవాడినైన తరువాత మానాన్న గూడ యిహాన్ని చాలించాడు. నాకు మిగిలిందల్లా యింటిలోని పాత మట్టి పాత్రలు. ఏపనీ దొరక యాయవారం ఎత్తుకొని ఎలాగో కాలం గడుపుతూ యీవూరు వచ్చి, యిక్కడే వుంటున్నాను." అన్నాడు సుబ్బయ్య చనిపోయిన తల్లి దండ్రులు జ్ఞప్తికి రాగా, కళ్ళ వెంట నీళ్లు తెచ్చుకొని.

"రామయ్య యిప్పుడు నివసిస్తున్న యిల్లు, సుబ్బయ్య తండ్రి, రామయ్య తండ్రికి అమ్మివేశాడు. అది సుబ్బయ్య పూర్వుల యిల్లు. అందులో పూర్వుల్లో ఒకతను, చాలా డబ్బు గడించి, ఒక బిందెలో పోసి పాతిపెట్టాడట. కాలక్రమేణా, అతడు ఎవరికీ చెప్పకుండా చనిపోయాడు. రామయ్యవల్ల ఆ బిందె బయట పడింది. కాని ఆడబ్బు అతనిది కాకపోవడం వల్ల, రామయ్యకు, అవన్నీ తేళ్లులా కనిపించాయి. ఆడబ్బుకు సుబయ్య వారసుడు గనుక అతనికి యధా ప్రకారంగా డబ్బులాగే కనుపించింది." అని మా బామ్మ వివరించింది. "తర్వాత ఏమైంది!" మా చెల్లి మాతమ్ముడు, ప్రక్కింటి సరస్వతి, నేనూ అంతా ఏక కంఠంతో అడిగాము! మా బామ్మ చెప్పడం మొదలు పెట్టింది. మా తమ్ముడు రెప్పలు బరువుగా మూస్తూ తెరుస్తూ వున్నాడు.

"రామయ్య సుబ్బయ్య కథవిని 'అబ్బ! మీరు చాలా కష్టాలను భవించారండీ! ప్రతి మానవుడు కష్టాల్ని ఎదుర్కోవాలి. అప్పుడే గొప్పవారవుతారు? అంటూ' 'ఏమండోయ్! నేనొక వ్రతం చేయాలనుకుంటున్నాను. అందులో ఒక సద్బ్రాహ్మణుని చేత, ధనదానం పుచ్చుకోవాలని, నిశ్చయించుకున్నాను. తమరు సద్బ్రాహ్మణులు కనుక, మీచేతనే అర్ధదానం పుచ్చుకుంటాను.'' అని వినయ పూర్వకంగా అన్నాడు. సుబ్బయ్యఅందుకు అంగీకరించాడు మర్నాడు అనుకున్నట్టు రామయ్య ఏదో ఒక వ్రతం మొదలు పెట్టి, బిందెను తెప్పించి, సుబ్బయ్యతో ''మీరు యీ బిందెలోని నాణెములు, మీ చేతులతో స్వయంగా తీసి నా దోసిలిలో పోయండి" అని చెప్పాడు. సుబ్బయ్య అలా చేశాడు. సుబ్బయ్య చేతిలోంచి, ఎప్పుడైతే నాణేలు, రామయ్య దోసిలిలోకి వెళ్లారూ, అప్పుడే అవి తేళ్లులాగా కాకుండా నాణేలుగా రామయ్యకు కనుపించాయి. అది అన్యాయంగా తీసుకో గూడని సొమ్ముగనుక, న్యాయం ప్రకారం రామయ్య సుబ్బయ్యకు, కోరినంత ధనమిచ్చి పంపించి వేశాడు. తను సుఖంగా కాలక్షేపం చేస్తూ వున్నాడు.''

అని మా బామ్మకథ చెప్పడం ముగించింది. కథ ముగిసే సరికి, నేనూ బామ్మా మట్టుకు మేలుకొని వున్నాము. మిగతా వారంతా నిద్రాదేవివడిలో విశ్రాంతి తీసుకుంటూ వున్నారు.

★



విజ్ఞానవీధులు

"డాక్టర్"



సభ్యజాతుల పురోగమనంతో సరితూగడానికి వైజ్ఞానిక పరిశోధనలు ఎంత అవసరమో ఆ జాతుల పూర్ణజీవన విధానాన్ని అందుకోడానికి విజ్ఞాన విస్తృతికూడా అంత అవసరమూనూ మనకి జనసామాన్యము తమ జీవితాన్ని పూర్వుల నమ్మకాలతో కాక, తమ కళ్లతోనూ, చెవులతోనూ, మెదడుతోనూ అన్వయించుకుంటేనే గాని తరతరాల బానిసత్వమువల్ల చైతన్యము మరుగుపడిపోయిన మన జాతిలో నవజీవనము మొలకెత్తదు. ఈ శుభసన్నివేశము నాకాంక్షించి మా పాఠకులకు ఆధునిక విజ్ఞాన విభూతి దర్శనము కలిగించుటకని 'విజ్ఞాన వీధుల'ను నీ చిన్ని కిటికీ తెరచుచున్నాము. ఇందులో "ఆకాశము నీలంగా ఎందుకుంటుందీ? పందిరి క్రిందకంటె చెట్టుకింద చల్లగా వుంటుందేం? అనే ప్రశ్నలేకాకుండా "మొసలి జీవకారుణ్యము" వంటి సృష్టి చిత్రాలూ, 'భ్రమరకీట న్యాయమా? వంటి పూర్వ నమ్మకాలూ, 'పొయ్యి బూడిద ఉపయోగము' వంటి విజ్ఞానోపయోగాలూ ఇముడ్చగలము. పాఠకులీ శీర్షికను చక్కగా ఉపయోగించుకుంటూ తమకు తట్టిన సందేహాలను కూడా తీర్చుకుంటారని ఆశపడుతున్నాము.

1. ఆకాశం నిలంగా ఎందుకుంటుంది ?

అవును. ఎర్రగానో పచ్చగానో వుండక నీలంగా ఎందుకుంటుందీ ఆకాశమూ ? ఆకాశమే కాక సముద్రమూ, దూరపు కొండలూ కూడా నిలంగానే కనపడతాయెందుచేతా ?

అసలు ఏ పదార్థమేనా మనకి కనపడడానికి ఆధారం దానినుంచి మనకంటికి చేరే వెల్తురే. ఆకాశం నిలముగా కనపడుతున్నదంటే, ఆకాశము వైపునుంచి మన కంటికి అందే కిరణాలు నిలపు కిరణాలన్నమాట. "పట్టి అవకాశము సూర్య కిరణాల్ని మన వేపు తిప్పలేదు కదా? ఈ నీలపు కిరణాలను మన వేపు తిప్పే పదార్థమేమిటి ?" అని మొట్టమొదట అన్వేషించిన విజ్ఞాని టిండల్. ఈ అన్వేషణలో ఇతణ్ణి ఆకర్షించినది పొగయొక్క నీలపు రంగు. "నల్లని బొగ్గు కణాల్తో ఏర్పడినదే అయినా, పొగ నీలపు కిరణాల్నే ఎక్కువ పక్షపాతంతో విరజిమ్ముతూండడముచేత నీలముగా కనపడుతోంది. కనక గాలిలో తేలియాడే ధూళి-, బాష్ప-, బొగ్గు-కణాలు విరజిమ్మే నీలపు కిరణాల ప్రాబల్యము వల్లనే మిన్ను నీలంగా కనపడుతోంది" అని వాదించాడు టిండల్. ఈ వాదాన్ని సమర్థించడానికి రకరకాల పొగలు తయారుచేసి, వాటిలోంచి సూర్య కిరణాలు

(46-వ పేజీ చూడండి)

హకల్ బెరీ ఫిన్

మార్క్ ట్వేన్

బొమ్మరిల్లు సీరియల్

తరవాత కొంతసేపు ఎవ్వరూ మాట్లాడలేదు చివరికి యువకుడు నిట్టూర్పు విడుస్తూ,

"అయ్యో" అని మూలిగాడు.

"ఏమిటి 'అయ్యో' అంటావు?" అన్నాడు వృద్ధుడు.

"ఏముంది? ఇంత బతుకూ బతికి చివరికి దరిద్రప్పీనుగులతో గడపవలసి వచ్చిందిగదా, అని ఏడుస్తున్నాను,'' అంటూ ముక్కు చీదుకుని కళ్లు తుడుచుకున్నాడు.

"నీ మొహానికి మేము దరిద్రప్పీనుగుల్లాగా ఉన్నామా?" అని కొంచెం కోపంగా అడిగాడు వృద్ధుడు.

"అయినా, నాకింతకంటె మంచివాళ్ళ సావాసం ఎల్లా దొరుకుతుందిలే. చేతులారా చేసుకున్నది అనుభవించక తప్పుతుందా? మిమ్మల్ని నిందించటం నాదే పొరబాటు. మీదేమీ తప్పులేదు. అంతా నాదే. నేనే నాకీ అవస్థ తెచ్చి పెట్టుకున్నాను. ఎప్పుడో ఒక రోజున గుటుక్కుమంటాను. దాంతో నాపీడ విరగడై పోతుంది. నా కుటుంబం, ఆస్తి అంతా సర్వ నాశనమైపోయింది. నేనుమాత్రం ఉండి చేసేదేముంది?" అని ఇంకా గట్టిగా కళ్లు తుడుచుకో సాగాడు.

"అసలు సంగతేమిటో చెప్పకుండా ఏడుస్తావేమిటి?" అని కసిరాడు వృద్ధుడు.

"చెబితేమాత్రం లాభమేముంది? మీరు ఆర్పేవారా, తీర్చేవారా? నా జన్మరహస్యం—"

"నీ జన్మకొక రహస్యంకూడానా?"

"అవును. రహస్యం ఉంది. ఇంతవరకూ ఎవరికీ ఆ రహస్యం చెప్పలేదు. మీరు పెద్దమనుషులు కనక చెబుతున్నాను. నేను జమీందార్ల వంశంలో పుట్టాను."

యువకుడు తాను జమీందార్ల వంశం వాణ్ణని చెప్పగానే జిమ్ అదిరిపడ్డాడు. నేనుకూడా ఆశ్చర్యంతో కళ్లు పెద్దవిచేసి అతనివంకే చూడసాగాను. వృద్ధు డిలా అడిగాడు.

"నిజంగానే నా?"

"నిజంగానే. నాతోడు, మీ అందరితోడుగా చెబుతున్నాను. మా ముత్తాత బ్రిడ్జివాటర్ జమీందారుగారి పెద్దకొడుకు. ఆ ముత్తాతేం చేశాడంటేకిందటి శతాబ్దం ఆఖరులో ఈ దేశం పారిపోయి వచ్చాడు, స్వేచ్ఛావాయువులు పీల్చుకోటానికి. అప్పుడు ఆ ముత్తాత తమ్ముడు తన తండ్రి చనిపోగానే మాజమీందారీ స్వాధీనం చేసుకున్నాడు. మాముత్తాత కొడుకులకి, మనమళ్లకి రావలసిన ఆస్తి కాస్తా ముత్తాత తమ్ముడువంశంవాళ్లకి పోయింది. అంటే నాకు న్యాయంగా రావలసిన ఆస్తి మా దాయాదులకి పోయిందన్నమాట. ఆ ఆస్తి నాకు వస్తే నేనిల్లా కుక్కలాగా తరమబడుతూ, చిరుగుల గుడ్డలతో, మాసిన గడ్డంతో, పగిలిన హృదయంతో పిచ్చివాడిలా


తిరిగేవాడినా ?'' అని యువకుడు కుమిలి కుమిలి దుఃఖించ సాగాడు.

జిమ్‌కు యువకుడిమీద చాలా జాలివేసింది. నాకు కూడా జాలికలిగింది. ఉన్నతవంశంలో పుట్టి కూడా మాలాంటి దేశద్రిమ్మరిగాళ్ల ప్రక్కన కూర్చో వలసివచ్చినందుకు ఏమీ అనుకోవద్దని ఇద్దరం సముదాయించాలని ప్రయత్నించాము. మేము సముదాయించినకొద్దీ అతడు బిర్రబిగిశాడు. చివరి కొకరకంగా రాజీపడటాని కొప్పుకున్నాడు. ప్రపంచమంతా కాకపోయినా కనీసం మాలాంటి ఇద్దరు ముగ్గురైనా తన్ను ప్రభువుగా గుర్తిస్తే సంతృప్తిపడతానన్నాడు. జిమ్, నేనూ దీనికి ఒప్పుకుని ఏ పద్ధతిలో అతన్ని గౌరవించాలో చెప్పమన్నాం. అతడిలా చెప్పాడు: "నాతో మాట్లాడేటప్పుడు వినయంగా తలవంచి 'మహాప్రభూ!' 'స్వామీ!', 'ఏలినవారు' మొదలైన గౌరవపదాలు ఉపయోగించాలి. అడపా తడపా 'బ్రిడ్జివాటర్ ప్రభూ' అని కూడా అనవచ్చు. నేను భోజనం చేసేటప్పుడు ఒకరు చేతులు కట్టుకుని పక్కన నుంచుని సేవచెయ్యాలి. ఇతర సమయాల్లో కూడా నే నే దడిగితే అదల్లా చెయ్యాలి."

ఇదేమంత కష్టమని పించలేదు. అతడు భోజనంచేసే టప్పుడు జిమ్ అతి మర్యాదగా సేవచేశాడు. "ఏలినవారికి ఇది కావాలా ? అది కావాలా ?" అని మరీ మరీ బతిమాలి సేవచేశాడు. దాంతో యువకుడి కెంతో సంతోషం, సంతృప్తి కలిగాయి.

ఇంతసేపూ వృద్ధుడు మౌనంగా, దిగులుగా ఇదంతా గమనిస్తున్నాడు. బ్రిడ్జివాటర్ జమీందారుకు జరుగుతున్న పరిచర్యలన్నీ చూసి అతనికి పిచ్చెత్తి

(36-వ పేజీ చూడండి)




స్వప్న లోకంలో ఆలిస్


బొమ్మల కథ

ఆలిస్‌ని అరకు రాజుగారి దర్బారులో హాజరుపెట్టారు. రాణీగారిని హేళనచేసినందుకే కాకుండా, ఎవరికీ తెలియకుండా రాజ్యం ప్రవేశించినందుకుగాను కుట్రపన్నిన నేరానికికూడా విచారణ జరపాలన్నారు. తెల్లకుందేలు అభియోగం చదివింది. ఆలిస్‌ని చూసిన టోపీల పిచ్చివాడినీ పిచ్చికుందేల్నీ సాక్ష్యానికి లాక్కొచ్చారు పేకసైనికులు. టీ తాగుతూనే కుందేలు దర్బారుకి వచ్చింది. రాణీగారి 'వాడి పీక తీసెయ్, వీడి పీక తీసెయ్', అనే పాలిబొబ్బలతో అక్రమంగా సాగిపోతున్న న్యాయవిచారణకి ఆలిస్ కోపగించింది. అంతవరకూ భయభక్తులతో ప్రవర్తిస్తున్న ఆలిస్ దర్బారు నెదిరించింది. "మీ గొప్పేమిటి? అసలు మీరంతా పేకముక్కలు. ఉఫ్ అంటే ఎగిరిపోతారు" అంది ఆలిస్. 'ఆయ్' అన్నారు అరకురాజుగారు. ఆలిస్ జేబులో ముక్క తీసి కొరికింది. వెంటనే పెద్దదైపోయింది. 'ఉఫ్'అంది. రాజారాణీలతో సహా పేకదర్బారు గాలిలో ఎగిరిపోయింది. మళ్లీ ఉఫ్ అనడంతో ఆలిస్‌కి మెలకువవచ్చేసింది.


లేచి చూసేసరికి అక్క బుజం తట్టి లేపుతోంది. 'ఎంత చక్కటి కల' అనుకుంది ఆలిస్ కలలో కనపడిన పేకదర్బారు పూలతోటవంటి బొమ్మలూ కథలూ పుస్తకాల్లో ఉంటే చదువుకోడాని కెంత బావుంటాయ్ అనుకుంది ఆలిస్. కల పోయింది అంది ఆలిస్. అక్క నవ్వింది 'కథ అయిపోయింది' అంది.



ఆలిస్‌ని పేకదర్బారులో హాజరుపెట్టారు.




పిచ్చికుందేల్ని సాక్ష్యానికి లాక్కొచ్చారు.



“మీరంతా పేకముక్కలు ఉఫ్ అంటే ఎగిరిపోతాయి” అంది ఆలిస్.

★ విలియం షేక్‌స్పియర్ ★

ఇంత సువిశాల ప్రపంచంలో ఎక్కడో ఒకమూల ప్రతి నిముషమూ, ప్రతిక్షణమూ ఒక శిశువు జన్మిస్తూనే వుంటాడు. ఏదో ఒక ప్రాణి అంతరిస్తూనే వుంటుంది. ఏ శిశువు ఏమి సాధించబోయేదీ ముందుగా ఎవరు తెలుసుకోగలరు! 1564 వ సంవత్సరం ఏప్రిల్ 23 న ఇంగ్లాండులో స్ట్రాఫర్డ్-ఆన్-ఏవన్ అనే ఒక గ్రామంలో మామూలు స్థితిగతులున్న సంసారంలో ఒక బిడ్డడు పుట్టాడు. ఆబిడ్డడే పెరిగి పెద్దవాడై ప్రపంచాని కంతకు కనువిప్పు కాగలిగిన నాటకాలు రచించాడు. ఇంగ్లాండుచరిత్రలోనే 1530 ప్రాంతపు సంవత్సరాలు చమత్కారమైన ఒక యుగం. ముఖం మొత్తేటంతటి వైభోగం ఒకరనుభవిస్తే, పూటకూటికి గతిలేక మరొకరు అలమటించే వారు ఎలిజబెత్ రాణీ పరిపాలిస్తున్న ఆయుగంలో ఎందరో మహా మేధావులూ పుట్టారు; మరెందరో చరిత్రహీనులు పుట్టారు; గిట్టారు. 1·64 ఏప్రిల్ 24 న పుట్టిన ఆ శిశువుకు విలియం షేక్‌స్పియర్ అనే పేరు పెట్టారు;-అతని తల్లి తండ్రులు.



షేక్‌స్పియర్ జన్మస్థలం స్ట్రాట్‌ఫర్డ్ - ఆన్ - ఏవన్

ఇతడు చదువు కూడా ఎక్కువ చదవలేదు. ఆ గ్రామంలో వున్న చిన్న బడిలో చేరాడు కానీ, ఆ పంతులుకు బెత్తం ఆడించటంలో వున్నంత పట్టుదల పాఠం చెప్పటంలో లేదు. షేక్‌స్పియర్‌కైనా మామూలుగా పుస్తకాలు పుచ్చుకొని చదువుకోవటమంటే చిరాకు. సుందరమయ ప్రకృతిలో తిరుగుతూ రాయి రప్పా, వాగూ, పుంతా చెప్పిన మూగ పాఠాలు ఆప్యాయతతో నేర్చుకొనే వాడు.

13 ఏండ్ల బాలుడుగా వున్నప్పుడు తండ్రి వ్యాపారం తలక్రిందులై పేరుకైనా సాగుతున్న చదువుకు షేక్‌స్పియర్ స్వస్తి చెప్పవలసి వచ్చింది ఈతడు వుండే గ్రామసివారుల్లో మరొక చిన్న గ్రామం వుండేది. అక్కడ ఒక మాదిరి యిల్లుఒకటి దాసచుట్టూ చిన్నదే అయినా—చక్కనితోట. గేటుదగ్గర ద్వారపాలకులలా రెండు పెద్దచెట్లు. ఈయింటి యజమానికి ఏన్ హాత్‌వే అనే ఒక కుమార్తె వుండేది. అల్లరి చిల్లరిగా తిరుగుతున్న షేక్‌స్పియర్ కంటె యీ అమ్మాయి ఎనిమిదేండ్లు పెద్దదే అయినా వీరిద్దరికీ ఏర్పడ్డ స్నేహం క్రమేపి ప్రణయంగా పరిణమించింద. వీరిద్దరి ప్రణయం ఆ రెండు కుటుంబాల మధ్య చిచ్చులు రగుల్కొల్పింది. ఎలాగైతేనేం వీరు ఉభయులూ పెండ్లి చేసుకొన్నారు. పెండ్లి అయిన 6 నెలలలోనే బిడ్డ పుట్టింది. (పెండ్లి అయిన6 నెలలలోగా తండ్రి అయినందు వల్ల కూడా షేక్‌స్పియర్ పేరు చిరస్థాయిగా చెప్పకోటం జరుగుతున్నది.) మళ్ళీ సంవత్సరం తిరిగేసరికి కవల పిల్లలు పుట్టారు. ఇంట్లో చూడబోతే పొయ్యిలోకి, పొయ్యిమీదికి కొదవగా వుంటున్నది. అంతగా కోరి చేసుకొన్న ఆమెకూడా-యీ

బాధలు వీటివల్లనే కావచ్చు- ఎడమొగం పెడమొగం అయింది. ఇంటి బ్రదుకు యింత అధ్వాన్నం కాగా షేక్‌స్పియర్ గుండెచేత పట్టుకొని 1587లో లండన్ చేరాడు. లండన్ చేరీ చేరటంతోనే ఒక నాటకం కంపెనీలో యాక్టర్‌గా కుదిరి త్వరలోనే పైకివచ్చాడు ఒకవంక నాటకాలలో వేషాలు వేస్తూనే, నాటకాలు వ్రాయటానికి ప్రారంభించాడు. అదృష్టవశాత్తు యీతడు వ్రాస్తున్న నాటకాలు నాటకం కంపెనీ యజమానులకు నచ్చాయి. వారు వాటిని ప్రదర్శింపచేశారు. ప్రజాదరణకూడా లభించింది. అంతకు ముందునుంచీ నాటకాలు వ్రాస్తున్న రాబర్ట్ గ్రీన్ అనే ఆయనకు యీతనిపై అక్కసు పుట్టుకొచ్చి నానా దుర్భాషలు ఆడాడు అవతల ఆ రాబర్ట్ గ్రీన్ వుడుకొంటున్న కొద్దీ షేక్‌స్పియర్ యివతల యింకా పట్టుదలగా హాస్యరస ప్రధానమైన నాటకాలు కుప్ప తెప్పలుగా వ్రాసి పడవేశాడు. ఇలా కొంత కాలం గడిచింది. ఇంతలో యీతడు తాను పనిచేస్తున్న కంపెనీలో నుంచి మానివేసి వేరొక కంపెనీలో చేరాడు. అక్కడ చేరాక కూడా మరెన్నో నాటకాలు వ్రాశాడు. పెళ్ళాన్ని, పిల్లల్ని 1586లో వదిలిపెట్టి వెళ్ళిన షేక్‌స్పియర్ 1611 లో మళ్ళీ తన స్వగ్రామమైన స్ట్రాట్‌ఫర్డ్‌కు తిరిగి వచ్చి అరవై పౌనులు పెట్టి ఒక యిల్లు కొనుకొన్నాడు. 1616 లో అక్కడే అంతిమ శ్వాస వదిలాడు.



ఈతని నాటకరచనా పాటవాన్ని గురించి నాటినుంచీ నేటివరకు ఏటేటా ఎందరో మేధావంతులు ప్రశంసా పాత్రమైన విమర్శలు వ్రాస్తూనే వున్నారు. ఈ నాటికీ మన దేశంలోనూ, విదేశాలలోనూ కూడా వున్నత విద్యచదివే వారికి, ఏనాడో యీయన వ్రాసిన నాటకాలను చదువటం, వాటిపై విమర్శలు వ్రాయటం తప్పటం లేదు. ఇన్నివందల ఏండ్లపాటు యీయన వ్రాసిన పుస్తకాలకు యింతటి ప్రాధాన్యత నిలచి వున్నదంటే అందుకు కారణం ఏమైవుంటుందంట ! మానవ ప్రకృతిని ఆయన అర్థం చేసుకొన్నంత బాగా మరి ఏనాటక రచయితా అర్థం చేసుకోలేదు. అదే కారణం ! భార్యను అనుమానించే ప్రతి భర్తా కూడా ఏ యుగంలోనైనా సరే, షేక్‌స్పియర్ 'ఒథెల్లో' లో వర్ణించిన మానసిక ఆ వేదనలన్నీ అనుభవించక తప్పదు. ఒకపని చేయటమా, చేయక పోవటమా అనే సందేహం ఎవరి మనస్సును పట్టుకు పీడిస్తూన్నా వారు షేక్‌స్పియర్ చిత్రించిన హేమ్‌లెట్ పడిన అవస్థలన్నీ పడవలసిందే. నూనూగు మీసాల నూతన యవ్వనంలో ప్రేమ బంధాలలో చిక్కుకొన్న ప్రతి వ్యక్తీ, "యాజ్ యు లైక్ ఇట్" నాటకంలో "ఆర్లాండో" లాగా వేడి నిట్టూర్పులు విడువ వలసిందే. షేక్‌స్పియర్ వ్రాసిన ఒక్కొక్క నాటకాన్నీ చదువుతుంటే మానవుల నడతను గురించి యీతడు ఎంతసూక్ష్మంగా పరిశీలించాడో అనిపిస్తుంది. ఆనాటకాల్లో చరిత్ర దృష్ట్యా తప్పులు వుంటే వుండవచ్చు. అది వేరే విషయం. కానీ వాటిలో మెచ్చుకోదగిన విషయం ఏమిటంటే అవి మానవుల జీవితాన్ని అద్దంలో ప్రతిబింబింప చేసినంత స్పష్టంగా చిత్రించి చూపగలవు. అందుకే ఆయనకు యింతటి మహత్తర కీర్తిలభించింది.

—వి. ఎస్.

హకల్ బెరీ ఫిన్

(31-వ పేజీ తరువాయి)

నంత పని అయింది. ఊరికే గింజుకోసాగాడు. కొంత సేపైనతర్వాత యువకుడితో ఇలా గన్నాడు:

"ఇదుగో బ్రిడ్జ్‌వాటర్ గారూ! మీకొక్కరికే కష్టాలు వచ్చాయనుకోకండి."

"అబ్బే, ఎందుకనుకుంటాను?"

"నువ్వొక్కడివే ఉన్నత వంశంలో పుట్టావనీ, ఇంకెవ్వరూ పుట్టలేదనీ అనుకోకు."

"ఛా, ఛస్తే అనుకోను."

"నీ జన్మరహస్యంలాంటి దింకెవరికీ లేదనుకోకు," అని వృదుడు భోరుమని ఏడ్వసాగాడు.

"ఏయ్, ఏమిటా ఏడుపు? ఎందుకు?" అని అడిగాడు జమీందారు

"బ్రిడ్జ్‌వాటర్! నేనొక రహస్యం చెబుతాను. దాస్తావా?"

"ఓ. తప్పకుండా."

"బ్రిడ్జ్‌వాటర్! నే నెవర్నో తెలుసా? కీర్తిశేషుడైన డాఫిన్*ని నేనే."

నేనూ, జిమ్ ఈసారి ఇంకా ఆశ్చర్యపడ్డాము. జమీందారు అడిగాడు.

"ఎవరూ నువ్వు?"

"నిజం. సత్యప్రమాణకంగా చెబుతున్నాను. నీ ఎదురుగా ఈక్షణంలో నుంచున్న మనిషి చ ప్పోయ్యాడని అందరూ అనుకుంటున్న డాఫిన్; పదహారో లూయీ, ఆయనభార్య మేరీ ఆంటోయ్‌నెట్‌ల అల్లారుముద్దు బిడ్డ. నేనే పదిహేడో లూయీని."

"నువ్వా? డాఫిన్‌వా? పదిహేడో లూయీవా? ఊహూ. నేను నమ్మను. నీవయస్సుచూస్తే నువ్వు షార్లమేన్† చక్రవర్తివనిపిస్తున్నది. నీవాలకం చూస్తే నీకు ఏడువందల ఏళ్ళకు తక్కువుండవని తోస్తోంది."

"కాదు బ్రిడ్జ్‌వాటర్! నేనే డాఫిన్‌ని. నామాట నమ్ము. నేనింత ముసలివాడిలాగ ఉన్నానంటే దానికి కారణం నా కష్టాలు. నాతలమధ్యభాగంలో బట్టతల అయిందీ అంటే, మిగిలిన కాసిని వెంట్రుకలూ నెరిశాయీ అంటే—ఇంత చిన్నవయస్సులో ఇంత మునలివాలకం పడిందీ అంటె నే నెన్నికష్టాలుపడి ఉండాలో ఊహించుకోండి. మీరు చచ్చినంత ఒట్టు–నేనే ఫ్రాన్సుదేశానికి అసలు రాజును. పదిహేడో లూయీని. ఈ దిక్కుమాలిన అమెరికాలో కూడూ గుడ్డా లేక నీచవృత్తితో పొట్టనింపుకుంటున్నాను," అని వెక్కివెక్కి ఏడ్చాడు వృద్ధుడు. నాకూ జిమ్‌కూ బ్రిడ్జివాటర్ ప్రభువు మీదకంటే ఎక్కువ జాలి కలిగింది డాఫిన్‌మీద. ఎందుకంటే బ్రిడ్జివాటర్‌కు చిన్న జమీందారీమాత్రమే పోయింది. కాని డాఫిన్‌కు విశాలమైన ఫ్రెంచి సామ్రాజ్యమే పోయింది. అందుకని ఇంకా ఎక్కువగా వృద్ధుణ్ణి సముదాయించాము. కాని అతడు ఎంతకీ ఓదారలేదు. ఆత్మహత్య చేసుకుంటే కష్టాలన్నీ తొలగిపోతాయన్నాడు. బలవంతాన అతన్ని పట్టుకుని ఆపాము. చివరికి అతడు కూడా జమీందారులాగే రాజీపడ్డాడు. మహారాజును గౌరవించినట్టు గౌరవిస్తే, తనకు రాజ్యంలేకపోయినా ఫరవాలేదన్నాడు. అక్కణ్నించి వృద్ధుణ్ణికూడా మేము రాజమర్యాదలతో సేవించసాగాము. "మహారాజా!" అని సంబోధించేవాళ్ళం.

కాని ఇదంతా చూసి బ్రిడ్జివాటర్ గారికి వళ్లు మండిపోయింది. మొఖం ముడుచుకుని ధుమధుమ లాడసాగాడు. ఎంత ఏడ్చినా తను చిన్న జమీందారే నాయెను. వృద్ధుడేమో ఫ్రెంచిచక్రవర్తి ఆయెను. చక్రవర్తి కిచ్చిన గౌరవం సామంత ప్రభువు కివ్వమంటే ఎల్లా కుదురుతుందీ? అందుచేత అతడు చాలా చిన్నబుచ్చుకున్నాడు.

అతడు చిన్నబుచ్చుకోవటం చూసి డాఫిన్ ఎంతో ప్రేమగా, విశాలహృదయంతో అతన్ని ఓదార్చసాగాడు. తన తండ్రి పదహారో లూయీ బతి

---

*ఫ్రెంచి విప్లవం 1789 లో ప్రారంభమైంది. విప్లవకారులు 1793 లో ఫ్రెంచిరాజు పదహారో లూయీని, ఆయనభార్య మేరీ ఆంటోయ్‌నెట్‌నీ ఉరితీశారు. వారికొడుకు డాఫిన్ 1785 నుండి 1795 వరకూ మాత్రమే జీవించాడు కాని రాజ్యం చెయ్యలేదు. అతడు హకల్ బెరీ ఫిన్ కాలంనాటికి నిజంగా బతికే ఉంటే యాభైఏళ్ళకంటే ఎక్కువుండవు.

†షార్లమేన్ ఫ్రాన్సు సామ్రాజ్యానికి చక్రవర్తి. 742 నుండి 814 వరకూ జీవించాడు.

కున్నప్పుడు 'బిల్జ్‌వాటర్' ప్రభువులను ఎంతో ఆప్యాయంగా చూసుకొనేవాడనీ, చాలాసార్లు రాజభవనానికి రానిచ్చేవాడనీ చెప్పాడు. అయినా బ్రిడ్జ్‌వాటర్ గారికి డాఫిన్‌మీద కోపం తగ్గలేదు. చివరికి డాఫిన్ ఇలా అన్నాడు.

"బిల్జ్‌వాటర్! నువ్వనవసరంగా చిన్నబుచ్చుకోవటం నాకేమీ బాగాలేదు. మనం కలిసిఉన్నంత కాలం స్నేహంగా ఉండాలి గాని స్పర్థలు పెంచుకోవటం మంచిదికాదు. నేను నీలాగా చిన్నచిన్న జమీందార్ల వంశంలో పుట్టలేదూ అంటే అది నా తప్పుకాదుగదా! నువ్వు నాలాగా ఫ్రెంచిరాజులవంశంలో పుట్టలేదంటే అది నీతప్పుకాదుగదా! అంచేత ఉన్నదాంట్లో సర్దుకోవాలిగాని లేనిదానికోసం ఆరాటపడితే లాభమేమిటి?"

డాఫిన్ ఇలా అనేసరికి జమీందారుకి కొంత హృదయభారం తగ్గింది. ఆ తరవాత ఇద్దరూ స్నేహంగానే మసులుకోసాగారు. నాకూ, జిమ్‌కూ కూడా మనస్సు కుదుటపడింది. ఎందుకంటే పడవమీద ఉన్నంతకాలం అందరం స్నేహంగా ఉండాలిగాని లేకపోతే వ్యవహారం చెడుతుంది.

కాని ఈ కొత్తవాళ్ళిద్దరు దొంగముండా కొడుకులని గ్రహించటానికి నాకు ఆట్టే కాలం పట్టలేదు. వాళ్ళ ప్రవర్తన చూస్తే గొప్పవంశాల్లో పుట్టిన వాళ్ళని ఎవరూ అనుకోరు. నాచేత, జిమ్‌చేత సేవ చేయించుకోవటానికే ఇద్దరూ ఈ ఎత్తువేశారని గ్రహించాను. కాని ఆ ముక్క బైటికి అనలేదు. అంటే దెబ్బలాటకు తయారవ్వాలి. పడవమీద ఉన్నంత కాలం వాళ్లని "మహారాజా!" అనమన్నా, "ప్రభూ" అనమన్నా దేనికైనా సిద్ధమయ్యాను. వాళ్లు దగాకోర్లని జిమ్ గ్రహించాడో లేదో గాని నేనుమాత్రం వాడితో ఆ ముక్క చెప్పలేదు. చెప్పటం అనవసరం. మానాన్న దగ్గిర్నించి ఏం నేర్చుకున్నా, ఏం నేర్చుకోక పోయినా ఒకటిమాత్రం నేర్చుకున్నాను. మానాన్నలాంటి రౌడీవెధవలతో కాలం గడపటానికి వాళ్ల దోవన వాళ్లని పోనివ్వటమే మంచిమార్గమని అనుభవంవల్ల నేను గ్రహించాను. అదే ఇప్పుడు అమల్లోపెటాను.

20

తరవాత ఇద్దరు తోడుదొంగలూ మామీదికి దృష్టి కేంద్రీకరించారు. నేను, జిమ్ రాత్రిళ్లు ప్రయాణం చేస్తూ, పగటిపూట ఎందుకు ప్రయాణం చేయటంలేదో వారి కనుమానం కలిగింది. 'జిమ్ పారిపోతున్న నీగ్రో బానిసా?' అని అడిగారు.

"కాదు పారిపోతున్న బానిస అయితే దక్షిణ రాష్ట్రాలకి పారిపోతాడా ఎక్కడన్నా?" అని నేను సమాధానం చెప్పాను.

అవునని వాళ్లు ఒప్పుకున్నారు. కాని వారి అనుమానాలు పూర్తిగా తీరలేదు. అందుచేత నా కథ అంతా సవిస్తరంగా చెప్పాను. మానాన్న, అమ్మ, కుటుంబం యావత్తూ చనిపోయారనీ, నేనూ, మా బానిస జిమ్ మాత్రం మిగిలామనీ, బతుకు తెరువు చూసుకుందామని జిమ్‌ను వెంటబెట్టుకుని దేశాలమీద బయల్దేరానని, పగటిపూట ప్రయాణం చేస్తుంటే నదిలో పోయే ప్రయాణీకులు జిమ్ పారిపోతున్న బానిస అని అనుమానించి వాణ్ణి నాదగ్గిర్నించి లాక్కుపోవాలని ప్రయత్నిస్తున్నారనీ, అందుచేత మేము రాత్రిళ్లు ప్రయాణం చేస్తూ, పగటిపూట ఎక్కడో ఒకచోట మకాం చేస్తున్నామనీ కల్పించి చెప్పాను. ఇది నిజమని వాళ్లిద్దరూ నమ్మారు. పెద్దవాళ్లు తామిద్దరూ ఉన్నారు గనక పగటిపూట కూడా ఇకనుంచీ నిర్భయంగా ప్రయాణం చేద్దామని వాళ్ళన్నారు. నేను ఒప్పుకున్నాను

ఆరాత్రి నలుగురం కల్సి ప్రయాణం సాగించాము. ప్రభువూ, డాఫిన్ మా పడవమీది డేరాలో నేనూ, జిమ్ ఏర్పాటుచేసుకున్న పక్కలు ఆక్రమించారు. మా ఇద్దర్నీ రాత్రంతా ఆరుబయటే కాపలాగా ఉండమన్నారు. ఆరాత్రి కుండపోతగా వర్షం కురిసింది. వాళ్లిద్దరూ దర్జాగా డేరాలో పడుకోగా, మేము వానలో తడుస్తూ బయటే ఉండిపోయాము. తెల్లవారేముందు ఒడ్డున ఒకచోటపడవను ఆపి మకాం చేశాము.

పొద్దున భోజనాలైనాక డాఫిన్, జమీందారు చీట్లపేక తీసి కాసేపు ఆడారు. కొంతసేపటికి పేక మీద విసుగుపుట్టి మానేశారు. జమీందారు తన

సంచీలోంచి రకరకాల కరపత్రాలు తీశాడు. ఒక్కొక్కటే చదివాడు. ఒకదానిలో ఇలా ఉన్నది: ప్రపంచప్రఖ్యాతి వహించిన కపాలశాస్త్రజ్ఞుడు డాక్టర్ ఆర్మండ్ డి మాంటాల్బన్‌గా రిప్పుడే పారిస్‌నుంచి దిగారు. ఇవ్వాళ (ఫలానాచోట) ఉపన్యసిస్తారు. రేటు —పదిసెంట్లు." ఆ ప్రపంచప్రఖ్యాతి వహించిన కపాలశాస్త్రజ్ఞుడు తనే నన్నాడు, జమీందారు. ఇంకో కరపత్రంలో "ప్రపంచప్రఖ్యాతి వహించిన లండన్ నటుడు గారిక్ ఈవేళ (ఫలానాచోట) షేక్స్పియర్ నాటకం వేస్తున్నారు." అని వుంది. గారిక్‌కూడా తనే నన్నాడు జమీందారు. ఇల్లా ఒక్కొక్క కరపత్రంలో ఒక్కొక్క పేరుతో ఉన్నాడు అతడు. ఒకసారి దెయ్యాల మంత్రగాడుగా, మరొకసారి గారడీమని షి.గా రకరకాల వృత్తులు చేశాడు జమీందారు.

"కాని అన్నిటికంటే నాటకాలంటే నాకు బలే యిష్టం. మీరెప్పుడైనా నాటకాల్లో వేశారా మహా రాజా ?" అని అడిగాడు డాఫిన్‌ని.

"లేదు," అన్నాడు డాఫిన్.

"మీకు అభినయం నేర్పుతాను. కాస్త పెద్దదిగా ఉన్న పట్టణంలో దిగి షేక్స్పియర్ నాటకాలు వేద్దాం. 'మూడవ రిచర్డు' నాటకంలో కత్తియుద్ధం, 'రోమియో—జూలియెట్' నాటకంలో బాల్కనీ సీను వేద్దాం. ఏం ? బావుంటుందా ?"

"నీఇష్టం. ఏదైనాసరే చేద్దాం. డబ్బొచ్చేదైతే సరి. కాని నాకు అభినయం బాగా చేతకాదు. మా తండ్రిగారు రాజభవనంలో నాటకాలు వేయిస్తుండే టైముకి నేను పసిగుడ్డుని. ఇంతవయస్సు వచ్చాక నాకు అభినయం చేతనవుతుందంటావా?"

"ఓ. తేలిగ్గా."

"సరే. నాక్కూడా నాటకాలు వెయ్యాలని సరదాగా ఉంది. అస్తమానం పాత పద్ధతుల్లోనే డబ్బు సంపాయించాలంటే విసుగ్గా వుంటుంది. ఈ కొత్త పద్ధతి వెంటనే ప్రారంభిద్దాం"

జమీందారు డాఫిన్‌ని కూర్చోబెట్టుకుని సావకాశంగా 'రోమియో—జూలియెట్' కథంతా బోధపరిచాడు. తాను సాధారణంగా రోమియోవేషం వేసేవాడిననీ, అందుకని జూలియెట్ వేషం డాఫిన్ వేస్తే బావుంటుందనీ అన్నాడు.

"అదేమిటోయ్ బిల్జ్‌వాటర్ ! జూలియటు పదిహేనేళ్ళ అందమైన పిల్ల అంటున్నావుగదా ! ఈ బట్టతల, నెరిసినగడ్డం—వీటితో నేను జూలియట్ వేషం ఎల్లావేసేది ?"

"మరేం ఫర్వాలేదు. ఈ దేశంలో వాళ్ళకి అంత సూక్ష్మబుద్ధి వుంటే ఇంకేం ? మనం ఎల్లావేసినా నోళ్లు తెరుచుకుని చూడకపోతే అడగండి పైగా మీరు ఆడబట్టలు కట్టుకుంటారుగా. అందుచేత గడ్డం వున్నా ఆడదానిలాగానే వుంటారు. నాదగ్గిర నాటకం దుస్తులు చాలా ఉన్నాయి. ఇవి చూడండి," అంటూ జమీందారు తన సంచీలోంచి కొన్ని గౌనులు, రాజ వేషానికి పాత చెమ్కీ బురఖాలు, ఇంకా ఏమేమిటో దుస్తులు తీసి చూపించాడు. అవి చూసి డాఫిన్ సంతృప్తిపడ్డాడు. "జూలియట్ వేషమే కాదు. మరేవేషమైనా వెయ్యగల" నన్నాడు. తరవాత జమీందారు షేక్స్పియర్ పుస్తకంతీసి అక్కడక్కడ కొన్ని భాగాలు చదివాడు. చదువుతూ, ఎల్లా అభినయించాలో చూపించాడు. తరవాత పుస్తకం డాఫిన్‌కిచ్చి జూలియట్ పోర్షను కంఠతా పట్టమన్నాడు.

ఆరాత్రి మేము మళ్ళీ ప్రయాణం సాగించాము. నేనూ, జిమ్ యథాప్రకారంగా పడవ నడిపాము. జమీందారు, డాఫిన్ మాపక్క లాక్రమించి సుఖంగా నిద్రపోయారు. జిమ్ మెల్లిగా నన్నడిగాడు.

"హాక్‌గారూ ! మన ప్రయాణంలో ముందు ముందు ఇంకా ఇల్లాంటి రాజులు, జమీందార్లు తగులుతారంటారా ?"

"ఊహు. బహుశా తగలరు," అన్నాను.

"తగలకపోతే బతికిపోతాము. ఒకళ్లిద్దరైతే ఫరవాలేదు గాని ఎక్కువ మందైతే భరించలేము," అన్నాడు జిమ్.

21

తెల్లవారిన తర్వాత కూడా ఎక్కడా ఆగకుండా ప్రయాణం చేశాము: బాగా పొద్దెక్కిన తర్వాత జమీందారు, డాఫిన్ లేచారు. నదిలోదూకి కాసేపు ఈతలు కొట్టారు. భోజనాలైనతర్వాత డాఫిన్ నీళ్లలో కాళ్లు ఆడిస్తూ కూర్చుని "రోమియో—జూలియట్"లోతన భాగం బట్టీ పట్టాడు. బాగా

వచ్చిన తర్వాత జమీందారు, డాఫిన్ కలిసి తమతమ పోర్షన్లు సాధకం చేశారు. జమీందారు డాఫిన్‌కి అభినయంకూడా నేర్పాడు. చేతులు చెంప కాన్చుకోవటం, నిట్టూర్పులు విడవటం, సిగ్గు, ప్రేమ కనబరచటం అన్నీ నేర్పాడు. "అన్నీ బాగానే చేస్తున్నారు కాని, మహారాజా ! 'రోమియో!' అనేటప్పుడు మృదువుగా, హాయిగా అనాలి. గాడిద గొంతికొత్తి 'రోమియో !' అని ఓండ్రపెట్టినట్టు అనకూడదు. నెమ్మదిగా, ఎంతో ప్రేమతో అంటున్నట్టు దీర్ఘంగా 'రో — ఓ — ఓ—ఓ—మి యో—" అనాలి. తెలిసిందా ?" అన్నాడు.

'రోమియో — జూలియట్' సాధకం చేసిన తర్వాత రెండు పొడుగాటి కర్రలు తీసుకుని కత్తి యుద్ధం సాధకంచేశారు. జమీందారు తను మూడవ రిచర్డురాజుగా వేస్తాననీ, డాఫిన్‌ని తన శత్రువుగా వెయ్యమనీ చెప్పాడు. వాళ్ళ కత్తియుద్ధంతో మా పడవ ఊగిసలాడిపోయింది. కాని గుండ్రంగా ఒకరి చుట్టూ ఒకరు తిరుగుతూ, పొంచి పొంచి చూస్తూ వాళ్లు కత్తియుద్ధం చేస్తుంటే నాకూ, జిమ్‌కూ మహా సరదాగా ఉంది. కొంతసేపటికి డాఫిన్ ముసలి వాడవటం వల్ల అలిసిపోయి కాలు జారి నీళ్లలో పడ్డాడు. తరవాత కొంతసేపు ఇద్దరూ పిచ్చాపాటి మాట్లాడు కున్నారు. జమీందారు అన్నాడు:

"చూడండి మహారాజా ! మనం వేసే నాటక ప్రదర్శనం పరమాద్భుతంగా ఉండాలి. చూసినవాళ్లెవరూ జీవితాంతం వరకూ మరిచి పోలేనట్టుగాఉండాలి. అందుకని హామ్లెట్ నాటకం కూడా కొంత వేద్దాం. చాలా బావుంటుంది. హామ్లెట్ స్వగతంమీకువచ్చా?"

"ఏమిటది ?"

"హామ్లెట్ స్వగత మండీ. 'టుబీ ఆర్ నాట్ టుబీ" అని మొదలవుతుందే అది."

"ఊహు. రాదు."

"అబ్బ. పరమ గొప్పగా ఉంటుంది లెండి అది. ఆ స్వగతం మనం ప్రదర్శించాలే కానిహాలు హాలంతా నిండిపోదూ ? అంత గొప్ప సాహిత్యం ప్రపంచంలో ఇంకోటి లేదు. షేక్స్పియర్ మహాకవిగనక అది రాయగలిగాడు. దాన్ని మీకు నేర్పుతాను. వినండి," అని ఏదో పొడుగాటి ఉపన్యాసంచదివాడు. డాఫిన్‌కు ఆడప న్యాసనంవచ్చింది. కొద్దిసేపట్లోకంఠతాకూడావచ్చేసింది.

అప్పటికి మేము ఆర్కెన్సాస్ రాష్ట్రీ తీరంలో ప్రయాణం చేస్తున్నాము. మొదట కనిపించిన పట్టణంలో పడవ ఆపాము. జమీందారు, డాఫిన్, నేనూ ఊళ్లోకి వెళ్ళాము. జిమ్‌ను పడవలోనే ఉంచాము. వాణ్ణి పారిపోతున్న నీగ్రో అని ఎవరూ అనుమానించకుండా కాళ్లు, చేతులు కట్టివేసి వెళ్ళాము.

పట్టణంలో జమీందారు ఒక అచ్చుఆఫీసుకు వెళ్లి కొన్ని కాగితాలు అచ్చుకొట్టించాడు. ఆ కాగితాలు ఊళ్లో ప్రతిగోడకి, ఇంటికి అంటించాము. ఆ కాగితాలమీద ఇలా ఉన్నది;

నాటక ప్రదర్శనం !
అద్భుతమైన ఆకర్షణ!!
ఒకరాత్రిమాత్రమే !!!
ప్రపంచప్రఖ్యాతి గాంచిన
లండన్‌నటులు
డేవిడ్ గారిక్
ఎడ్మండ్‌కీన్ ఇచటకువిచ్చేసిన సందర్భంలో షేక్స్పియర్ మహాకవి రచించిన
"రోమియో—జూలియట్" లోని
బాల్కనీసీను !! బాల్కనీసీను !!
రోమియో—డేవిడ్ గారిక్. జూలియట్— ఎడ్మండ్‌కీన్. తదితర ప్రఖ్యాత నటీనటులు.
అద్భుతము ఉద్రేకపూరితము భయంకరము నగు కత్తియుద్ధముకూడ ప్రదర్శింపబడును.
త్వరపడుడు ! త్వరపడుడు !!
పురజనుల కోరికపై హామ్లెట్ స్వగతముకూడ ఎడ్మండ్‌కీన్‌గారిచే ప్రదర్శింపబడును.
యూరప్‌లో అత్యవసర కార్యక్రమ ముండుటచే ఒక్కరాత్రి మాత్రమే.
త్వరపడుడు !
ఆలసించిన ఆశాభంగము!!
రేటు—25 సెంట్లు. పిల్లలకు, నౌకర్లకు 10 సెంట్లు మాత్రమే !
కొత్తనటులు! కొత్తదుసులు ! కొత్తఆకర్షణ !

ఈకాగితాలు ఊరంతా అంటించాము. జనం విరగబడి వస్తారనీ, చాలా డబ్బు వసూలవుతుందని జమీందారు అంచనా వేశాడు. (ఇంకా వుంది)



'రోహిణీపిక్చర్స్'వారి పెంజన్స్‌లో ప్రతాప్ (కాంతారావు)



పీపుల్స్ వారి "పల్లెటూరు"లో
సుగుణ (సావిత్రి) తల్లిపోయినపిల్ల లలిత (కృష్ణవేణి)ని సముదాయిస్తోంది.

ఈ ఏడాది చిత్రాలు

క్రిందటి సంవత్సరం సుమారు 22 తెలుగుచిత్రాలు వెలువడ్డాయి. వీటిలో చాలావరకు జానపదచిత్రాలే. ఒకటి రెండు తప్పిస్తే మిగతా జానపదచిత్రాలన్నీ ఆర్థికంగా దెబ్బతిన్నాయి. ఈ ఏడాది విడుదలఅయినవి, నిర్మాణంలో ఉన్నవి అన్నీ కలిపి 30 పైగా తెలుగుచిత్రాలున్నాయి. వీటిలో సుమారు మూడువంతులు సాంఘిక చిత్రాలు. దీన్నిబట్టిచూస్తే జానపదచిత్రమైనంతమాత్రాన, ప్రముఖ నటీనటులు పాల్గొన్నంత మాత్రాన ఆర్థికంగా విజయం పొందలేమన్న విషయం నిర్మాతలకు తెలిసివచ్చినట్లు తోస్తుంది. అందుకే ఈ సంవత్సరం కొత్తగా సంస్థలు స్థాపించినవారు, పాతవారూ కూడా పలువురు సాంఘిక చిత్రాలవైపుకు మొగ్గుతున్నారు. ఇది ఒకవిధంగా సంతోషించదగిన విషయమే.

జానపదచిత్రాలలో కథ ఎంత అసంబద్ధమైనదైనా పాటలలో, తారలలో, సెట్టింగులలో ఆకర్షణగా ఉంటం మూలాన ఒకప్పుడు తెలుగుప్రేక్షకులు వాటిని ఆదరించారు. కాని జానపదచిత్రాలు ఒకదానికొకటి నిర్జీవమైన అనుకరణగా తయారు కావటంతో అవి దెబ్బతినక తప్పలేదు.

జానపదచిత్రాలు దెబ్బతినటానికి మరొక కారణం ఉన్నది. ఈ చిత్రాల మూలంగా మన సినిమారంగంలో జాతీయత చచ్చిపోయింది. సంగీతం, నృత్యం, దుస్తులు, అభినయం అన్నీ ఇతరదేశాల చిత్రాలనుండో, హిందీ చిత్రాలనుండో ఎరువు తెచ్చుకోబడినై. విదేశీయ సంగీత బాణీలను, నృత్యాన్ని హేయంగా అనుకరించటంవల్ల మొదట వాటినే వేలంవెర్రిగా చూసిన ప్రేక్షకులు విసుగెత్తిపోయారు. అద్భుతమైన కర్ణాటకసంగీతము, భరతనాట్యము సృష్టించిన మన దేశీయులు ఇతర దేశాల వారినిగాని, హిందీవారినిగాని, అనుకరించవలసిన అవసరంలేదు. అయితే మన సంగీత, నృత్యకళలు వందఏళ్ల క్రితం ఉన్నచోటనే ఉన్నాయి. ప్రజానీకానికి అవి అందుబాటులో లేవు. వాటిని నేటి అభిరుచులకు, వాతావరణానికి అందుబాటులోకి తేవలసిన బాధ్యత చిత్రనిర్మాతలపైనే ఉన్నది. తీసుకునే కథలలోను, కథను పోషించటానికి అవసరమైన ఇతర ఉపకళల

లోను మన జాతీయతను ప్రతిబింబించగలిగినప్పుడే మన చిత్రాలస్థాయి పెరుగుతుంది.

జానపదచిత్రాలని పేరు పెట్టుకుని కూడా జాతీయతకు వేరుపురుగులుగా తయారైన చిత్రసరుకును ప్రేక్షకులు తృణీకరించటం ముదావహమైన సంగతి. ప్రేక్షకబాహుళ్యం ఇప్పుడిప్పుడే వాస్తవ పరిస్థితుల అసలు స్వరూపాన్ని గుర్తించగలుగుతున్నది. జీవితం, దాని తాలూకు వివిధ సమస్యలు వారి దృష్టిని బలాత్కారంగా తమవైపు ఆకర్షించుకొంటున్నవి. ఈ సమయంలో చిత్రనిర్మాత జీవిత సమస్యలను ప్రతిబింబించే చిత్రాలనే నిర్మించటం అవసరం.

ఈ దృష్ట్యా చూస్తే ఈ సంవత్సరం చిత్రాలలో సాంఘికచిత్రాలే ఎక్కువగా ఉండటం హర్షించదగినది. అయితే సాంఘికచిత్రాలకు కూడా జానపదచిత్రాలకు పట్టిన జాడ్యమే పట్టే ప్రమాదం లేకపోలేదు. ఈ సంవత్సరం విడుదలైన కొన్ని సాంఘికచిత్రాలు చూస్తే పేరుకు సాంఘికమేగాని విషయంలోను, నిర్వహణంలోను జానపదాలే ననిపిస్తున్నది. వర్తమాన కాలంలో కథ జరిగినట్టు చూపించినంత మాత్రాన చిత్రం సాంఘిక మనిపించుకోదు. అలాగే కొన్ని వందల ఏళ్ళక్రితం కథ జరిగినదన్న మాత్రంచేత చిత్రం చారిత్రకమో, జానపదమో అయిపోదు. సాంఘిక చిత్రం సాంఘిక సమస్యలను ప్రధానంగా పరిగణిస్తుంది. వ్యక్తిగతసమస్యలను ఉపాంగాలుగా మాత్రమే చిత్రిస్తుంది. అంటే వ్యక్తికి ప్రాధాన్యం ఉండదని అర్థం కాదు. వ్యక్తిని సంఘంనుండి దూరమైన వాడుగా కాక సంఘజీవిత సమస్యల నెదుర్కొనేవాడుగా, సంఘంలో భాగంగా చిత్రిస్తుంది. ఈ విషయాన్ని అమలులో పెట్టేదాకా మన సాంఘికచిత్రాలు సాంఘిక మనిపించుకోవు.

సాంఘికచిత్రాలకు డబ్బురాదనే వాదన ఒకటున్నది కాని సరియైన సాంఘిక చిత్రానికి డబ్బురాదనే భయం అనవసరం. గతంలో మాలపిల్ల, రైతుబిడ్డ మొదలైన చిత్రాలు బాగానే డబ్బు గడించాయి. కాని అదేమాదిరి చిత్రాలు ఇప్పుడు తీస్తే డబ్బు రాకపోవచ్చును ఇప్పటి ప్రధాన సమస్యలను ప్రజానీకానికి సూటిగా గుచ్చుకునేలాగ చిత్రాలు తీయటం అసాధ్యమైన పనేమీకాదు. ఇందుకు చిత్రనిర్మాతలు కొత్తరచయితలను, కొత్తడైరెక్టర్లను, కొత్త భావాలను సినిమారంగంలోకి ఆకర్షించవలసిన అవసరం ఎంతైనా వున్నది. ఇలా జరక్కపోతే చిత్రాలు సాంఘికమని పేరు పెట్టుకున్నా ఒకటే; జానపదమని పేరు పెట్టుకున్నా ఒకటే.

ఏమైనా జానపదచిత్రాలకు కాలం చెల్లిపోయినట్టే తోస్తుంది వర్తమానాన్ని ధైర్యవంతంగా, ప్రజాశ్రేయస్సు దృష్టిలో



రాగిణీవారి "ధర్మదేవత"లో శాంతకుమారి, మోహన్.



సౌందర్య పిక్చర్స్‌వారి "ప్రేమజాలం"లో బుక్ అయిన కుమారి టి. ఆర్. రాధ.

పెట్టుకుని చిత్రించే సాంఘిక చిత్రాలకు అదను వచ్చినట్లు తోస్తోంది. ఇందువల్ల భిన్నమైన సాంఘిక చిత్రాలు ఆర్థికంగా దెబ్బతింటే ఆశ్చర్యపడవలసిన అవసరం లేదు.


చిత్ర సమీక్ష:

"రాణి"

జూపిటర్ వారి "రాణి" తమిళ చిత్రం గత 25వ తేదీన పారగన్ టాకీస్‌లో పత్రికా ప్రతినిధులకు చూపబడింది. భానుమతి, బాలచందర్ నాయికానాయకుల పాత్రలు ధరించారు. మిగతా పాత్రధారుల్లో ఎక్కువమంది అపరిచితులు. చిత్ర నిర్మాత: ఎమ్. సోమసుందరం; డైరెక్టరు: ప్రసాద్; సంగీతం. సి. ఆర్. సుబ్బరామన్; నృత్యం: వేదాంతం రాఘవయ్య, హీరాలాల్.

సుదీర్ఘమైన చిత్రం; కథ త్రికాలాలలో ఎప్పుడైనా జరిగివుండవచ్చును. అనగనగా ఒకరాజుకు ఒక కూతురున్నది. ఆమెను చిన్నతనంలోనే ఆటవికులు ఎత్తుకుపోయి పెంచుతారు. ఆటవిక నాయకుడామెను కామిస్తాడు. ఆమె రాజుగారి కొలువులోగల ఒక సిపాయిని కామిస్తుంది. అనేక సందర్భాలలో సిపాయిని రాజకుమార్తె రక్షించటం, రాజకుమార్తెను సిపాయి రక్షించటం, ఒకరిపై ఒకరు అనుమానం పడటం, చివరికి ఆటవిక నాయకుడు చనిపోవటం, రాజుగారికి కుమార్తె తిరిగి దక్కటం, ఆమెకు సిపాయికి వివాహం జరగటం జరుగుతుంది.

ఈ చిత్రంలో భానుమతి ఆటవికుల గూడెంలో పెరిగిన రాజకుమార్తె (రాణి)



అంజలివారి "పరదేశి"లో నాగేశ్వరరావు, గణేశన్

గానూ, బాలచందర్ ఆమె ప్రేమికుడైన సిపాయిగాను నటించారు. భానుమతి నటన, పాటలు చిత్రానికి ప్రాణంపోశాయి. చిత్రంలో అక్కడక్కడ హాస్యం కూడా ఉన్నది. నటీనటులు అందరూ సాధ్యమైనంత వరకూ హాలీవుడ్ తారల అభినయం అనుకరించ ప్రయత్నించారు. కథ కూడా శీఘ్రవేగంతో జరిగే అనేక క్లిష్టసన్నివేశాలతో కూడి ఉన్నది. రీటాహేవర్త్, గ్లెన్‌ఫోర్డ్ నటించిన "లవ్స్ ఆఫ్ కార్మెన్" అనే ఇంగ్లీషు చిత్రానికి ఈ కథ ముప్పాతిక మూడు వంతులు నకలు వినోదప్రధానమైన ఈ చిత్రం ఆర్థిక విజయం పొందే అవకాశం ఉన్నది

సినిమా వార్తలు :

"ప్రేమజాలం"

కళాపోషకులుగా దక్షిణ దేశంలో ప్రసిద్ధిగన్న శ్రీ సేతూర్ జమీందారు గారు చిత్ర నిర్మాణానికి పూనుకున్నారు. సౌందర్య పిక్చర్స్ అనే పేరుతో "పాశవలై" అని తమిళ భాషలోనూ, "ప్రేమజాలం" అని తెలుగులోను రెండు చిత్రాలు తీస్తున్నారు. స్టూడియో స్టార్ కంబైన్సు. డైరెక్టరు శ్రీ భాస్కర్. జమీందారు గారు దర్శకత్వం పర్యవేక్షిస్తారు. ఈచిత్రాలలోనికి పలువురు కొత్త తారలను బుక్ చేశారు. కుమారి టి. ఆర్. రాజకుమారి ప్రధానభూమిక నిర్వహిస్తోంది. ఈమె బ్రాహ్మణ వంశానికి చెందినది. కోలంగోడు రాజాగారి పాఠశాలలో కథాకళి, భరతనాట్యం శాస్త్రోక్తంగా అభ్యసించింది. ఈమెకు మంచి నాటకరంగానుభవం కూడాఉన్నది. తెరపై కూడా త్వరలో ప్రఖ్యాతి పొందవచ్చును.

"నాయిల్లు"


అవర్ ఇండియా ఫిలిమ్స్ వారి "నాయిల్లు" చిత్రం సగంవరకూ పూర్తయింది ఈ చిత్రానికి శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి, యడవల్లి లక్ష్మీ నారాయణ గార్లు పాటలు, మాటలు వ్రాస్తున్నారు. శ్రీ వి. నాగయ్యగారు దర్శకత్వం, సంగీతం నిర్వహిస్తూ చిత్రంలో నాయక పాత్ర కూడా ధరిస్తున్నారు. ఛాయాగ్రహణం రహమాన్. నాయికపాత్ర రాజకుమారి ధరిస్తున్నది. క్రొత్తతార మిస్ విద్య ప్రాధాన్యంగల భూమిక నిర్వహిస్తున్నది. వీరు కాక లింగమూర్తి, దొరస్వామి, రామశర్మ, గిరిజ, బి. వి. కుటుంబరావు, పిల్లల పాత్రలు సుధాకర్, కృష్ణమూర్తి, లక్ష్మి నటిస్తున్నారు."

గత శతాబ్దపు ఇంగ్లీషు రచయిత శామ్యూల్ బట్లర్ వ్రాసిన "*The way of all flesh*" అనే నవల "నాయిల్లు" చిత్రానికి కథ సమకూర్చినది బట్లర్ నవల ప్రాశస్త్యం పరిచితమైనదే కనుక "నాయిల్లు" చిత్రం మన సినిమా రంగంలో క్రొత్త ఒరవడిని దిద్దగలదని ఆశించవచ్చును.

★



విజయవారి "చంద్రహారం"లో ధూమకేతువుకు తగిన మంత్రి సమయానికి దొరికాడు. ధూమకేతువు (రేలంగి), విశ్వపరాయుడు (జోగారావు) భటులు (పద్మనాభం, కె. వి. ఎస్. శర్మ) సీనా (సరళ)



"అలా పోట్లాడుకోవచ్చా? తప్పుకాదూ?"
అవర్ ఇండియావారి "నాయిల్లు"లో నాగయ్య, సుధాకర్, కృష్ణమూర్తి.

విజ్ఞాన వీధులు

(20-వ పేజీ తరువాయి)

పంపి ఆ వెలుగులో అన్ని పొగలూ నీలముగానే కనపడతాయని నిరూపించాడు కూడాను.

ఇంత మట్టుకు ఇది సరిగ్గానే వుంది. కాని "కుంభవృష్టిగా వాన కురిసి గాలిలోని ధూళి కణాలన్నీ కడుక్కుని పోయిన త్వర్వాత కూడా ఆకాశం నీలంగానే - మరింత దట్టమైన రంగుతో-కనపడు తుందే? మరి అలాంటప్పుడు ధూళి కణాలు పక్షపాతంతో విరజిమ్మిన నీలపు కిరణాలే ఆకాశాన్ని నీలంగా కనపరుస్తున్నాయని ఎలాగ అనగలము?" అని పూర్వపక్షము చేశాడు ర్యాలే. ధూళి దిగిపోయిన తర్వాత మిగిలేది గాలి కనక, ఈ గాలి కణాలే తమమీదపడిన వెల్తురులోని నీలపు కిరణాల్ని ఎక్కువగా విరజిమ్మి ఆకాశపు నీలపు రంగుకి కారణమౌతున్నాయని సిద్ధాంతము చేశాడు ర్యాలే.

సముద్రం నీలంగా కనబడడానికి కారణం ఇక సులువుగా చెప్పకో వచ్చును. సముద్రంలో చొరబడే సూర్యరశ్మిలోని నీలపు కిరణాల్ని నీటికణాలు అన్ని వేపులకీ విరజిమ్ముతున్నాయి. ఏతావాతా సముద్రము నుంచి మనకంటికి చేరేవి ఈ నీలి కిరణాలే కనక సముద్రము మొత్తం మీూద నీలముగా కనబడుతుంది.

పొగమంచు యొక్క నీలపు రంగుకూడా ఇలాగు ఏర్పడినదే. చిన్న చిన్న మంచునీటి కణాలు గాలిలో దట్టంగా వున్నప్పుడే పొగమంచు ఏర్పడుతుంది. ఈకణాలన్నీ నీలపు కిరణాల్నే ఎక్కువ విరజిమ్మడము వల్ల పొగమంచూ మొత్తమీూద నీలంగా కనబడుతుంది. పొగమంచు దట్టంగా ఆవరించినప్పుడు, ఆ మంచుకి వెనకవైపున వున్న ఇళ్లూ, చెట్లూ కనబడవన్న సంగతి అందరికీ తెలుసును. వాటి నుంచి మనవైపు వచ్చే కిరణాల్ని దట్టంగావున్న పొగమంచు కణాలు విరజిమ్మేస్తాయి. కనక వాటిరూపు కనేబడదు.

డబ్బు డబ్బు డబ్బు

(15-వ పేజీ తరువాయి)

ఉదయం ప్రయాణానికి సిద్ధమయి బయలుదేరితే జేబులో కానీలేదు. అతనికి నడుం యిరిగినట్టయింది. అప్పటినుంచి సాయంత్రం ఆరు గంటల వరకు కనపడిన ప్రతిమిత్రుడ్ని అడిగాడు. చివరకు విసుగు చెంది విసుగుచెంది ఎంతో బాధపడుతూ అడగవద్దనుకున్న సుబ్బారావును అడిగాడు. సుబ్బారావు తనదగ్గర లేకపోయినా ఎక్కడో అప్పుతెచ్చి సర్దితే నేడు ప్రయాణమయ్యాడు.

బండిగగ్గోలు పెడుతూ పోతూనేవుంది. రాము మనస్సు వడిగా వడివడిగా పరుగిడుతూనే వుంది. అక్కడ ఏం జరిగిందో? మామగారు యిప్పుడు దాకా ఎందుకు వున్నావంటే ఏమి చెప్పాలి? అసలు చేసుకున్న భార్య అడిగితే ఏంవంక చెప్పాలి? డబ్బు లేదంటాడా? ఊఁహూఁ అనలేడు. ఈ విధంగా తర్కించుకుంటూనే వున్నాడు. బండి బందరు చేరుకుంది. రాము త్వరగా త్వరత్వరగా దిగి అత్తవారింటికి బయలుదేరాడు, సిగరెట్టు కాల్చుకుంటూ.

భయపడుతూ భయపడుతూ యింట్లోకి అడుగుపెట్టాడు. రాము మరదలు ఎదురై— "అక్కా! బావ వచ్చాడే! నీవుగెలిచావు! నేను ఓడాను." అంటూ వెనక్కి తిరిగి గదిలోకి పరుగెత్తింది. రాము గెలవటం మాట వినేటప్పటికి నిశ్చేష్టుడై ఆ ప్రక్కన పడివున్న కుర్చీలో చతికిలబడ్డాడు.

సరస్వతి—'పుట్టబోయే కొడుకుకంటే నా మీాద ఎక్కువప్రేమ వుంటుందని నేను చెప్పలేదటే!' అంటూ నవ్వుతూ రాము దగ్గరకు వచ్చింది. రాముకు యిదంతా అగమ్యగోచరంగా వుంది. అదేమిటి? మొన్న మూడు రోజుల నాడు కొడుకు పుట్టాడని కబురుచేశారు. యింకా సరస్వతి ప్రసవించనే లేదా?

సరస్వతి—'ఏమండి! అబ్బాయి పుట్టాడని కబుర్లు చేస్తే రాలేదేమండీ?' అనడిగింది. రాము—'నెమ్మదిగా వచ్చే వాడిని. ఇంతకీ అబ్బాయి యేడీ' అంటూ కొంటెగా చూచాడు సరస్వతి వంక.

సరస్వతి—'నిద్రపోతున్నాడులేండి!' అన్నది నవ్వుతూ.

కమల నవ్వుతూ—'బావా మీా అబ్బాయి మా అక్కాయి బాగున్నారా?' అనడిగింది.

రాము నవ్వి వూరుకున్నాడు. అతనికి జరిగిందేమిటో అసలు అర్థం కాలేదు; అప్పటికీ యిప్పటికీ. అతను దానిని గురించి తరువాత కూడ ఎవర్ని అడగలేదు. ★

గడియారం చెప్పిన కథ

(24-వ పేజీ తరువాయి)

"అవును. అది నాకూ అనుభవమే."

"నీకు ఎలా అనుభవం?"

"మధ్యాహ్నం 12 గంటలయ్యేసరికి నాకు కడుపులో ఆకలి కరకరా వేయటం మొదలు అవుతుంది. ఒంటిగంట అయితేనే కాని మరి స్కూలు వదిలి పెట్టరుగదా! అంతవరకు అఘోరిస్తూ మాష్టరు మొఖం వంకే చూడాలి. ఎప్పటికప్పుడు బెల్లు కొట్టటానికి యింకెంత టైంవుందో అని అనిపిస్తూ వుంటుంది. తెలుసుకోవటం ఎలాగు! అందుకని ఒకరోజు సరిగ్గా ఒంటిగంటకి క్లాసురూము చూరునీడ మొదటిమెట్టు దగ్గర పడుతున్నదని గుర్తు పెట్టుకొన్నాను. ఇక ఆరోజు మొదలుకొని ప్రతిసారీ ఆనీడ ఎప్పుడు మెట్టుదగ్గిరకు వస్తుందా అనే చూస్తూ వుంటాను.''

"బేష్! బాగుంది. ఇందులో యింకో విషయంకూడా వున్నది. నువ్వు గమనించావో; లేదో! ఒంటిగంట బెల్లు కొట్టేవాడు ఏ నిద్దర మత్తులోనో వుండి, నీడ మెట్టుమీద పడ్డ తరువాత కూడా గంట కొట్టకుండా అప్పుడప్పుడు ఆలస్యం చేస్తాడు; కదూ?"

"అయ్యో! కాకేం. మాస్కూలు ఫ్యూన్ ఏనాదిరాముడు వున్నాడే-వాడంత నల్లమందు భాయ్ మరొకడు లేడంటే నమ్ము: చస్తున్నాం-వాడితో. ఏ రోజూ వేళకి గంట కొట్టడు కదా!"

"మాకావా మరి! రాముడూ మనిషే; వాడికీ బద్ధకం, ఆకలి, నిద్దర, పరధ్యాస యిన్నీ వుంటాయి కాబట్టి ఏ రెండు రోజులూ సరిగ్గా ఒకే వేళప్పుడు గంటకొట్టడు; మరి సూర్యుడో! అలా కాదే. ప్రపంచమంతా క్రమం తప్పి నడిచినా నడుస్తుందేమో కానీ యీ సూర్యుడు మాత్రం తాను చేసేపనిలో ఏరోజు ఒక్క సెకండైనా వ్యత్యాసం రానీయడు. అందుకే సూర్యుడంతగా నమ్మదగిన గడియారం మరొకటి లేదనుకో!"

"అంతవరకు బాగానే వున్నది కానీ; మరి రాత్రిళ్లు యీసూర్యుడు వుండడు కదా; అప్పుడు టైం ఎలా తెలుసుకోవటం? చంద్రుడు వున్నాడంటే-వాడూ నాలాగే బద్ధకస్తుడు. ఒకరోజు పూరు పొద్దూకక ముందే నడికొప్పు ఎక్కి కూర్చుంటాడు. ఒక్కొక్కరోజు అసలు రానే రాడు. వీడిని నమ్ముకొంటే...''

"కుక్కతోక పుచ్చుకు గోదావరి యీదినట్లు అవుతుం దంటావు. అంతే కదూ! అవును. అందుకనే మీ మనుష్యులు పగలూ రాత్రి ఆగకుండా పనిచేసే గడియారం కనిపెట్టాలని అంత తహ తహ పడ్డారు. మొదట్లో పగలంతా యిలా సూర్యుడు నీడనుపట్టి ఎంత వేళ అయిందీ కనుక్కొనే వారు. రాత్రులు సామాన్యంగా ఏం చేసే వారంటే-ఒక పెద్ద కొవ్వు వత్తిని ప్రొద్దు కూకగానే వెలిగించి పెట్టే వారు. అది మళ్ళీ తెల్లవారే టప్పటికి సాంతం కాలిపోయేది. ఆకొవ్వు వత్తిమీద ఎక్కడికక్కడ గుర్తులు వుండేవి. మొదటిగుర్తు వరకు వత్తి కాలిపోతే పొద్దు గ్రుంకాక ఒక గంట గడిచిందని తెలుసుకొనే వారు."

"అదేలే-యిప్పుడు మన మునిసిపాలిటీ వాళ్లు వీధి లాంతర్లలో నూనె కొలిచి పోస్తారు; ఆమాదిరి గానే అనుకొంటా!''

"అదేమిటో; నాకు సరిగా తెలియదే చెప్పు; చూతాం.''

"ఆఁ అదే! అమావాస్య రాత్రి అయితే మునిసిపల్ దీపాలు రాత్రి రాత్రి అంతా వెలుగుతాయి. మిగతా రోజుల్లో వెన్నెల ఎన్ని గంటలకు వస్తే అన్నిగంటలకు సరిగా దీపాలలో కొలిచిపోసిన చమురు అయిపోయి, దీపాలు ఆరిపోతాయి.''

"నీకు ఎలా తెలిసిందీ యిదంతా!''

"ఏడిసినట్లుంది; మానాన్న పనిచేసేది మునిసిపల్ ఆఫీసులోనేగా!''

"అవును అవును''

"అది సరేగాని కాలాన్ని యింకా ఎలా కొల్చేవారో చప్పున చెప్పు.''

"కాళ్ళతో కొలిచేవారు.''

"అదెల్లాగూ?''

(ఇంకావుంది)

ఉపరిసన్యాసం

(7-వ పేజీ తరువాయి)

మి: మాట చెప్పనీవేటి?

రా: చెప్పబాబూ చెప్పు.

మి: రేపటాలనుండి కూలికెళ్ళొద్దన్నారు.

రా: భోజనం ఆకాశంమీదనుంచి ఊడి పడుతుందన్నాడా లేక ఆయన పెడతాడా?

పో: ఇంటి కాడ కూకుని ఆడోళ్లు తెచ్చింది తినమన్నారు.

రా: అద్భుతంగా ఉంది. మరి ఆడ వాళ్లు సంపాదించనివాళ్ళేం చేయాలి?

పో: ఇయ్యాలిటి కాడినుంచి పనికి పంపాల ఆడోళ్ళని.

రా: ఏం పనికి?

పో: పాని పనికీ, పిల్లల్నె త్తుకోటానికీ.

రా: హరహరా!

మి: ఏం బాపనయ్యా! భగమంతుణ్ని తలుచుకుంటుండావు.

రా: దిక్కు లేనివారికి దేవుడే దిక్కు.

పో: మరి రేపటేలనుంచి పనిలోకెల్లకు.

రా: నాయనా. నా ఒక్క రెక్క మీద పుట్టెడుమంది తినాలె. నేను సంపాదించక పోతే అందరూ పస్తులుండిచస్తారు. ఏంచేసేది.

పో: మీ ఆడోళ్ళని పానికి పంపు.

రా: అలవాటు లేందే.

పో: ఇయ్యాల అలవాటయితే రేపు అదే వత్తది.

రా: మాలో తప్పు.

మి: ఓయబ్బ! తప్పంట! మాకన్న ఊడబొడిచేసినావేంటి?

రా: నేచచ్చినా ఆడదాని సంపాదన తినను

పో: తినకపోతే సావు.

మి: చెప్ప లేద హే. బాపనయ్య కామందు వచ్చం, మాట ఇనడని. మనకాడ స్నేహంగా ఉండి ఈడు ఇక్కడ మాట లన్నీ ఆడికాడ చేరి చెవులు కొరుకుతాడు. అందుకని కామందుగాడీడికి బలువుపనులు చెప్పడు. ఇదుగో లచ్చనంగా చెబు తుంటేమాటయినక పోయావా చెడిపోతావు.

రా: చెడటం ఇదివరకే అయింది. కొత్తగా చెడేదేమీ లేదు.

పో: రేపు కూలి కెల్లినావా కుక్క తిరగేత్తాం.

మి: కామందుగోడి గుమ్మం ఎక్కినావా బుఱ్ఱ పటుక్కుమంటాది కాసుకో, రావోయి పోదాం. ఈడు కూలి కెలా గెల తాడో సూత్తాను. (పోతారు)

రా: హరహరా! నా బ్రతుకు ఉభయ భ్రష్టత్వం అయింది.

(ప్రవేశం రాఘువమ్మ. ఆరేసిన బట్టలు భుజంమీద వేసుకుని)

రా: ఇదేం పాడ్యేకాలమే. ఇంటికి తాళం వేసి గ్రామసంచారం చేస్తున్నావు. తలుపు తీయి తొందరగా. పిల్ల లేరీ?

రాఘు: (తలుపుతీస్తూ) గ్రహణస్నానానికి వెళ్లారండీ. నాకు ఒంట్లో నలతగా ఉంటంచేత కాంతమ్మ గారింట్లో చేసి వస్తున్నాను.

రా: త్వరగా లోపలికఘోరించి వంట వండు. దరిద్రుల ఇంట్లో నలత తెచ్చుకో వడ మొకటా.

రాఘు: తెచ్చిపెట్టుకున్నదా ఏమిటి? భగవంతు డిచ్చింది.

రా: పుండుమీద రోకటిపోటులాగ కష్టాలివ్వడానికి భగవంతుడు లోటుచెయ్యడు.

రాఘు: ఇది కష్టం కాదండి - సుఖమే- (ముసి ముసి నవ్వుతుంది)

రా: (కంగారుగా) ఏం సుఖమే? కొంపతీసి—

రాఘు: (సిగ్గుపడుతూ) మీకీసారి వంశో ద్ధారకుడు పుడతాడు.

రా: (ఒక్కసారి ఎగిరి గంతేసి, హతాశుడై తల బాదుకుంటూ) అయ్యో! అయ్యో! ఎంతపని చేశావే! పెద్దమ్మ వారా! సర్వనాశనం చేశావే!

రాఘు: శుభమా అంటూ బిడ్డ పుట్ట బోతుంటే—

రా: నీ శుభంకాలిపోనూ! నీ శుభం కాలిపోనూ—ఏటికిద్దరు చొప్పున 12 మందిని ఆడవెధవల్ని కనికూడా కట్టిపెట్టక, 40 ఏళ్లు నెత్తిమీదకు వచ్చాక ఈ కరువు రోజుల్లో నా నెత్తిమీదకి ఇంకొక పిడుగు వదులు తున్నావా? ఇక నే భరించను. వీళ్ళందర్నీ కట్టకట్టుకుని ఏ నడి గోదావరిలోనో పడ వేయి సిగ్గులేని దానా - నే పోతా—

రాఘు: (ఒళ్లుమండి) సిగ్గుండవలసింది మీకా నాకా - 50 ఏళ్ళు నెత్తిమీదకు వచ్చిన మీకు బుద్ధుంటే—

రా: (లెంపలు వాయించుకుని) వేయి వరహాలు చేసే మాటన్నావు. కట్టుగుడ్డకీ తిన తిండికీ కరువయినా నాకు విషయవాస నేమిటి? బుద్ధి బుద్ధి (లెంపలు ఫెడీమని వాయించుకుంటాడు)

రాఘు: (ఏడుస్తూ) పెళ్ళి మానెయ్యక పోయారా?

రా: పెళ్ళంటే నరకయాతన అనుకున్నానా? మురికి గుంట అనుకున్నానా. ఈ సంసారం చేసేవాళ్లంతా గుంటల్లో కప్పల్లా గుంటంత గొప్పది లేదని బెకబెక లాడుతున్నారని తెలుసుకో లేకపోయాను. పెళ్ళంటే ప్రియా పరిష్వంగంలో స్వర్గవీథుల్లో విహరించడ మనుకున్నాను. అంతేగాని డజను పిల్లలూ టన్ను బరువు పెళ్లాం, తెచ్చిందంతా దిగ మింగి పీకపట్టుకు నరకానికి దిగలాగడ మనుకోలేదు. ఇక లాభంలేదు. పోషించ గలిగినంత కాలం ఎముకలు పొడుంచేసు కుని మిమ్మల్ని పోషించాను. ఇక నా చేయి దాటిపోయింది. ఇక్కడ ఉన్నానా, నీవు కనకమానవు. నాది అసలే కోతిబుద్ధి ఉన్నవాళ్ళకే నాస్తి అయితే వచ్చేవాళ్ళ కెక్కడ తెచ్చేది. పరమేశ్వరా నాయీ చాంచల్యాన్ని పోగొట్టు!

"సదా మోహాటవ్యాంచరతి;
యువతీనాంకుచగిరౌ
నటత్యాశాశాఖా స్వటతి;
ఘటితి స్వైరమభితో
కపాలిన్! భిక్షో మే!
హృదయ కపి మత్యంత చపలం
దృఢం భక్త్యాబద్ధ్వా శివ
భవదధీనంకురు విభో!"

ఏదీ బూడిద! బూడిదయేదీ! (బూడిద తెచ్చి ఒళ్ళంతా పటిస్తాడు)

రాఘు: అయ్యో! అదేమిటండీ! బూడిద పులుముకుంటా రెందుకండీ (ఏడుస్తుంది)

రా: బ్రతుకు బూడిదయినందుకు బూడిద పూసుకుని బుఱ్ఱ డెక్కిం చేసి, జంజం తెంపేసి సన్యాసి నవుతా!

రాఘు: (పెద్ద పెట్టున ఏడుస్తూ) అయ్యో! అయ్యో! మీరు సన్యాసులయితే గంపెడు పిల్లలతో ఎలా బ్రతికేదండీ.

రా: పిల్లలు లేనివాళ్ళకి తలా ఒక పిల్ల నిచ్చేసి నీవంశాంకురంతో పుట్టింటికి పో. వాడు పుట్టి నిన్నుద్ధరిస్తాడులే. ఇక నీకూ నాకూ సంబంధం లేదు.

రాఘు: అయ్యో! కట్టుకున్న పెళ్లాన్ని కాదంటే ఎలాగండీ—

రా: ఈ జగత్తంతా మిధ్య, పిల్లలు మిధ్య, పెళ్ళాం మిధ్య, ఇల్లు మిధ్య, వాకిలి మిధ్య.

కాతేకాంతా కస్తే పుత్రః
స్సంసారోయ మతీవ విచిత్రః
కస్యత్వం వా కుత ఆయాత
స్తత్త్వంచింతయ తదిహ భ్రాతః!

నే పోతున్నా (వెళ్లిపోతుంటాడు)

రాఘు: (ఏడుస్తూ కొంగుడి చేయి పట్టు కుని) అయ్యో నాగతేం కావాలండీ? వన్నెంచేసి పోతారండీ?

రా: (విదిల్చేసుకుని)

జన్మ దుఃఖం జరా దుఃఖం
జాయా దుఃఖం పునః పునః
సంసార సాగరం దుఃఖం
తస్మాత్ జాగ్రత! జాగ్రత!

(పోతాడు)

— తెర —

★

Edited, Printed&Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St., Madras.

సీలుఆన్సరు
మద్రాసు
ప్రీమియర్‌బ్యాంకిలో

బహుమతి రూ 10,000

MURALI CROSS WORDS
మురళి 1, 2, క్రాసువర్డ్సు
GOVT REGD NO 1894

ముగింపుతేది
9-5-52

వరుస 1కి
నాలుగు
అణాలు

మొదటి బహుమతి రూ. 7000 — MURALI — ఇతర బహుమతి రూ. 3,000

Closing Date 9-5-52 (సీలు ఆన్సరు మద్రాసు ప్రీమియర్ బ్యాంకిలో)

		జవాబులు 1	2
1	మురళి క్రాసువర్డ్సు పోటీలలో గెలుపుపొందుటకు కొంచముగ యిది వినియోగించినచాలును	అనుభవము	ఆలోచనము
2	ప్రేమాతిరేకము కల్గినపుడు ప్రేమికుని నిజభావములు——పడుట సహజము	వేగు	వేరు
3	శరీరసౌష్టవము ఇట్టిదిగానుండువారు కాయకష్టము చేయజాలరు	మందము	అందము
4	కొందరుద్యోగులు వున్నతపదవికి రాగానే తమక్రిందివారివిషయములో దీనికిలోనగుదురు	చెడుపు	మఱుపు
5	వయసుమించిన కొలది మానవులకు ఇది సహజముగ అలవడును	వదరుట	గదరుట
6	స్వాతంత్ర్యోద్యమదినములలో ...లో ఆరితేరినభారతీయులకు మంచి పేరువచ్చినది	ఉపన్యాసము	ఉపవాసము
7	మతగురువులలో చాలామందికి ఇది లాంఛనముకదా ?	గౌను	గడ్డము
8	మద్యపానమున్నని——చూడ బుద్ధిమంతులకు నవ్వు పుట్టించక మానదు	చిరాకు	పరాకు
9	దీనినెరిగి వర్తించని రాజకీయవేత్త ప్రజల మన్ననల బడయుట అరుదు	ధర్మము	మర్మము
10	తనవృద్ధికోరెడిసేవకుడు ప్రభుని——నెరిగి వర్తించుట పరిపాటి	ఆజ్ఞ	ప్రజ్ఞ
11	——ఎల్లప్పుడు తన చుట్టుప్రక్కల నిశ్శబ్దముగా నుండగోరును	యోగి	రోగి
12	ఒకప్పుడు గొప్పగా పేర్కొనబడిన దీనికి ప్రస్తుతము ప్రాధాన్యత అరుదు	మానము	ధనము
13	మనదేశమునకు ఆహారధాన్యసహాయము ప్రస్తుతము చాలా——యున్నది	ఆవశ్యము	అవసరము

మీ జవాబులు ఈ ఇండ్లయందు 1, 2 మూలముగా పూర్తి చేయుడు

1	
2	
3	
4	
5	
6	
7	
8	
9	
10	
11	
12	
13	

పైనుండి క్రిందవరకు జవాబులవరుసకు 4 అణాలు మాత్రం రూపాయికి 5 వరుసలు పూర్తిచేయుడు

పేరు...

అడ్రసు...

P. O. or M. O. No........Col No........ మొత్తము రూ....... మొత్తం వరుసలు..........

In entering the Competition I agree to abide by the Competition Rules & Conditions and to accept the Competition Manager's decision as final and legally binding.

No. 12

Address Entries to: **MURALI CROSSWORDS, PALMANER.** (CHITTOOR DIST)

Regd. No. M 4479.

త్వరలో వచ్చుచున్నది!



ఈ కథ 1547 వ సంవత్సరంలో ఇంగ్లండులో జరిగినట్టు వ్రాయబడింది. ఆ రోజుల్లో ఇంగ్లండు దేశంలో ప్రజలు ఎలా జీవించేవారో, వారి ఆచారవ్యవహారాలు, కష్టసుఖాలు ఎలాంటివో ఈ నవలద్వారా బాగా తెలుస్తాయి

వెల రెండు రూపాయలు

అనువాదం నండూరి రామమోహనరావు

ఆంధ్రగ్రంథమాల

మద్రాసు 1.